ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ | fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam


10-10-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 253 పేజీలు: 10+4 వెల: 6.50



ఢిల్లీ ఎన్నికలకు ఆప్ ఒంటరిపోరు 5
జపాన్ పార్లమెంటును రద్దు చేసిన ప్రధాని


అస్వస్థతతో చికిత్స పొందుతూ ముంబయి ఆసుపత్రిలో కన్నుమూత

వ్యాపార ప్రపంచంలో చెరగని ముద్రవేసిన పద్మవిభూషణ్ రతన్ టాటా



## దిగ్గజ పారిశ్రామిక వేత్త రతన్ టాటా ఇకలేరు

**ముంబయి, అక్టోబరు 9:** టాటాసన్స్ ఛైర్మన్ ఎమిరిటస్, దిగ్గజపారిశ్రామికవేత్త రతన్ టాటా బుధవారం రాత్రి కన్ను మూసారు. గతకొంతకాలంగా ఆయన ఆరోగ్యసమస్యలపై బాధపడుతుండటంతో రెండోసారి ముంబయి ఆసుపత్రిలో చేరారు. ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో ఆయన్ను ఆసుపత్రి వైద్యులు ఐసియులో చేర్చి ప్రత్యేకనిపుణుల బృందం పరీక్షలుచేసింది. వృద్ధాప్యసంబంధిత సమస్యలతో రతన్ టాటా బాధపడుతున్నట్లు తెలిసిందే. 86 ఏళ్ల రతన్ టాటా తరచూ వైద్యపరీక్షలకు వెళుతున్న సంగతి తెలిసిందే. >>2

## రసాయన శాస్త్రంలో ముగ్గురికి నోబెల్



బేకర్, హసబిస్, జంపర్

**స్టాక్‌హోం, అక్టోబరు 9:** రసాయన శాస్త్రంలో విశేషకృషి చేసినందుకుగాను ముగ్గురు శాస్త్రవేత్తలకు 2024 సంవత్సరం నోబెల్‌పురస్కారాలు లభించాయి. ప్రొటీన్ల డిజైన్లకు సంబంధించిన పరిశోధనలకుగాను శాస్త్రవేత్తలు డేవిడ్ బెకర్,డెమిస్ హసబిస్, జాన్ ఎం జంపర్‌ను ఈ ఏడాది నోబెల్ పురస్కారానికి ఎంపికచేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్‌సైన్సెస్ ప్రకటించింది కంప్యూటేషనల్ ప్రొటీన్ డిజైన్‌కుగాను బెకర్; >>2

ప్రొటీన్ల డిజైన్లపై వినూత్న ఆవిష్కరణ చేసిన బేకర్, హసబిన్, జంపర్‌లకు

అత్యున్నత పురస్కారానికి ఎంపిక

# టీచర్లకు కొలువుల దసరా



హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో బుధవారం డిఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో డి.సిఎం భట్టి, మంత్రులు, సీతక్క, కొండా సురేఖ, శ్రీధర్‌బాబు, పొంగులేటి, ఎంపి అభిషేక్ సింఘ్వీ తదితరులు

డిఎస్సీ విజేతలకు నియామక పత్రాలు అందించిన ముఖ్యమంత్రి రేవంత్

ఇక బిఆర్ఎస్ అధికారంలోకి రాదు.. తెలంగాణ ప్రజలు ఇవ్వరు

ఆ కొరివి దెయ్యాన్ని రెండుసార్లు సిఎం చేశారు

మీరు చెప్పిన చదువుతోనే ఈ స్థాయికి వచ్చా

విద్యకు బడ్జెట్‌లో రూ. 25 కోట్లు ఇచ్చాం: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు9:** కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో రెండుసార్లు కోరి కొరివి దెయ్యాన్ని తెచ్చుకున్నామని, ఈ కొరివి దెయ్యాన్ని రెండుసార్లు ముఖ్యమంత్రిని చేసినా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అసెంబ్లీకి రావు(కెసిఆర్)... సలహాలు,సూచనలు ఇవ్వవు, మంచి పనులు చేస్తే...బిల్లా రంగాలను(కెటిఆర్,హరీశ్) ఊరి మీదకు వదిలి కాళ్లలో కట్టెలు పెట్టి అడ్డుకుంటున్నారు అని దుయ్యబట్టారు. డిఎస్సీ విజేతలను చూస్తే దసరా పండుగ ముందే వచ్చినట్లు అనిపిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. టీచర్లే తెలంగాణ వారధులు,నిర్మాతలని, పేద విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దే బాధ్యత వారిపైనే ఉందని తెలిపారు. బుధవారం సాయంత్రం ఎల్బీస్టేడియంలో డిఎస్సీ విజేతలకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కొత్త టీచర్లకు కీలక సూచనలు చేశారు. నిరుపేదలు బంగారం అమ్మి ప్రైవేటు పాఠశాలలకు పిల్లల్ని పంపే పరిస్థితి మారాలని సిఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. కొత్తగా నియమితులైన ప్రభుత్వ ఉపాధ్యాయులే ఆ పరిస్థితికి కారణాలను ఆన్వేషించాలని పేర్కొన్నారు. 'తెలంగాణ బిడ్డలకు నాణ్యమైన >>2

## 2028 డిసెంబరు దాకా ఉచిత రేషన్



ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ

సరిహద్దుల్లో రూ.4406 కోట్లతో 2280 కి.మీ. రోడ్ల నిర్మాణం: కేంద్ర కేబినెట్ నిర్ణయాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజన పథకాన్ని వచ్చే 2028 డిసెంబరు వరకూ పొడిగించాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఈ పథకంలో ప్రజలకు పౌష్టికాహార లోపం నివారణకు అనుగుణంగా ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీచేసేందుకు ప్రత్యేకకార్యాచరణను అమలు చేయాలనినిర్ణయించింది. ప్రదాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్‌సమావేశం ఈ పథకాన్ని 2028 డిసెంబరువరకూ పొడిగించాలనినిర్ణయించింది. ఈపథకం వల్ల దేశంలో 80 కోట్లమధ్య ప్రజలకు మేలు జరుగుతుందనిపూర్తిగా కేంద్రనిధులతోనే అమలుచేస్తున్నట్లు కేంద్ర సమాచారమంత్రి అశ్వినివైష్ణవ్ వెల్లడించారు. ఆహార సబ్సిడీలోభాగంగా కేంద్ర ప్రభుత్వం నూరుశాతం నిధులతో బలవర్థక వరి కార్యచరణను అమలుచేస్తోంది. ప్రధానమంత్రి గరీబ్‌కల్యాణ్‌యోజన కింద ఈ పథకం అమలుచేస్తోంది. ప్రధాని నరేంద్రమోడీ 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కూడా జాతీయ పౌష్టికాహార భద్రత ప్రాధాన్యతను గుర్తుచేసారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారానే ఈ ఫోర్టిఫైడ్ బియ్యాన్ని పంపిణీ చేసేందుకు నిర్ణయించారు. ఇతర సంక్షేమపథకాలు సమీకృత శిశు అభివృద్ధిసేవలు, పిఎం >>2

ఏకసభ్య న్యాయ కమిషన్ నివేదిక వచ్చాకే

## కొత్త నోటిఫికేషన్లు

60 రోజుల్లో బిసి సామాజిక ఆర్థిక కుల సర్వే పూర్తి చేయాలి:

ఎస్సీ వర్గీకరణపై సమీక్ష జరిపిన సిఎం రేవంత్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు9:** సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా ఎస్సీ కులాల వర్గీకరణ అమలుకు ఏకసభ్య న్యాయ కమిషన్ నియామకం వెంటనే చేపట్టడంతో పాటు 60 రోజుల్లోనే కమిషన్ నివేదిక సమర్పించేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏకసభ్య న్యాయ కమిషన్ నివేదిక సమర్పిం చిన అనంతరం దానికి అనుగుణంగా రాష్ట్రంలో నూతన నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్లు ముఖ్య మంత్రి స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు,బీసీ సామాజిక,ఆర్థిక కుల సర్వేపై రాష్ట్ర సచివాలయం లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణపై తమకు అందిన వినతులు,పంజాబ్,తమిళనాడు రాష్ట్రాలలో వర్గీకరణ అమలవుతున్న తీరు,హర్యానాలో తీసుకుంటున్న చర్యలను ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన మంత్రివర్గ ఉపసంఘంలోని సభ్యులైన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,దామోదర రాజనరసింహ,శ్రీధర్‌బాబు, సీతక్క,పొన్నం ప్రభాకర్ సమావేశంలో వివరించారు. ఎటువంటి న్యాయపరమైన ఇబ్బందులు ఎదురవకుండా హైకోర్టు మాజీ న్యాయమూర్తితో కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ కమిషన్ 60 రోజుల్లో నివేదిక సమ ర్పించాలని గడువు నిర్దేశించారు. ఎస్సీ జనాభా లెక్కలకు సంబంధించి 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించారు. ఏకసభ్య కమిషన్‌కు అవసరమైన సమాచారాన్ని అన్ని విభాగాల నుంచి అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిఎస్‌ను అందజేశారు. రాష్ట్రంలో వర్గీకరణ అమలు,కులాల రిగ్రూపింగ్‌కు సంబంధించి ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘానికి అందిన వినతులపైనా సమావేశంలో విశ్లేషించారు. వాటన్నింటిని ఏకసభ్య కమిషన్‌కు అందజేయాలని నిర్ణయించారు. ఏకసభ్య న్యాయ కమిషన్ క్షేత్ర స్థాయి నుంచి విజ్ఞప్తులు,ఫిర్యాదులు స్వీకరించేందుకు వీలుగా ఉమ్మడి పది జిల్లాల్లో ఒక్కో రోజు పర్యటించేందుకు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణలో బీసీ సామాజిక ఆర్థిక,కుల సర్వే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. బీసీ సామాజిక,ఆర్థిక కుల సర్వేపై >>2



బుధవారం తహశీల్దార్ జయశ్రీని కోర్టుకు తరలిస్తున్న పోలీసులు

## అనుమల తహశీల్దార్ జయశ్రీ అరెస్టు

రైతుబంధు కుంభకోణం

14 లక్షలు స్వాహాకేసు..

హుజూర్‌నగర్ సబ్‌జైలుకు తరలింపు

**హుజుర్‌నగర్(గరిడేపల్లి) అక్టోబర్ 9 ప్రభాత వార్త:** నల్లగొండ జిల్లా అనుమల తహసిల్దర్‌గా పనిచేస్తున్న వజ్రాల జయశ్రీని హుజుర్ నగర్‌లో జరిగిన రైతుబందు కుంభకోణం కేసులో బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. తహసిల్దార్ అరెస్టు రెవిన్యూ శాఖలో సంచలనం సృష్టించింది. ఈకేసులో ఇప్పటికే ధరణీ ఆపరేటర్‌గా పనిచేసిన జగదీశ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న తహసిల్దార్ జయశ్రీని అరెస్టు చేసి కోర్టులో హుజుర్ నగర్ కోర్టులో హాజరుపర్చగా హుజుర్‌నగర్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి >>2






## సిఎం ఇలాకాలో టెన్షన్ టెన్షన్

మహా పాదయాత్రకు బయలుదేరిన మాజీ మంత్రి, ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే

మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అరెస్టు.. కొత్తకోటకు తరలింపు



బుధవారం తుంకిమెట్లలో డిఎస్పీతో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి వాగ్వివాదం

**కొడంగల్,అక్టోబర్ 9ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో టెన్షన్ వాతావరణం నెలకొంది.వివరాల్లోకి వెళితే.. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలంలోని పోలేపల్లి గ్రామంలో ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా తలపెట్టిన మహా పాదయాత్రకు వస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్,కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి,ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డిలను పాదయాత్రకు రాకుండా మార్గ మద్యలో తుంకిమెట్ల దగ్గర పోలీసులు అరెస్టు చేశారు.బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి,మాజీ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ వస్తున్నారనే సమాచారంతో పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి,కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి,ఎస్సైలు తుంకిమెట్ల సమీపంలో వారిని అడ్డుకొని శాంతిభద్రతల దృష్ట్యా పాదయాత్రను అనుమతించేది లేదని నచ్చజెప్పా ప్రయత్నం చేశారు.ఈక్రమంలో కొద్దిసేపు పోలీసులు మాజీ ఎమ్మెల్యే పట్నం >>2



కర్ణాటక గవర్నర్ థవర్‌చంద్ గెహ్లాట్, సిఎం సిద్ధరామయ్యతో గురువారం బెంగళూరులో భేటీ అయిన మాల్దీవుల అధ్యక్షుడు డాక్టర్ మహ్మద్ ముయిజ్జు

# పారిశ్రామిక వేత్త రతన్ టాటా ఇకలేరు

>> వృద్ధాప్యం దృష్ట్యా వచ్చే వైద్య పరిస్థితులకు అనుగుణంగా ఆయన ఎప్పటికప్పుడు వైద్యపరీక్షలుచేయించుకుంటూరు. బుధవారం కూడా ఆయన ఆరోగ్యసమస్యల కారణంగానే ఐసియులో చేరినట్లు తెలుస్తోంది. గతవారంలోనే ఒకసారిముంబయి ఆసుపత్రిలోచేరిన తర్వాత ఆయన ఆరోగ్యంపై వచ్చిన పుకార్లకుచెక్‌పెడుతూ తాను సంపూర్ణ ఆరోగ్యంతోనే ఉన్నట్లు రతన్‌టాటా సోషల్‌మీడియాలో పోస్టుచేసారు. టాటాసన్స్ ఛైర్మన్‌గా పైదొరిగినతర్వాత మొత్తం టాటాసన్స్‌గ్రూప్‌కంపెనీల బోర్డుకు ఛైర్మన్ ఎమిరిటస్‌గా వ్యవహరిస్తున్నారు. 1991లో స్టీల్ ఆటోస్‌కి ఛైర్మన్‌గా వచ్చారు. వందేళ్లక్రితం స్థాపించిన టాటాగ్రూప్‌ను 2012వరకూ నడిపారు. 1996లో టెలికమ్యూనికేషన్స్ కంపెనీ టాటా టెలిసర్వీసెస్‌ని స్థాపించారు. 2004లో ఐటి కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఏర్పాటుచేసారు. పదవీ విరమణ తర్వాత టాటాసన్స్‌గ్రూప్‌కంపెనీలకు ఛైర్మన్ ఎమిరిటస్‌గా వ్యవహరిస్తున్నారు. ఎంతోబాధా తప్త హృదయంతో టాటాగ్రూప్ ఛైర్మన్ ఎమిరిటస్ ఇక లేరని తెలియజేయడానికి ఎంతో దుఃఖిస్తున్నామని టాటాసన్స్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ ప్రకటన విడుదలచేసారు. టాటాగ్రూప్‌నకు రతన్‌టాటా ఛైర్మన్‌కంటే ఎక్కువగానే. తనకు ఒక మెంటార్, మార్గదర్శకుడు, స్నేహితుడని చంద్రశేఖర్ అన్నారు. ఆయన ఛైర్మన్‌గా ఉన్న కాలంలోనే టాటాగ్రూప్ ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిందని గుర్తుచేసారు. విద్యారంగంనుంచి హెల్త్‌కేర్‌వరకూ ఆయన చేపట్టిన కార్యాచరణ భావితరాలకు ఎంతో ప్రయోజనకారి అవుతుందని టిసిఎస్ ఛైర్మన్ అన్నారు. 100 బిలియన్ డాలర్ల టాటాగ్రూప్‌నకు రతన్‌టాటా 1991లోనే ఛైర్మన్ అయ్యారు. ఆయన ముత్తాతలనుంచి ఆయనకు ఈ సామ్రాజ్యం వచ్చింది. 2012వరకూ ఆయన గ్రూప్‌ఛైర్మన్‌గానే వ్యవహరించారు. టెలికమ్యూనికేషన్స్ కంపెనీ టాటా టెలిసర్వీసెస్‌ను 1996లో స్థాపించారు. ఐటికంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌ను 2004నుంచి ప్రపంచ వ్యాప్త బహుళజాతి సంస్థగా తీర్చిదిద్దారు. 2004లో టాటాగ్రూప్ బ్రిటన్ ఐకానిక్ కార్‌బ్రాండ్లు జాగ్వార్ ల్యాండ్‌రోవర్‌ను టేకోవర్‌చేసింది. 2009లో ప్రపంచంలోనే అత్యంత కారుచౌక కారును తెస్తామని ప్రకటించిన రతన్ టాటా లక్ష రూపాయలకే టాటానానో కారును ప్రవేశపెట్టారు. 1991నుంచి 2012వరకూ ఒకసారి 2016 నుంచి 2017వరకూ రెండోసారి టాటాగ్రూప్‌నకు ఛైర్మన్‌గా వ్యవహరించారు. గ్రూప్ రోజువారీ కార్యకలాపాలనుంచి వైదొలిగినప్పటికీ గ్రూప్ చారిటబుల్‌ట్రస్టులకు మార్గదర్శిగా నిలిచారు. రతన్‌టాటానుంచి ఛైర్మన్‌గా వచ్చిన సైరస్‌మిస్త్రీ తర్వాత ఛైర్మన్‌పదవినుంచి దిగిపోవాల్సి వచ్చింది. ఆతర్వాత కార్పొరేట్ 2022లో చనిపోయిన సంగతి తెలిసిందే. ఈ రెండుగ్రూపులమధ్య ఉన్న పోరు ఇప్పటికీ అపరిష్కృతంగానే నిలిచింది. ఛైర్మన్‌గా వైదొలగిన తర్వాత రతన్‌టాటా టాటాసన్స్, టాటా ఇండస్ట్రీస్, టాటామోటార్స్, టాటాస్టీల్, టాటా కెమికల్స్‌కు ఛైర్మన్ ఎమెరిటస్‌గా వ్యవహరిస్తున్నారు. రిటైర్‌మెంట్ తర్వాత సోషల్‌మీడియాలో అత్యంతప్రజాదరణ పొందిననేతగా నిలిచాఈరు. శునకాల హక్కులగురించిహృదయాలను ద్రవింపచేసే విధంగా పోస్టులుపెట్టేవారు. జెంషెడ్జీటాటా హయాంనుంచి సాంప్రదాయంగా వస్తున్న టాటా గ్రూప్ కేంద్ర కార్యాలయ ఆవరణం వీధి శునకాలకు స్థావరంగా రతన్‌టాటా హయాంలోనే మారింది. భారతప్రభుత్వం ఆయన్ను పద్మవిభూషణ్ పురస్కారంతో సత్కరించింది. పారిశ్రామికదిగ్గజం ఇక లేరన్న వార్త ప్రపంచ వ్యాప్తంగా చేరుకోవడంతో అన్నివర్గాలనుంచి సంతాప సందేశాలు వెల్లువలా వస్తున్నాయి.

### అభిషేక్ సింఘ్వీని స్వాగతించిన
# హర్కర వేణుగోపాల్

హైదరాబాద్, అక్టోబరు 9,ప్రభాతవార్త: రాజ్య సభ సభ్యుడు అభిషేక్ సింఘ్వీని బుధవారం హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో తెలంగాణ ప్రోటోకాల్ సలహాదారు హర్కర వేణుగోపాల్ ఘనంగా స్వాగతం పలికారు. సింఘ్వీ రాజ్య సభ సభ్యుడైన తరువాత ఇదే తొలిసారి రాష్ట్రా నికి రావడం. టిపిసిసి లీగల్ సెల్ ఛైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ బేగంపేటలోని టూరిజం ప్లాజాలో స్వాగతం పలికారు. టిపిసిసి లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఏఐసిసి న్యాయ మానవ హక్కుల ఆర్టీఐ విభాగం ఛైర్మన్ అభిషేక్ మను సింఘ్వీని సన్మానించారు. పెద్దసం ఖ్యలో టిపిసిసి లీగల్ సెల్ సభ్యులు హాజరై ఆయనను అభినందించారు.

# ముగ్గురికి నోబెల్

>> ప్రొటీన్‌డ్రగ్స్ ప్రిడిక్షన్‌కూగాను డెవిడ్ బెంకర్ ఈపురస్కారాలు అందుకుంటు న్నారు. ప్రొటీన్ నిర్మాణక్రమానికి సంబంధించి వర్కు వల్లగా 200 మిలియన్ ప్రొటీన్లను శాస్త్రవే త్తలు గుర్తించారని కమిటీవెల్లడించింది. వైద్య విభాగంలో మొదలైన నోబెల్‌పురస్కారాల ప్రధానం ఈనెల 14వరకూ కొనసాగుతుంది. సోమవారం వైద్యశాస్త్రంలో విజేతలను ప్రకటించగా మరుసటిరోజు భౌతికశాస్త్రంలో నోబెల్ అవార్డులుప్రకటించారు. రసాయన శాస్త్రంలో నోబెల్ విజేతలు ప్రకటించిన తర్వా త గురువారం సాహిత్యం, శుక్రవారం నోబెల్ శాంతిబహుమతి 14నఆర్థికశాస్త్రంలో నోబెల్ గ్రహీతలపేర్లు ఉంటాయి. స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త, ఇంజనీర్ వ్యాపారవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్‌పేరిట ప్రపంచంలోని వివిధరంగాల్లో విశేష సేవలందించినవారికి ఈ అవార్డుల ప్రధానంచేస్తున్నారు. 1896లో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మరణించగా 1901నుంచి ఆయన ట్రస్టు ద్వారా ఈ అవార్డులను ఏటా ప్రధానం చేస్తున్నారు. అవార్డు గ్రహీతలకు 11 లక్షల స్వీడిష్‌క్రోనార్లు అంటే పదిలక్షల డాలర్ల నగదు అందుతుంది. డిసెంబరు 10న నిర్వహించే కార్యక్రమంలోనే విజేతలకు అవార్డులు పంపిణీచేస్తారు.

# సిఎం ఇలాకాలో టెన్షన్ టెన్షన్

>> నరేందర్‌రెడ్డిల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది.దీంతో అక్కడే ఉన్న బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ఇవ్వడంతో కొద్ది సేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఎట్టకేలకు డిఎస్పీ దాకవక్యంగా వ్యవహరించి వారిని వరిగి పోలీస్‌స్టేషనుకు తరలించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని వరిగి నుంచి షాద్‌నగర్ మీదుగా కొత్తకోట పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ అక్రమ అరెస్టులకు భయపడేది లేదని,రైతుల తరుపున నిరసన తెలపడానికి వస్తున్న తమను అరెస్టు చేయడం ప్రభుత్వ దిక్కుమాలిన చర్యగా భావిస్తున్నామని అన్నారు.ఇదేనా ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా రైతులకు మీరిచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు.తెలంగాణలో రైతులకు నిరసన తెలిపే అర్హత లేదా సీఎం నియోజకవర్గంలో రైతులను మరి పశువుల్లా చూస్తున్నారని మండిపడ్డారు.సీఎం సొంత నియోజకవర్గంలో రైతులకు నిరసన వ్యక్తం చేస్తుంటే అంత భయం ఎందుకు అని ప్రశ్నించారు.500 మంది పోలీసులను పెట్టి పాదయాత్రను అడ్డుకుంటున్నారని ఆరోపించారు.ఫార్మా కంపెనీలతో పేదలు,రైతుల బతుకుల్లో మట్టికొట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి చూస్తున్నారని,పొల్యూషన్ ఫార్మ కంపెనీలకు బదులుగా టెక్స్‌టైల్స్,ఐటీ కంపెనీలు తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఫార్మా కంపెనీ రద్దు చేసే వరకు రైతుల తరుపున పోరాటం కొనసాగిస్తానని,పాదయాత్రను అడ్డుకున్నంత మాత్రాన పోరాటం ఆగదని,అవసరమైతే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ నేతం రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తారని తెలిపారు.కాగా మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డిని అరెస్టు చేశారనే సమాచారం అందడంతో దౌల్తాబాద్ మండలంలోని పోలేపల్లి,హకీంపేట గ్రామాలకు బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆందోళన చేపట్టారు.దీంతో పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తోసుకుంటూ ముందుకు రావడంతో పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న నారాయణపేట్ జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం అక్కడికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.

# టీచర్లకు కొలువుల దసరా

>> విద్యనందించడంతో పాటు వారిని భవిష్యత్తులో డాక్టర్లుగా,లాయర్లు,ఇంజనీర్లు,సైంటిస్టులు, ఐఏఎస్, ఐపిఎస్‌లు, ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీదే... నేను ప్రభుత్వ బడిలో చదువుకున్నా సిఎం అయ్యాను. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క,కేశవరావు,కోదండరాం వంటి ఎందరో ప్రభుత్వ బడిలోనే చదివారు. కార్పొరేట్ బడిలో చదువుకోలేదు. మీలాంటి టీచర్లు చెప్పిన చదువుతోనే ఈ స్థాయికి వచ్చాం. జాతి నిర్మాతలను తీర్చిదిద్దిన క్షేత్రం ప్రభుత్వ బడి,తెలంగాణలో 30వేల పాఠశాలలు ఉంటే, 24లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటు యాజమాన్యంతో 10 వేల పాఠశాలలు ఉంటే 34లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు.ప్రైవేటులో మీకంటే ఎక్కువ చదువుకున్నారు. మీ కన్నా గొప్ప వ్యక్తులు,అనుభవం ఉన్నవారు బోధిస్తున్నారా? అని ప్రశ్నించారు.

**ఎందుకిలా జరుగుతోందో ఆలోచించండి**

ప్రభుత్వ బడికి వెళ్లడమంటేనే గ్రామాల్లో సైతం నామోషీగా భావిస్తున్నారు. ఉపాధి హామీ కూలికి పోయిన వారు కూడా తాము తిన్నా తినకపోయినా పుస్తెలు అమ్మి అయినా తమ పిల్లలను ప్రైవేటు బడి,కాన్వెంట్‌కు పంపాలనుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలకు పంపాలంటే ఎందుకు ఇబ్బంది పడుతున్నారో ఆలోచించండి మీకు ఏ సమస్య ఉన్నా పరిష్కరించే బాధ్యత నేను తీసుకుంటా... కానీ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు మీరు కృషి చేయండి. స్కూళ్లలో అన్ని వసతులూ కల్పించేందుకు కృషిచేస్తున్నాం. అన్ని నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ప్రారంభిస్తున్నాం. ఈనెల 11న ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శ్రీకారం చుడుతున్నాం. విద్యకు బడ్జెట్‌లో రూ.25వేల కోట్లుకేటాయించాం. ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా ఆధునీకరిస్తున్నామన్నారు.


**65 రోజుల్లోనే డిఎస్సీ ప్రక్రియ పూర్తి చేశాం...**

ప్రత్యేక తెలంగాణ కోసం నిరుద్యోగులు ఆత్మబలిదానాలు చేసుకున్నారు. రెండుసార్లు కోరి బిఆర్ఎస్‌కు అధికారం ఇచ్చాం. ప్రత్యేక తెలంగాణలో ఉద్యోగాలు భర్తీ అవుతాయని అందరూ ఆశించినా... తెలంగాణ వచ్చిన మూడేళ్లకు డిఎస్సీ నోటిపికేషన్ ఇచ్చారు. గతంలో నోటిఫికేషన్ ఇచ్చిన రెండేళ్లకు నియామక ప్రక్రియ పూర్తి చేశారు. గత ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలు తీర్చలేదు. యువతకు ఉద్యోగాలు రావాలంటే... కెసిఆర్,కెటిఆర్,హరీశ్‌రావు,కవిత ఉద్యోగాలు ఊడాలని గతంలో చెప్పాను. కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని నిరుద్యోగులు బాధ్యత తీసుకున్నారు. 90 రోజుల్లో 30వేల కొలువులు భర్తీ చేసి నియామక పత్రాలు అందజేశాం. 65 రోజుల్లో డిఎస్సీ నియామక ప్రక్రియ పూర్తి చేశాం, 10006 ఉపాధ్యాయ నియామకపత్రాలు అందిస్తున్నాం తెలిపారు. రాష్ట్రంలో 34వేల మంది టీచర్ల బదిలీలతో పాటు 21వేల మంది టీచర్లకు పదోన్నతులు అందించామన్నారు.

**పేదల గురించి ఆలోచించలేదు కానీ... కవితకు ఎమ్మెల్సీ పదవి...**

రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రభుత్వ బడుల పాత్ర కీలకం...డిఎస్సీ నోటిఫికేషన్ అడ్డుకోవాలని ప్రతిపక్షాలు యత్నించాయి. కేసులు వేసి డిఎస్సీ నోటిఫికేషన్ అడ్డుకోవడానికి కుట్రలు చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భవిష్యత్తు తరాలకు టీచర్లు ఆదర్శంగా మారబోతున్నారు. డిఎస్సీ విజేతల సంతోషాన్ని చూసి కొందరు కళ్లలో కారం పెట్టుకొంటారు. ఎంపీగా కవిత ఓడిపోగానే కెసిఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. పేదల గురించి ఆలోచించలేదు గానీ. కుమార్తెకు మాత్రం 6 నెలల్లో కలిగిన ప్రతిపక్షంగా సలహాలు,సూచనలు ఇవ్వాలి, తెలంగాణ సమాజంపై బిఆర్ఎస్‌కు ఎందుకంత కోపం? ఏడు లోక్‌సభ స్థానాల్లో బిఆర్ఎస్‌కు డిపాజిట్లు పోయాయి. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. మా ప్రభుత్వాన్ని పడగొడతామని బిఆర్ఎస్ అంటోంది. ఇది న్యాయమా? బిఆర్ఎస్‌కు అధికారం రాదు. తెలంగాణ ప్రజలు ఇవ్వరు అని చెప్పారు.

విద్యార్థులకు సాంకేతిక శిక్షణ ఇచ్చి... ఉద్యోగ అవకాశాలను పెంపొందిస్తాం. రాష్ట్రంలో ఏటా 1.10 లక్షల మంది విద్యార్థులు ఇంజనీరింగ్ పట్టాలు పొందుతున్నారు. నైపుణ్యాలు పెంపొందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని ప్రారంభించాం. స్కిల్ వర్సిటీ ద్వారా సాంకేతిక నైపుణ్యం అందిస్తున్నాం. ఒలింపిక్స్ వేదికల్లో దేశం పరిస్థితి ఏంటో చూశాం, నాలుగు కోట్ల జనాభా ఉన్న దక్షిణ కొరియాకు ఒలింపిక్స్‌లో 32 పతకాలు వస్తే... రూ.140 కోట్ల జనాభా ఉన్న భారత్‌కు ఆ తరహాలో ఒలింపిక్స్‌లో ఎందుకు పతకాలు రాలేదు? తెలంగాణ యువత మత్తుకు బానిసలయ్యారు. వ్యసనాలకు బానిసలై యువత తప్పుదోవ పడుతున్నారు. 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అథ్లెట్లకు బంగారు పతకాలు రావాలి' అని పిలుపునిచ్చారు.



బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన హర్యానా సిఎం నాయబ్‌సింగ్ సైనీ

# ప్రధానిని కలిసిన హర్యానా సిఎం నాయబ్‌సింగ్ సైనీ

న్యూఢిల్లీ, అక్టోబరు 9: హర్యానా ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నాయిబ్‌సింగ్‌సైని ప్రధాని మోడీని బుధవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సైనీని ప్రధాని మోడీ అభినందించారు. రెండోసారి కూడా నాయిబ్‌సింగ్‌సైనీ ముఖ్యమంత్రి పదవిలో కొనసాగాలని బిజెపి హైకమాండ్ సూచించిందని ప్రచారం జరుగుతున్న తరుణంలో నాయిబ్‌సింగ్ ప్రధాని మోడీని కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. హర్యానా ఎన్నికల్లో 90 అసెంబ్లీ స్థానాలకుగాను 48 స్థానాలు గెలుచుకుంది. స్వతంత్రులు ముగ్గురు ఇపుడు బిజెపికి మద్దతుపలకడంతో ఆపార్టీకి మెజార్టీ పెరిగింది. ప్రధానితోపాటు పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా, హోంమంత్రి అమిత్‌షా ఇతర బిజెపి సీనియర్ నాయకులందరినీ సైనీ కలుసుకుని వారితో చర్చలుజరిపారు. కొత్తకేబినెట్ కూర్పుకోసం కూడా నాయబ్‌సింగ్‌బిజెపి హైకమాండ్‌ను కలిసి చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలను తల్లకిందులుచేస్తూ కాంగ్రెస్‌ను వెనక్కినెట్టి బిజెపి 48 సీట్లు గెలిచిన సంగతి తెలిసిందే. మొత్తం మెజార్టీమార్కును సాధించడంతో హర్యానాలో మూడోసారి ప్రభుత్వం ఏర్పాటుకు బిజెపి సిద్ధం అవుతోంది.

# కొత్త నోటిఫికేషన్లు

>> బిహార్,కర్ణాటకతో పాటు పలు రాష్ట్రాలు అనుసరించిన విధానాలను అధికారులు వివరించారు.బీసీ సామాజిక,ఆర్థిక కుల సర్వే చేపట్టేందుకు అవసరమైన యంత్రాంగం తమ వద్ద లేనందున,రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో ఓ నిర్ణయం తీసుకోవాలని బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. బీసీ కమిషన్ ఛైర్మన్ విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రణాళిక విభాగాన్ని అందుకు కేటాయిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. బీసీ కమిషన్‌కు,రాష్ట్ర ప్రణాళిక విభాగానికి సమన్వయకర్తగా ఓ సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని సిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. 60 రోజుల్లోనే సామాజిక,ఆర్థిక సర్వే పూర్తి చేయాలని డిసెంబర్ 9లోపే నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ సర్వే పూర్తయితే వెంటనే స్థానిక సంస్థలు ఎన్నికలకు వెళ్లొచ్చని సిఎం అన్నారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి,ముఖ్యమంత్రి ముఖ్యకార్యదర్శి వి.శేషాద్రి,అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి,న్యాయ శాఖ కార్యదర్శి రెండ్ల తిరుపతి, ముఖ్యమంత్రి కార్యదర్శులు,మాణిక్‌రాజ్,షానవాజ్ ఖాసిం, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 2028 డిసెంబరు దాకా ఉచిత రేషన్

>> పోషన్ పథకం కింద అన్ని రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో అమలుకు నిర్ణయించింది. రక్తహీనత, పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు ఈపథకాన్ని ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ 2022 ఏప్రిల్‌లోనే రూపకల్పనచేసి 2024 మార్చినుంచి అమలుచేసేందుకు నిర్ణయించారు. మొత్తంమూడుదశల్లోను పూర్తిగా అమలుచేసారు. దేశవ్యాప్తంగా ఈ ఫోర్టిఫైడ్ బియ్యం ప్రభుత్వం అమలుచేస్తున్న అన్ని సంక్షేమపథకాల్లోను అమలు చేయాలనినిర్ణయించిన లక్ష్యం మార్చినెలాఖరునాటికే అధిగమించినట్లు ప్రజాపంపిణీశాఖ ప్రకటించింది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేప్రకారంచూస్తే 2019-2021 మధ్యకాలంలో భారత్‌లో రక్తహీనత అనేది ప్రభలంగా ఉంది. దీనివల్ల చిన్నారులు, మహిళలు నడివయసు దాటిన పురుషుల్లోకూడా ఈసమస్య పెరుగుతూ వస్తోంది. వారి ఆర్థికవనరులు కూడా అంతంతమాత్రంగానే ఉండటంతో ఈ కుటుం బాలు అనారోగ్యం బారినపడుతున్నాయి. అలాగే రాజస్థాన్ పంజాబ్‌లలో ఉన్న సరిహద్దు రోడ్లని ర్మాణానికి కూడా నిధులు కేటాయించింది. 2280 కిలోమీటర్లరోడ్లను 4406 కోట్లరూపాయలతో నిర్మించి సరిహద్దుల్లో మౌలికవనరులు పెంచుకునేందుకు కృషిపెంచాలని నిర్ణయించింది.


THE GOVERNMENT OF BODOLAND
Results of 09/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 007204
2nd Prize Rs.7000/- 12812
3rd Prize Rs.3500/-
00736 07864 19592 39164 41349
44373 47743 62474 75663 99080
4th Prize Rs.200/-
0421 1435 1706 1830 2102
3803 6593 6758 7604 7664
5th Prize Rs.100/-
0224 1732 2256 3866 4255
5646 6700 7003 9484 9675
6th Prize Rs.50/-
0165 2051 3604 4886 6644 8367
0169 2260 3824 5036 6664 8569
0469 2324 4045 5071 6689 8744
0512 2338 4116 5231 6773 8763
0587 2387 4121 5312 6789 9029
0860 2471 4159 5341 6828 9032
0883 2583 4165 5420 6965 9256
1123 2584 4184 5440 6986 9282
1218 2618 4232 5443 6996 9339
1330 2798 4257 5660 7075 9507
1338 3092 4330 5768 7197 9609
1353 3129 4452 5781 7339 9687
1461 3193 4515 5860 7580 9715
1561 3408 4629 6109 7808 9931
1638 3419 4741 6207 7833 9939
1785 3508 4786 6238 7996
2018 3542 4840 6319 8234

SINGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 568067
2nd Prize Rs.7000/- 77992
3rd Prize Rs.3500/-
00307 11988 29961 32570 61936
62710 65497 67627 76295 85316
4th Prize Rs.200/-
0236 2137 3444 6293 6473
7320 7837 8826 9318 9327
5th Prize Rs.100/-
0780 2453 2792 2858 6579
6627 7360 7620 8257 9014
6th Prize Rs.50/-
0338 2833 4386 5401 6900 8408
0975 2895 4491 5471 7094 8572
1063 2929 4580 5486 7126 8676
1119 3015 4635 5763 7266 8737
1487 3249 4674 5788 7299 8850
1514 3293 4728 5974 7317 8851
1518 3312 4842 6119 7357 8993
1685 3482 4874 6188 7368 9105
1729 3508 4927 6465 7428 9150
1809 3783 4968 6563 7581 9210
2049 3831 5068 6588 7679 9480
2123 3844 5085 6625 7720 9547
2129 3849 5087 6644 7742 9760
2136 3985 5148 6677 7784 9878
2153 4155 5180 6807 8103 9927
2468 4232 5189 6837 8253
2815 4284 5341 6894 8330

ABBLE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 599199
2nd Prize Rs.7000/- 05495
3rd Prize Rs.3500/-
17456 20198 41095 42991 47043
56520 64731 64877 79046 92344
4th Prize Rs.200/-
0044 0379 0817 3386 4499
4799 5999 6322 8071 9275
5th Prize Rs.100/-
0251 0511 3786 4051 5875
7723 7979 8449 8967 8970
6th Prize Rs.50/-
0203 1900 3417 5883 7271 9245
0235 2016 3547 5891 7370 9255
0270 2100 3702 5905 7467 9284
0273 2108 3795 6269 7494 9337
0541 2321 3800 6272 7923 9345
0562 2349 3846 6369 8046 9397
0569 2455 3923 6387 8170 9539
1046 2714 4026 6393 8172 9581
1117 2892 4030 6545 8542 9618
1297 2926 4265 6667 8602 9674
1371 2950 4351 6821 8765 9895
1427 2951 5264 6823 8780 9935
1521 3067 5455 6867 8943 9943
1727 3140 5456 7045 8953 9980
1739 3205 5476 7071 9039 9989
1740 3226 5655 7161 9077
1880 3329 5825 7162 9186

NALLANERAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 671652
2nd Prize Rs.7000/- 64479
3rd Prize Rs.3500/-
00173 15622 28903 34312 39820
50786 52078 54463 55692 98530
4th Prize Rs.200/-
1266 2212 2610 2827 4512
4734 4882 5343 6732 9121
5th Prize Rs.100/-
0109 0210 0439 0727 0800
4777 7976 8559 9005 9958
6th Prize Rs.50/-
0209 1658 2999 4869 6442 8110
0273 1674 3030 4946 6533 8385
0334 1951 3044 4956 6625 8399
0346 1958 3158 5050 6626 8516
0459 1960 3284 5302 6794 8652
0528 2001 3403 5345 6816 8656
0660 2021 3821 5351 6982 8675
0724 2476 3859 5474 6997 8932
1129 2583 3980 5572 7072 8945
1173 2592 3992 5781 7109 9212
1249 2741 4088 5785 7179 9602
1281 2749 4156 5897 7610 9693
1316 2876 4242 5997 7680 9796
1388 2886 4350 6020 7695 9839
1507 2894 4437 6107 7747 9972
1602 2954 4461 6333 7820
1645 2973 4801 6390 7840

KUIL SERIES Dr No:15
1st Prize Rs.100000/- 415731
2nd Prize Rs.7000/- 25962
3rd Prize Rs.3500/-
19518 19567 19602 21644 36532
53381 73945 80999 92752 96635
4th Prize Rs.200/-
0729 0744 1093 3805 3838
4599 5543 7950 8086 8805
5th Prize Rs.100/-
[illegible]
6th Prize Rs.50/-
[illegible]
0422 1724 3283 5511 6983 8627
0480 1767 3337 5517 7053 8787
0535 1791 3701 5659 7150 8864
0608 2044 3752 5662 7427 9057
0680 2045 3864 5824 7437 9197
0780 2122 3940 5856 7473 9334
0836 2140 4079 5884 7491 9367
0984 2172 4241 5971 7739 9492
1038 2225 4341 6034 7828 9585
1041 2489 4410 6110 7889 9641
1126 2502 4460 6293 7905
1232 2669 4558 6392 8050

ROSA SERIES Dr No:15
1st Prize Rs.100000/- 182634
2nd Prize Rs.7000/- 95034
3rd Prize Rs.3500/-
05185 25618 25758 35585 63681
64006 68220 79414 87602 92576
4th Prize Rs.200/-
1764 2167 2455 3726 5372
5634 5965 6207 8590 8914
5th Prize Rs.100/-
[illegible]
6th Prize Rs.50/-
[illegible]
0447 2550 4076 5257 7104 9077
0696 2578 4099 5405 7405 9137
0703 2727 4136 5427 7422 9149
0765 2736 4167 5668 7545 9240
0860 2761 4317 5763 7612 9283
0995 2772 4337 5771 7800 9570
1091 2807 4519 5786 8032 9600
1437 2815 4556 5928 8080 9792
1454 3096 4573 6114 8142 9825
1681 3196 4587 6329 8244 9968
1790 3251 4613 6344 8251
1875 3333 4726 6650 8268

KUMARAN SERIES Dr No:15
1st Prize Rs.100000/- 774371
2nd Prize Rs.7000/- 94166
3rd Prize Rs.3500/-
18786 36995 40456 42989 43581
51557 53578 60770 67239 88088
4th Prize Rs.200/-
0323 0947 2805 3254 4826
6258 8266 8694 8948 9999
5th Prize Rs.100/-
[illegible]
6th Prize Rs.50/-
[illegible]
0632 2053 4122 6067 7065 8398
0681 2114 4358 6088 7100 8520
0713 2351 4433 6117 7151 8580
0775 2425 4494 6123 7277 8775
0827 2460 4651 6245 7374 8906
1005 2696 4707 6296 7522 9234
1106 2753 4961 6374 7557 9288
1299 2886 5030 6414 7595 9482
1332 2988 5042 6454 7638 9877
1369 3028 5294 6465 7847 9990
1407 3156 5303 6493 7937
1447 3281 5450 6510 8016

VISHNU SERIES Dr No:15
1st Prize Rs.100000/- 463590
2nd Prize Rs.7000/- 17741
3rd Prize Rs.3500/-
12482 12873 15826 30739 45037
48002 51958 58067 63421 83658
4th Prize Rs.200/-
0070 0184 2049 2340 2615
5882 8424 8444 8790 8879
5th Prize Rs.100/-
[illegible]
6th Prize Rs.50/-
[illegible]
0392 1990 3383 4920 7329 9070
0407 2013 3387 5095 7492 9211
0421 2037 3418 5235 7603 9281
0447 2069 3422 5377 7622 9296
0867 2251 3612 5468 7649 9321
0916 2261 3675 5479 7743 9529
0966 2319 3688 5708 7748 9551
1076 2527 3811 5984 7861 9738
1284 2575 3967 6071 7930 9765
1368 2774 4179 6412 8029 9775
1471 3009 4429 6424 8100
1474 3074 4598 6609 8308

DEAR SERIES Dr No:15
1st Prize Rs.100000/- 335116
2nd Prize Rs.7000/- 24911
3rd Prize Rs.3500/-
09772 15271 18551 29475 44946
52905 73544 78801 82506 91533
4th Prize Rs.200/-
1645 3324 3752 4391 6115
6263 6962 7441 8616 9642
5th Prize Rs.100/-
0772 1418 1700 1845 2214
3044 4906 8889 9494 9877
6th Prize Rs.50/-
0250 1507 3317 4241 5980 7684
0258 1525 3363 4288 5986 7875
0290 1591 3380 4320 6021 7901
0347 1602 3446 4338 6022 8085
0373 1634 3500 4432 6473 8345
0748 1816 3581 4546 6548 8348
[illegible]

THANGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 872985
2nd Prize Rs.7000/- 77833
3rd Prize Rs.3500/-
17152 21123 27891 32493 33828
60899 65633 66555 92453 93652
4th Prize Rs.200/-
0535 0848 2064 3858 5407
6009 6706 7695 8613 9187
5th Prize Rs.100/-
0110 0188 0916 0945 1284
1951 2408 3243 5245 9623
6th Prize Rs.50/-
0015 2069 3472 5156 7061 8364
0028 2148 3547 5285 7177 8480
0153 2201 3714 5345 7285 8591
0248 2290 3891 5456 7458 8783
0282 2344 3940 5458 7609 9052
0316 2488 3962 5505 7656 9119
[illegible]

SWARNALAXMI SERIES Dr No:15
1st Prize Rs.100000/- 281927
2nd Prize Rs.7000/- 73544
3rd Prize Rs.3500/-
16849 25704 39797 47824 54023
65912 85730 94672 98641 98804
4th Prize Rs.200/-
1153 1219 3051 3334 3456
4063 5249 7245 8588 8820
5th Prize Rs.100/-
0868 1262 3709 4479 5714
5757 5800 6772 7334 9236
6th Prize Rs.50/-
0018 1425 3092 5372 6641 8317
0168 1724 3737 5488 6748 8341
0304 1930 3758 5725 6870 8653
0440 2307 3963 5751 6876 8660
0449 2351 3967 5836 6967 8822
0506 2356 4012 5869 7098 8924
[illegible]

LION SERIES Dr No:15
1st Prize Rs.100000/- 523743
2nd Prize Rs.7000/- 16348
3rd Prize Rs.3500/-
11778 26570 39982 53062 59871
61456 77649 79895 81446 92642
4th Prize Rs.200/-
0873 1315 3680 3802 4371
5913 6208 6564 7166 9305
5th Prize Rs.100/-
0128 1622 2948 3483 6085
6392 7755 7805 8785 8887
6th Prize Rs.50/-
0025 1179 3398 4950 6698 7941
0063 1420 3441 4965 6788 7946
0165 1520 3497 5038 6800 7959
0244 1636 3580 5078 6822 8157
0297 1736 3723 5160 7060 8271
0328 1912 3769 5254 7213 8293
[illegible]


## వారం - వర్జ్యం

తేది : 10-10-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
అశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
సప్తమి మ.12.32,
పూర్వాషాఢ తె.5.40
వర్జ్యం : మ.3.01-4.38
దు.ఉ.10.04-10.51 2) మ.2.48-3.35
శుభసమయం: ఉ.7.30-8.15,
సా.6.45-7.20
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** కాంట్రాక్టులు అతికష్టం మీద దక్కించుకొంటారు. రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారికి కొంత అనుకూలంగా వుండును.

**వృషభం:** బంధువుల నుండి శుభవార్తలు అందుకొంటారు.ఆస్తి వ్యవహారాలో ఎదురైన చికాకులు కొంతవరకు తీరుతాయి.

**మిథునం:** జీవిత భాగస్వామి సహాయ సహకారాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వస్తులాభాలు.

**కర్కాటకం :** కొంతకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలు కొంతవరకు తీరుతాయి.

**సింహం:** ఆస్తి వ్యవహారాలలో ఎదురైన చికాకులు కొంతవరకు తీరుతాయి. వివాహం ఉద్యోగయత్నాలు కలిసివస్తాయి.

**కన్య :** సన్నిహితుల సహాయంతో ముఖ్యమైన వ్యవహారాలు పూర్తిచేస్తారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

**తుల :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారాలు ప్రారంభిస్తారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**ధనుస్సు:** కొత్త కార్యక్రమాలకు, వ్యాపారాలు ప్రారంభిస్తారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మకరం:** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**కుంభం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.సంతానం సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు.

**మీనం :** మీలోని ప్రతిభకు గుర్తింపు పొందుతారు. ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జయశ్రీ అరెస్టు

>> ప్రసాద్ 14రోజుల జ్యుడిషయల్ రిమాండ్ విధిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు హుజుర్‌నగర్ సబ్‌జైలుకు తరలించారు.వివరాల్లోకి వెళితే గతంలో హుజుర్‌నగర్ తహసిల్దార్‌గా పనిచేసిన సమయంలో హుజుర్‌నగర్, బూరుగడ్డ రెవిన్యూ పరిధిలో 36.23 ఎకరాలకు ధరణి ద్వారా ఆపరేటర్ జగదీశ్ బంధువుల పేరుతో పట్టాలు ఇచ్చి తద్వారా రైతుబంధు పథకం కింద 14లక్షల63వేల రూపాయలను స్వాహ చేసినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. హుజుర్‌నగర్ ధరణీ ఆపరేటర్‌గా పనిచేసిన జగదీశ్ మేళ్లచెర్వుకు బదిలీపై వెళ్లారు. అక్కడ కూడా ప్రభుత్వ భూమిని ఇతరుల పేరుమీద పట్టాగా మార్చేందుకు ప్రయత్నిస్తుండగా పట్టుబడ్డాడు. దీంతో తీగ లాగితే డొంకంతా కదిలినట్లుగా హుజుర్‌నగర్‌లో జరిగిన విషయం బయల్పడినట్లు తెలిసింది. హుజుర్ నగర్ రెవిన్యూ పరిధిలోని బూరుగడ్డలో ఉన్న ప్రభుత్వ భూమిని జగదీశ్ తన కుటుంబ సభ్యుల పేరుతో పట్టాలు చేసి పాస్‌పుస్తకాలు పొందారు. ఈపాస్ పుస్తకాలను ఆధారంగా చేసుకుని రైతుబంధు నిధులు గత నాలుగు సంవత్సరాలుగా 14లక్షల63వేల రూపాయలు స్వాహ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈకేసులో అప్పుడు హుజుర్‌నగర్‌లో పనిచేస్తున్న తహసిల్దార్ జయశ్రీపై కూడా కేసు నమోదు చేశారు. దీంతో పోలీసులు తహసిల్దార్ జయశ్రీని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ఈ సంఘటన రెవిన్యూ శాఖలో సంచలనం సృష్టించింది. ఈకుంభకోణంలో ధరణీ ఆపరేటర్, తహిసిల్దార్ కలిసి రైతుబంధు నిధులను స్వాహ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తటంతో హుజుర్‌నగర్ నియోజకవర్గంలోని రెవిన్యూశాఖలో ఈసంఘటన కలకలం సృష్టించింది. ప్రస్తుతం అరెస్టయిన జయశ్రీ నల్లగొండ జిల్లా అనుమల మండల తహసిల్దార్‌గా పనిచేస్తుంది. గతంలో గరిడేపల్లి మండల తహసిల్దార్‌గా కూడాపనిచేసి హుజుర్‌నగర్‌కు బదిలీ అయ్యింది. అక్కడ నుంచి అనుమలకు బదిలీపై వెళ్లగా హుజుర్‌నగర్‌లో జరిగిన రైతుబంధు కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటు అరెస్టు అయ్యింది.

# నిండుకుండల్లా జలాశయాలు

## అధిక వర్షపాతంతో పొంగిపొర్లుతున్న నదులు, వాగులు

### తెలంగాణలో సాధారణంకంటే అధికంగా నమోదైన వర్షపాతం

### నైరుతికాలంలో 82 'వర్షపు రోజులు' నమోదు





**హైదరాబాద్, అక్టోబరు 9,ప్రభాతవార్త:** నైరుతి రుతుపవన కాలంలో ఆశించినదానికంటే ఎక్కువ వర్షం కురవడంతో తెలుగు నేలపై కృష్ణా,గోదావరి నదులు వాటి ఉపనదులు పొంగిపొరలినాయి. చెరువులు,వాగులు వంకల్లో జళకళ సంతరించింది. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని కృష్ణాగోదావరి జలాశయాల్లో గరిష్ఠంగా 769.34 టిఎంసి నీరు నిలుపుకొనే సామర్థ్యం కలిగిన ప్రాజెక్టులలో ప్రస్తుతం 747.91 టిఎంసిల నీరు నిలిచి ఉంది. తెలంగాణలో నైరుతి రుతువపనకాలంలో సాధారణంగా708మి.మి నమోదు కావాల్సి వుండగా 923.3 మి.మి. వర్షం కురిసింది. నైరుతి రుతుపవనం తెలంగాణ నేల తాకిన జూన్ 1 నుంచి సెప్టెంబర్ 23 వరకు రాష్ట్రం లో 82 సగటు వర్షపురోజులు నమోదైనాయి. సాధారణం కంటే 215.3 మి.మి అధిక వర్షం కురవడంతో గోదావరి,కృష్ణానదులు వాటి ఉపనదులపై నిర్మించిన ఆనకట్టలు బ్యారేజిలు వాటి ఆధారంగా నిర్మించిన అనేక జలాశయాల్లో నీరు పుష్కలంగా చేరి నిండు కుండల్లా మారాయి. మరోవైపు గోదావరి నుంచి 3878.972 టిఎంసిల నీరు సముద్రంలో కలిసింది. అదే విధంగా బిరబిరా కృష్ణమ్మ పారడంలో ఈ యేడు ఆ నది నుంచి 723. 628 టిఎంసిల నీరు సముద్రం పాలైంది. మొత్తంగా రెండు నదుల నుంచి 4605.628 టిఎంసిల నీరు సముద్రంలో కలిసింది. గత ఏడాది కృష్ణబేసిన్‌లో వర్షాపాతం తక్కువగా ఉండటంతో గతంలో ఎన్నడూ లేనంత తక్కువ నీరు శ్రీశైలం, నాగార్జునసాగర్‌కు వచ్చిచేరింది. అయినప్పటికి గత ఏడాది 117.34 టిఎంసిల కృష్ణా నది నీరు సముద్రుడి ఒడిలోకి చేరింది. వర్షాపాతం తక్కువ ఉండటంతో పోయిన ఏడాది తెలుగు రాష్ట్రాలు నాగార్జునసాగర్ డ్యామ్ వద్ద తాగునీటి కోసం ఘర్షణ పడాల్సిన పరిస్థితి నెలకొంది. తెలంగాణ శాసనసభ ఎన్నికల పోలింగ్‌రోజు ముందు రోజు రాత్రి ఆంధ్రప్రదేశ్ పోలీసులు నాగార్జునసాగర్ డ్యామ్‌ను సగం ఆక్రమించుకోవడంతో ఇరు రాష్ట్రాల మధ్య వివాదం చెలరేగింది. గత ఏడాది వేసవి దాహార్తి తీర్చుకోవడానికి ఇరు రాష్ట్రాలు కృష్ణాబేసిన్‌లో నీటికోసం ప్రాజెక్టుల వద్ద యుద్దంకు దిగాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం ఇరు రాష్ట్రాలలో ఆ పరిస్థితి లేదు నైరుతి ఆశించిన రీతిలో కురిసింది. భూగర్భజలాలు రీచార్జీ అయ్యాయి. తెలంగాణలోని 34716 చెరువుల్లో పూర్తిస్థాయిలో నిండాయి. కృష్ణా నదిపై జూరాల నుంచి కృష్ణాడెల్టా సిస్టమ్ వరకు ఈ వర్షాకాలంలో పలుపర్యాయాలు గేట్లు ఎత్తి లక్షల క్యూసెక్కుల నీరు కిందికి వదిలారు. కృష్ణా నది నుంచి 726.628టిఎంసిల పరిమాణాం నీరు కిందికి వెళ్ళింది.జూరాలలో ప్రస్తుతం 9.32టిఎంసిల నీరు ఉంది. జూరాల గరిష్ఠ నీటి నిలుపుకొనే సామర్థ్యం 9.66 టిఎంసిలు. శ్రీశైలంలో గరిష్ఠనీటి నిలుపుకొనే సామర్థ్యం 215.81టిఎంసిలు కాగా అందులో ప్రస్తుతం 200.20టిఎంసిల నీరు ఉంది. గత ఏడాది శ్రీశైలంలో 92.49 టిఎంసిలు మాత్రమే ఉంది. నాగర్జునసాగర్ గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం 312.05 టిఎంసిలు కాగా అందులో 308.17 టిఎంసిలు నీరు నిలిచి ఉంది. గత ఇదే రోజున ఏడాది డెడ్ స్టోరేజి కంటే ఎక్కువగా 159.12 టిఎంసి నీరు ఉండి. పులిచింతలలో 45.77టిఎంసిల నీటినిలుపుకొనే సామర్థ్యంకు కొంచెం తక్కువగా 44.90టిఎంసి నీరు ఉంది. కృష్ణాడెల్టాలో కూడా గత ఏడాదికంటే మంచి స్థాయిలో 3.07 టిఎంసిలు ఉండి. గత సంవత్సరం నైరుతి రుతు పవన ఆరంభం నుంచి గోదావరి బెల్ట్‌లో మంచి వానలుపడ్డాయి. గోదావరి నది ఉప్పొంగి ప్రవహించింది. సెప్టెంబర్‌లో అత్యధికంగా ఒక రోజు వర్షం కురిస్తే మేడిగడ్డ నుంచి 27లక్షల క్యూసెక్కుల నీరు కిందికి వదిలిన చరిత్ర కూడా అక్కడ నమోదైంది. ఈ ఏడాది సెప్టెంబర్ వరకు గోదావరి ఎగువన వర్షాలు లేకపోవడంతో ఎస్సారెస్పీ నుంచి మొదలు కొని శ్రీపాద ఎల్లంపల్లి వరకు జలాశయాల్లో నీరు చేరుకోలేదు. మధ్యమానేరు,దిగువమానేరు రిజర్వాయర్లు డెడ్‌స్టోరేజితో కళావిహీనంగా ఉండేవి. ఆగస్టు మూడవ వారం నుంచి ఎగువన వర్షాలు కురియడంతో ఎస్సారెస్పీ, కడెం,శ్రీపాద ఎల్లంపల్లి,మధ్యమానేరు, దిగువ మానేరు గేట్లు అనేకమార్లు ఎత్తి నీటిని వదిలారు. అంతే కాదు కొండపోచమ్మ, మల్లన్నసాగర్ వరకు జలాశయాలన్నింటిని గోదావరి నీటితో నింపారు. ప్రస్తుతం సింగూర్‌లో గరిష్ఠంగా29.91టిఎంసిలు నీరు ఉండగా 29.91టిఎంసిల నీరు ఉంది. నిజామ్‌సాగర్‌లో 17.80 టిఎంసిల గరిష్ఠనీటి నిల్వ సామర్థ్యంకు గాను 17.56టిఎంసిల నీరు ఉంది. శ్రీరాంసాగర్‌లో 80.58టిఎంసిల గరిష్ఠనీటి నిల్వ సామర్థ్యంకుగాను 80,58టిఎంసిల నీరు ఉంది.మిడ్‌మానేరురిజర్వాయర్లు 27.50టిఎంసిలకుగాను 26.83టిఎంసిలు, లోయర్ మానేరు డ్యాంలో 24టిఎంసిల గరిష్ఠనీటిసామర్థ్యంకు గాను 23టిఎంసిలు కడెంలో 7.65టిఎంసిల గరిష్ఠనీటి సామర్థ్యంకు గాను 7.56టిఎంసిలు నీరు ఉంది. శ్రీపాద ఎల్లంపల్లిలో పూర్తిగా గరిష్ఠసామర్థ్యం 20.18టిఎంసిల నీరు నిలిచి ఉంది. రబీ సీజన్‌లో ఈ ఏడాది సుమారు 75లక్షల ఎకరాలలో పంటలు తెలంగాణలో సాగు చేసేందుకు రైతాంగం సన్నద్ధమవుత్నోది. గతంలో ఎన్నడూ ఇంతగా నీరు లేకపోవడంతో ఆంధ్రప్రదేశ్‌లో కూడా రైతాంగం సంతోషంగా ఉన్నారు.

# విదేశీ నిధుల పేరిట నగరవాసికి రూ.7.19 కోట్ల టోకరా

## సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు చిక్కిన కేటుగాడు

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** విదేశీ నిధుల పేరిట నగరానికి చెందిన ఓ వ్యక్తికి ఏడు కోట్ల 19 లక్షల రూపాయల టోకరా వేసిన కేసులో నైజీరి యాలో వుండే బడా నేరగాడికి బ్యాంకు ఖాతా సమకూర్చి 30 శాతం కమీషన్ తీసుకున్న లోకల్ కేటుగాడిని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు. ఈ ఏడాది జ నవరి నెల నుంచి ఏప్రిల్ నెల మధ్యలో నల్లగొండకు చెందిన రాథోడ్ అనే వ్యక్తి నగరవాసికి విదేశీ నిధుల పేరిట మధ్యపెట్టి ఏడు కోట్ల 19 లక్షల రూపాయలను కాజేశాడు. విదేశాల నుంచి 200 కోట్ల రూపాయల నిధులు పలు పథకాల కోసం భారత్‌కు వచ్చాయని, వీటిని విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు జప్తు చేశారని, ఇం దుకోసం డబ్బులు ఇస్తే మీకు దండిగా లాభాలు ఇస్తానని ఆశచూపిన సునీల్ కుమార్ అనే వ్యక్తి బాధితుడి నుంచి ఈ నగదు దోచుకున్నాడు. అనంతరం ఈ డబ్బులను 280 బ్యాంకు ఖాతాల ద్వారా విదేశాలకు పంపాడు. ఇందులో 30 శాతం కమీ షన్‌గా 38.50 లక్షల రూపాయలను సునీల్ కుమార్ అందుకున్నాడు. అయితే బాధితు డి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు నిందితుడిని మంగళవారం అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. నిందితుడి వద్ద ఒక సెల్‌ఫోన్‌తో పాటు ఒక లాప్‌టాప్ లభ్యమయ్యింది.

ఈ తరహా మోసాల పట్ల జాగ్రత్తగా వుండాలని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజి శిఖా గోయల్ కోరారు. ఈ కేసులో మరో నిందితుడు రాథోడ్ ఇదివరకే అరెస్టు కాగా నైజీరియాలోవుండే అగస్టియన్‌ను అరెస్టు చేసేందుకు రెడీ అవుతున్నారు.




## బ్రహ్మోత్సవాల వేళ దసరా సెలవులతో కొండపై భక్తుల కిటకిట

**తిరుమల,అక్టోబర్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** దసరా సెలవులు...పెరటాసిమాసం ఆపై బ్రహ్మోత్సవాలుతో బుధవారం తిరుమల కొండ భక్తులతో కిటకిటలాడుతోంది. గత వారంరోజులనుండే తిరుమలలోభక్తులరద్దీ విపరీతంగా పెరిగింది. దసరా సెలవులు కొనసాగుతుండటంతోబాటు బ్రహ్మోత్స వాల్లో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అశేషంగా వస్తున్నారు. రద్దీ పెరగడంతో వైకుంఠం-2లో 35కంపార్టు మెంట్లలో నిండిపోయి సర్వదర్శనానికి భక్తులు20గంటలు నిరీక్షిస్తున్నారు. ఆలయం వెలుపల క్యూలైన్లలో భక్తులకు నిరంతరాయంగా శ్రీవారిసేవకులుఅన్నప్రసాదాలు, టీ,మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. సాయంత్రంవరకు 47వేలమంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు.

## శ్రీవారి ఆశీస్సులందరిపై కలగాలి

### హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణ



**తిరుమల,అక్టోబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై కలగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణరావు ,సిఎం పేషీ కార్యదర్శి ఏవి రాజమౌళి తెలిపారు. బుధవారం ఉదయం కుటుంబంతో కలిసి వీరు వేర్వేరుగా విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ మహాద్వారం వద్ద టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,అర్చకులు స్వాగతం పలికారు. ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి స్వామివారి తీర్థప్రసాదాలు బహుకరించారు. ఆలయంలోపల భక్తిభావంతోనే జస్టిస్ దంపతులు కనిపించారు.టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 18యేళ్లకే 14 ఎత్తయిన శిఖరాలు అధిరోహించిన నిమారింజీ



**ఖాట్మండు, అక్టోబరు 9:** ప్రపంచంలోని ఎత్తయిన 14 పర్వతాలను 18 ఏళ్లకే అధిరోహించిన యువకుడు కొత్తరికార్డులు సాధించాడు. టిబెట్‌లోని అత్యంత ఎత్తయిన శిషపాంగ్మా పర్వతాన్ని బుధవారం ఉదయం 6.05 గంటలకు అధిరోహించినట్లు ప్రకటించాడు. దీనితో ప్రపంచంలోనే 14 ఎత్తయిన పర్వత శిఖరాలను అధిరోహించిన ఘనతను ఈ నేపాలి యువకుడు నిమారింజి షెర్పా సాధించారు. సముద్రమట్టానికి 8వేల మీటర్ల ఎత్తున ఉన్న 14 పర్వతాలను అత్యంత ఎత్తయిన పర్వతాలుగా అంతర్జా తీయ పర్వతారోహణ సమాఖ్య ప్రామాణికంగా తీసుకుంటుంది. 740 రోజుల్లో మొత్తం ఎనిమిది పర్వతశిఖరాలను ఎనిమిదివేల మీటర్ల ఎత్తును అధిరోహించినట్లు నిమా రింజి వెల్లడించాడు. 2022 సెప్టెంబరు 30వ తేదీన ప్రపంచంలోనే ఎనిమిదో అత్యంత ఎత్తయిన పర్వతం నేపాల్ మనస్లు శిఖరాన్ని చేరుకున్నట్లు తేలింది. ఆసమయానికి ఆతడు పదోతరగతి పరీక్షలు రాసి ఉన్నాడు. ఆతనికి పాశాంగ్ నుర్బు షెర్పా తోడుగా నిలిచాడు. ప్రపంచంలోనే 14 పర్వతశిఖరాలు అధిరోహించిన అతిపిన్న వయస్కుడిగా రికార్డు సాధించాడు. ఎవరెస్టు ప్రాంతంలో పర్వతా రోహకులకు గైడ్‌గా వ్యవహరించేవారిని షెర్పా అంటారు.

# నా భార్య లంచగొండి..

## మణికొండ మాజీ డిఇఇపై అవినీతి ఆరోపణలు చేసిన భర్త

## ఆమె దాచిన నోట్ల కట్టల విడియోలు బయట పెట్టిన వైనం

**నార్సింగి, అక్టోబరు 9 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపల్ మాజీ డిఇఇ దివ్యజ్యోతి అవినీతికి పాల్పడుతుందని స్వయంగా ఆమె భర్త దుద్దిళ్ల శ్రీపాద శర్మనే తమ ఇంట్లో ఉంచిన నోట్ల కట్టలకు సంబంధించిన వీడియోలను బయట పెట్టాడు. ఈ సంఘటన స్థానికంగా సంచలనంగా మారింది. అన్ని సోషల్ గ్రూపులలో ఈ వీడియోలు చెక్కర్లు కొడుతున్నాయి. ఆయన విడుదల చేసిన ఓ వీడియోలో మాట్లాడుతూ... నా భార్య దివ్యజ్యోతి గత మూడేళ్లుగా మణికొండ మున్సిపాలిటీలో డిఇఇగా పని చేస్తుందని, ఇక్కడికి వచ్చిన తరువాత నన్ను, నా కుమారుడిని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఆమె నిత్యం కాంట్రాక్టర్ల నుంచి లక్షల రూపాయలను లంచంగా తీసుకొని వచ్చి మా ఇంట్లో ఎక్కడ బడితే అక్కడ రూ.500.నోట్ల కట్టలను దాచి పెట్టిందని వివరించాడు. భర్త, కుమారుడు, కుటుంభం ఆమె కు కనిపించడం లేదని, డబ్బుల దయ్యం పట్టిందని, డబ్బే శ్వాసగా బతుకు తుందన్నాడు. అనేక మార్లు ఈ అవినీతి డబ్బులు నా ఇంటికి తీసుకు రావద్దు, నా బిడ్డను ఆ డబ్బుతో పెంచవద్దని నా భార్యతో గొడవ పడ్డానని తెలిపాడు. లంచం డబ్బులు విపరీతంగా ఇంటికి తెస్తుందని, పద్ధతి మార్చుకోకపోతే నేనే ఏసీబీ అధికారులకు పట్టిస్తానని హెచ్చరించిన తరువాత తన సోదరులకు అప్పుగా రూ.కోటికి పైగా ఇచ్చిందని వివరిం చాడు. ఎంత చెప్పినా ఆమె లంచాలు తీసుకోవడం మానేయడం లేదని, దీంతోనే నా ఇంట్లో లభించిన నోట్ల కట్టలను వీడియోలుగా తీసి మీడియాకు విడుదల చేశానని డిఈఈ దివ్యజ్యోతి భర్త వివరించాడు. నేను సాధారణ ఉద్యోగినని ఇంత పెద్ద మొత్తంలో నోట్ల కట్టలు సంపాదించే శక్తి నాకు లేదని, నా ఇంట్లో ఎక్కడ పడితే అక్కడ ఉన్న నోట్ల కట్టలన్నీ నా భార్య కాంట్రాక్టర్ల నుంచి లంచంగా తీసుకున్న డబ్బులేనని స్పష్టం చేశాడు. కాంట్రాక్టర్లు నా అకౌంట్‌లో, నా భార్య తమ్ముళ్ల అకౌంట్లలో లంచం డబ్బులు జమ చేశారని, కావాలంటే మా అకౌంట్లను చెక్ చేయాలని తెలిపాడు. గత మూడేళ్ల సమయంలో






మణికొండ మాజీ డిఇఇ దివ్యజ్యోతి భర్త దుద్దిళ్ల శ్రీపాద శర్మ, డిఇఇ లంచంగా తీసుకు వచ్చి మా ఇంట్లో దాచిందంటూ మీడియాకు చూపించిన నోట్ల కట్టలు

మణికొండ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులలో 60.శాతం పనులు ఒకే కాంట్రాక్టర్‌కు దక్కడం వెనుకాల డిఇఇ దివ్యజ్యోతి ఉన్నారని పలువురు కౌన్సిలర్లు కూడా ఆరోపిస్తున్నారు. సదరు కాంట్రాక్టర్ భార్య మున్సిపాలిటీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పని చేసి భర్తకు కాంట్రాక్టులు దక్కడంలో పూర్తి సహకారం అందించిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**రెండు రోజుల క్రితమే బదలీ చేయించుకున్న డిఇఇ:** తనపై తన భర్తనే అవినీతి ఆరోపణలు చేయడం, అందుకు సంబంధించిన నోట్ల కట్టల వీడియోలను బయట పెట్టడంతో దివ్యజ్యోతి తనకున్న పలుకుబడిని ఉపయోగించుకొని రెండు రోజుల క్రితమే మణికొండ నుంచి జీహెచ్ఎంసికి బదిలీ చేయించుకున్నట్లు తెలిసింది. భర్త చేసిన అవినీతి ఆరోపణలపై వివరణ అడిగేందుకు ప్రభాతవార్త ఫోన్‌లో ప్రయత్నించగా ఆమె స్పందించలేదు.

## వెంకన్న దర్శనంతో మనసు సంతోషం

### తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్



**తిరుమల,అక్టోబర్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వం స్వామిని దర్శనం చేసుకుంటే మనసు ఎంతో హాయిగా ఉంటుందని, బ్రహ్మోత్సవాల సమయంలో స్వామి వారి ఆశీస్సులందు కోవడం మరింతగా ఆనందం కలిగిం చిందని పలువురు ప్రముఖులు తెలిపారు. బుధవారం ఉదయం తిరుమలేశుని తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఎంఎల్‌సి శంబీపూర్‌రాజు, సినీనిర్మాత, దర్శకుడు కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి కుటుం బంతో వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శనం చేసుకున్నారు. దర్శనానంతరం అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు ,శ్రీవారి చిత్రపటం అందజేశారు.

## సరస్వతిమాతగా దుర్గాదేవి అభయం

**తిరుపతి,అక్టోబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** ఎంతో పవిత్రమైన దేవీనవరాత్రుల సందర్భంగా నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్ల దత్తాత్రేయమందిరంలో కొలువుదీరిన దుర్గాదేవి బుధవారం సరస్వతిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. చదువుల తల్లి సరస్వతీదేవిగా అలంకరించిన దత్తాత్రే యమందిరం అర్చకులు ఉదయం నుండి సాయంత్రంవరకు ప్రత్యేక పూజలు, నివేదనలు చేశారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ దంపతులు అమ్మవారికి ప్రత్యేకంగా ప్రసాద వితరణ చేసి భక్తులకు పంచి పెట్టారు. నవరాత్రుల్లో అమ్మవారి అనుగ్రహంతో అందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు.

## తిరుప్పూరులో కారు బస్సుఢీ:ఐదుగురు మృతి



**తిరుప్పూరు,అక్టోబరు 9:** తిరుకడైయూరు లో దైవదర్శనం చేసుకుని తిరిగి వస్తున్న కుటుంబసభ్యుల కారు ఒకటి ప్రభుత్వ ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న మూడునెలల చిన్నారి సహా ఐదుగురు స్పాట్‌లోనే చనిపోయారు. నల్లికుం దన్‌నగర్‌కు చెందిన 60 ఏళ్ల చంద్రశేఖరన్ ఆయన భార్య 57 ఏళ్ల చిత్ర, పెద్దకోడలు అరువివిత్రా మూడునెలల కుమార్తెతో సహా ఆమె చిన్నకుమారుడు ఇలవరసన్‌లు కారులో తిరిగిఇంటికి వస్తున్నారు. చంద్రశేఖరన్ పెద్దకుమారుడు శశిధరన్‌కు తీవ్రగాయాలు కావడంతో ఆసుపత్రిలో చేర్పించారు.దైవదర్శనంచేసుకుని వారి స్వస్థలం తిరుచిరాపల్లికి తిరిగి వస్తుండగా ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొనడం వల్లనే ఈప్రమాదం జరిగిందని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం తరలించామని శవపరీక్ష అనంతరం సంబంధిత కుటుంబీకులకు అప్పగిస్తామని తెలిపారు.

## సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి శిశువు అపహరణ

**సంగారెడ్డిబ్యూరో, అక్టోబరు 9,ప్రభాతవార్త:** సంగారెడ్డి ప్రభుత్వ అసుపత్రిలో నవజాత శిశువును బుధవారం గుర్తుతెలియాని వ్యక్తులు అపహరించుకు పోయారు. బాదిత తల్లి,తండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ప్రత్యేక టీమ్‌లతో, అపహరించిన వారికోసం గాలిస్తున్నారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ రుపేష్‌కుమార్ ఘటన స్థలానికి వెళ్ళీ సంఘటన పూర్వపరాలను తెలుసుకున్నారు.బాదిత కుటుంభీకుల కథనం ప్రకారం సంగారెడ్డిజిల్లా మానూరు మండలం దుదగొండ గ్రామానికి చెందిన అబ్బాస్‌అలీ అతని బార్య నసీమాబేగంకు కాన్పుగురించి,మంగళవారం సాయంత్రం సంగారెడ్డి ప్రభుత్త ఆసుపత్రిలో చేర్పించారు.బుదవారం తెల్లవారుజామున నసీమబేగం ఆడబిడ్డకు జన్మనిచ్చింది.బుదవారం మధ్యాహ్నం పూట గుర్తుతెలియని వ్యక్తులు అసుపత్రి నుండి శిశువును దొంగలించుకొని వెళ్ళారని బాదితులు తెలిపారు. వెంటనే చుట్టపక్కల వెతికినా తొరకకపోవడంతో సంగారెడ్డి పట్టణపోలీసులకు పిర్యాదు చేశారు.విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ రుపేష్‌కుమార్ ఘటన స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకున్నారు. శిశువును ఆపహరించిన వారిని పట్టుకునేందుకు పోలీసులు, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు సాగిస్తున్నారు.

## ఆర్టీసీ బస్సు, ఆటో ఢీ: ఇద్దరు భవానీల మృతి

### సంఘటనా స్థలాన్ని సందర్శించిన సిఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రాణాప్రతాప్



**జూలూరుపాడు, అక్టోబరు 9 ప్రభాతవార్త:** ఆర్టీసీ బస్సు, ఆటో ఢీకొన్న ఘటనలో ఇద్దరు భవాని దీక్ష మాలదారులు మృతి చెందిన సంఘటన బుధవారం సాయంత్రం మండల పరిధిలోని కొమ్ముగూడెం వద్ద చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. తల్లాడ వైపు నుంచి కొత్తగూడెం వైపు వెళ్తున్న మణుగూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కొత్తగూడెం వైపు నుంచి జూలూరుపాడు వైపు వస్తున్న ఆటోను కొమ్ముగూడెం గ్రామం సమీపంలో ఎదురుగా వచ్చి ఢీ కొన్నాయి. ఈ ఘటనలో ఆటో నుజ్జునుజ్జు కాగా ఆటోలో ప్రయాణిస్తున్న పాల్వంచ మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన గుగులోత్ మనో హర్ (20), బానోత్ సంతోష్ (24)లు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసు కున్న వెంటనే సిఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రాణా ప్రతా ప్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా మృతి చెందిన వారి దగ్గర గంజాయి ప్యాకెట్లు ఉన్నట్లు సంఘటనాస్థలానికి చేరుకున్న పలువురు గ్రామ స్తులు పేర్కొన్నారు. పూర్తి విషయాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

## ఉగ్రవాదులు అపహరించిన జవాన్ మృతి!

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** భారత సైన్యానికి చెందిన ఓ సైనికుడు ప్రాణాలు కోల్పోయారని ఉన్నతాధికారులు వెల్లడించినట్లు జాతీయ మీడియా కథనాలు తెలిపాయి. జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో జరిగిన యాంటీ టెర్రర్ ఆపరేషన్ సమయంలో ఉగ్రవాదులు ఇద్దరు సైనికుల్ని అపహరించారు. వారిలో ఒకరు ఉగ్రవాదుల చెర నుంచి బయటపడగా మరొకరు బుల్లెట్ గాయాలతో నిర్జీవంగా కనిపించారని ఆ కథనాలు వెల్లడించాయి. యాంటీటెర్రర్ ఆపరేషన్ సమయంలో 161 యూనిట్ టెరిటోరియల్ ఆర్మీకి చెందిన ఇద్దరు సైనికులు అనంత్‌నాగ్‌లోని ఫారెస్ట్ ప్రాంతంలో అపహరణకు గురయ్యారు. ఒకరికి బుల్లెట్ గాయాలు తగిలినప్పటికీ, ఉగ్రవాదుల చెర నుంచి బయపడ్డారని మీడియా కథనాలు వెల్లడించాయి. తర్వాత సైన్యం భారీ ఎత్తున సెర్చ్ ఆపరేషన్‌ను చేపట్టింది. ఆ క్రమంలో బుల్లెట్, కత్తిగాయాలతో ఉన్న మరో సైనికుడి మృతదేహం లభ్యమైంది. గాయపడిన జవాన్ పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని అధికారులు తెలిపారు. ఈ యేడాది ఆగస్టులో అనంత్‌నాగ్‌లో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు సైనికులు ప్రాణాలు కోల్పోగా మరో ముగ్గురు గాయపడ్డారు. దీనికిముందు దోడా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు ఆర్మీ సిబ్బంది, ఒక పోలీస్ అధికారి చనిపోయారు.

# ప్రభుత్వం ఇన్ని పనులు చేస్తే జగన్‌కు కనిపించలేదా?

## ఎపి మంత్రుల మండిపాటు

**విజయవాడ,.అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాపా నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారని మంత్రులు అనిత, అనగాని సత్యప్రసాద్ నారాయణ విమర్శించారు. వరద సాయంపై అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. సుమారు 110 రోజుల పాలనలో ఎన్ని మంచి పనులు చేశామో తెలుసుకోవాలన్నారు. ఇకనైనా బురద రాజకీయాలు మానుకొని చేస్తున్న మంచి పనులు గుర్తించాలన్నారు. జగన్ పార్టీ అనుకూల ప్రచురణ,ప్రసార మాధ్యమాలు తప్పుడు కథనాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని చెప్పారు. పదేపదే దుష్ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. వరద సాయం కింద మొత్తం ఖర్చయింది. రూ.601 కోట్లు. ఆహారానికి రూ.92.5 కోట్లు, తాగునీటికి రూ.11.2 కోట్లు మెడికల్ కేర్‌కు రూ.4.55 కోట్లు పారిశుధ్యానికి రూ.22.56 కోట్లు ఖర్చయింది. ఎన్టీఆర్ జిల్లాల్లో రూ.139.44 కోట్లు ఖర్చు పెట్టాం. వరదలతో తీవ్రంగా నష్టపోతే ఆదుకో వాల్సిందిపోయి విమర్శలు చేస్తారా? విపత్తు సమయంలో ఒకవైపు వరద, మరోవైపు వర్షపు నీటితో అతులాకుతమైంది. నాలుగు రోజులు నీళ్లఓనే ఉండటం వల్ల తాగునీటి సరఫరా లేదు. యుద్ధ ప్రాతిపదికన నీళ్లు ఇచ్చాం. ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి కాబట్టే సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు మాకు ఆదేశాలిచ్చారు. పాలు బిస్కెట్లు ఇలా అన్నిరకాల వస్తువులు బాధితులకు వెంటనే అందజేశాం. పారిశుద్ధ్య నిర్వహణ కోసం బయట ప్రాంతాల నుంచి 7 వేల మందిని పలిపించాం.

మున్సిపల్ కార్పొరేషన్ నుంచి 3 వేల మంది పనిచేశారు. మొత్తం 10 వేల మంది నిద్రాహారలు మానుకొని రాత్రింబవళ్లు కష్టపడ్డారు. రోడ్లు, ఇళ్లలో పేరుకున్న బురదను ఫైరింజన్ల ద్వారా శుభ్రం చేయించాం. ప్రభుత్వం ఇన్ని పనులు చేస్తే జగన్‌కు కనిపించలేదా? తేనుకూల మాధ్యమాలు ఉన్నాయని నోటి కొచ్చినట్లు అవాస్తవాలు రాస్తే, ప్రసారం చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అని మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



బుధవారం మీడియా సమావేశంలో మంత్రులు అనిత, అనగాని, నారాయణ

వార్త

అన్నీ మన మేలుకోసమే అని తలిస్తే, ఎలాంటి క్లిష్టపరిస్థితి కూడా మనసును కలత పెట్టలేదు.

-జెఫర్సన్

# చిత్తశుద్ధి లేని చట్టాలు దేనికి?

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు చట్టాల మీద చట్టాలు తెస్తున్నా, కఠిన శిక్షలు తప్పవని ప్రకటనలు, హెచ్చరికలు చేస్తున్నా అవేమీ ఆశించిన ఫలితాలు సాధించలేకపోతున్నాయి. ఆటపాటలు, చదువు సంధ్యలతో ఆనందంగా గడపవలసిన లక్షలాది మంది బాలల జీవితాలు కళ్లముందే బుగ్గిపాలు అవుతున్నాయి. పాలకుల మాటలు నీటిమూటలవుతున్నాయి. పాత చట్టాలకు మరింత పదును పెట్టి పకడ్బందీగా సరికొత్త చట్టాలు తీసుకువచ్చామని పాలకులు చెప్పుకుంటున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదో ఒక మార్గంలో, రూపంలో ఈవ్యవస్థ కొనసాగుతూనే ఉంది. అన్నింటికన్నా ముఖ్యంగా ఏళ్లతరబడి మగ్గుతున్న బాలకార్మికులను ఈ కూపం నుంచి బయటకు తీసుకువచ్చినా వారికిప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయి. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ వాస్తవ విషయాలను పరిగణనలోకి తీసుకొని నిర్దిష్ట చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఇది అధికారుల అందరికి తెలిసినా కాగితాల మీద ఏదో రాసుకొని కాలం గడుపుతున్నారు. అందుకే చట్టాలు, శిక్షలు కాగితాలకే పరిమితం కావడంతో బాలకార్మిక వ్యవస్థ నిరాటంకంగా కొనసాగుతున్నది. ఇటీవల కాలంలో పెరుగుతున్నదని కూడా చెప్పొచ్చు. ముఖ్యంగా కరోనా సమయంలో దేశవ్యాప్తంగా లక్షలాది మంది బాలబాలికలు పాఠశాలలకు దూరమైపోయారు. తిరిగి వారిని బడిబాట పట్టించేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు ఏవీ ఫలించలేదు. దాదాపు కోటిమందికి పైగా దేశవ్యాప్తంగా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చదువులకు స్వస్తిచెప్పి కార్మికులుగా మారిపోయారు. నేటికీ అలాగే కొనసాగుతున్నారు. దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలనే లక్ష్యం కనుచూపుమేరలోకన్పించడం లేదు. వాస్తవంగా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి అప్పటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ మొదలు రాష్ట్రపతులు రాజేంద్రప్రసాద్,అబ్దుల్‌కలాం తదితరులు ఎందరో బాలల పట్ల అత్యంత ప్రేమాభిమానాలు చూపినవారే. ఈబాలలే భావిభారత పౌరులని, వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆశించినవారే. ఆ దిశలో ఎన్నో కార్యక్రమాలు, మరెన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రోత్సహించినవారే. అంతెందుకు రాజ్యాంగంలోని 24వ అధికరణం బాలకార్మిక వ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. బాలబాలికలను వ్యక్తులు కానీ, సంస్థలు కానీ పనిలో పెట్టుకోకూడదని నిర్దేశిస్తున్నది. రాజ్యాంగంలోని 39 (ఇ)అధికరణం కూడా అదే విషయాన్ని స్పష్టంగా పేర్కొంటున్నది. లేత వయసులో ఉన్న పిల్లలను వారివయసుకు మించిన పనిలో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ ఆర్థిక అవసరాల నిమిత్తం పిల్లలను వయసుకు మించిన భారం అప్పగించకూడదని రాజ్యాంగ నిబంధనలు ఘోషిస్తున్నాయి. మరోకపక్క ప్రమాదాలకు అవకాశం ఉన్న పరిశ్రమలు, గనులు వంటి ప్రదేశాల్లో బాలకార్మికులను నియమించరాదని మరొక చట్టాన్ని కూడా తీసుకువచ్చారు. రాజ్యాంగ నిర్దేశాలు, చట్టాలున్నా అంతగా ఫలితం లేకపోవడంతో బాలకార్మిక వ్యవస్థలో మార్పులు లేకపోగా మరింత పెరుగుతుండడంతో 1986లో 13 గుర్తులకు సంబంధించి యాభైఏడు రకాల పన్నులను చిన్నపిల్లలతో చేయించకూడదని మరొక చట్టాన్ని తీసుకువచ్చారు. చట్టానికి విరుద్ధంగా బాలకార్మికులను పనిలో నియమించుకునేవారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరికలు జారీచేశారు. అయినా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. 1994లో ఈ విషయంలో ఆందోళన చెందిన కేంద్రప్రభుత్వం ముఖ్యంగా అప్పటి ప్రధాని పివి నరసింహారావు పటిష్టమైన చర్యలకు ఆదేశించారు. రెండువేల నాటికి బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించగలమని ప్రకటించారు. అది కూడా కాగితాలకే పరిమితమయ్యాయి. రోజురోజుకు పెరిగిపోతున్న బాలకార్మికుల సంఖ్యను, పరిస్థితులను చూసి ఆందోళన చెందిన అత్యున్నత న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. దీనితో కేంద్రప్రభుత్వం ఉన్నచట్టాలతో బాలకార్మిక వ్యవస్థ నిషేధాన్ని పకడ్బందీగా అమలుచేయడం సాధ్యం కాదని భావించి కొత్తచట్టాన్ని అమలులోకి తీసుకువచ్చారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా ఇళ్లలో పనిచేస్తున్న లక్షలాది మంది బాలకార్మికుల భవిష్యత్తుకు భరోసా కల్పించింది. వారికి అక్షరాలు నేర్పించి చైతన్యవంతులను చేయాలనే దిశలో నడుం బిగించింది. ఈచట్టం ప్రకారం ఇళ్లలోనూ, హోటళ్లలో, రెస్టారెంట్లు, బారులు తదితర చోట పనిచేసే బాలకార్మికులందరికి విముక్తి కలిగించి ప్రత్యామ్నాయం చూపాలని నిర్దేశించారు. ఇందుకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని చట్టానికి వ్యతిరేకంగా బాలలను పనిలో నియమించుకున్నవారిపై క్రిమినల్ కేసులు పెట్టి జైలు శిక్ష కూడా విధించే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. అప్పట్లో హడావుడి, హంగామా చూసి కొంత మార్పు వస్తుందని ఆశించారు. ఇళ్లల్లో, హోటళ్ల తదితర వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో పనిచేస్తున్న బాలకార్మికులను బయటకు తీసుకువచ్చి వారికి విముక్తి కల్పిస్తున్నట్లు ప్రకటించారు. కానీ ప్రత్యామ్నాయం చూపించడంలో విఫలం కావడంతో తిరిగివారు పాతబాటే పట్టారు. రానురాను బాలకార్మిక వ్యవస్థ పెరుగుతున్నదనే చెప్పొచ్చు. ఇందుకు మూలకారణం ఆ కుటుంబాలను పట్టిపీడిస్తున్న దారిద్ర్యమే. ఆ కోణంలో ఆలోచిస్తే కొంతలో కొంతవరకైనా సమస్యకు పరిష్కారం లభిస్తుంది. అంతేకానీ మూలాలను వదిలి చట్టాలు తెచ్చుకుంటూ ప్రకటనలు చేయడమంటే మనలను మనం మోసం చేసుకోవడమే.

# ప్రజాస్వామ్య పటిష్టతకు దామాషా ఎన్నికలే పరిష్కారం!

**జమిలి ఎన్నికల వల్ల పలు సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశముంది. పార్లమెంట్ లేదా అసెంబ్లీకి ఎన్నికైన ప్రజాప్రతినిధి వెంటనే మరణిస్తే ఏమి చేస్తారు? అధికార పార్టీ మధ్యలో మెజారిటీ కోల్పోయి ప్రభుత్వం కూలిపోతే ప్రత్యామ్నాయమేమిటి? అటువంటి ప్రత్యామ్నాయం ప్రజాస్వామ్యయుతమవుతుందా? రాజ్యాంగ బద్ధమవుతుందా? 2026, 2027లో జరగాల్సిన కొన్ని రాష్ట్రాల అసెంబ్లీల భవితవ్యం ఏమిటి? మనదేశ ప్రజాస్వామ్య పటిష్టతకు అవసరమైన పరిష్కారాలను అన్ని రాజకీయ పార్టీలు కలసికట్టుగా ఆలోచించి అందుకు తగిన కార్యాచరణ రూపొందించి దానికి చట్టబద్ధత కల్పించాలి. ఎన్నికల సంస్కరణలను తక్షణమే చేపట్టి దామాషా ఎన్నికల పద్ధతిని ప్రవేశపెట్టాలి.**



వి.వి.కె.సురేష్

ఏ ప్రజాస్వామ్యంలోనైనా ఎన్నికలను ప్రజలు ఒక పెద్ద పండుగగా భావిస్తారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ విశిష్టమైనది, అత్యంత విలక్షణమైనది. కోట్లాదిమంది ఓటర్లు తమకున్నఅత్యంత విలువైన,రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన ఓటుహక్కును వినియోగించుకునే గొప్ప సందర్భమది. అనేక వైఫల్యాలు, వ్యవస్థాగత లోపాలున్నప్పటికీ మన పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచ దేశాల ప్రశంసలనందుకుంది. ఒకే దేశం, ఒకే సంస్కృతి,ఒకే పన్ను అంటూ నిరంతరం ప్రచారం చేసే అధికార బి.జె.పి. ఇప్పుడు ఒకే ఎన్నిక నినాదంతో జమిలి ఎన్నికలకు సన్నద్ధమవుతోంది. బి.జె.పి. తన ఎన్నికల ప్రణాళికలో కూడా ఈ అంశాన్ని పేర్కొన్నది. కేంద్ర మంత్రివర్గం ఇటీవల జమిలి ఎన్నికలకు ఆమోదాన్ని తెలిపింది. దేశంలో సవివరమైన చర్చలు జరగకుండానే మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పడిన ఉన్నతస్థాయి కమిటీ చేసిన సూచనలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. జమిలి ఎన్నికలను పూర్తిగా సమర్థించేవారే కమిటీలో ఉన్నప్పుడు అది నిపుణుల కమిటీ ఎలా అవుతుంది? మొదటి దశలో లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు, రెండవ దశలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సగానికి పైగా రాష్ట్రాల శాసనసభలు తమ అంగీకారం తెలియజేయాలి. జమిలి ఎన్నికలు ఆచరణ సాధ్యంకాదని, అధికార కేంద్రీకరణకు మార్గాన్ని సుగమం చేయటమేనని, మనదేశ సమాఖ్య వ్యవస్థ, రాజ్యాంగమౌలిక సూత్రాలపైన దాడి చేయటమేనని ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఈ అంశంపై దేశవ్యాప్తంగా తీవ్రమైన చర్చ జరుగుతోంది. దేశంలో తరచూ ఎక్కడోక్కడ జరుగుతున్న ఎన్నికల వల్ల అభివృద్ధికి ఆటంకమేర్పడుతుందనేది ఒక అభిప్రాయం. ప్రపంచంలోనే మన ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతోందని, దీనికి మన జి.డి.పి. గణాంకాలే రుజువని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. కోట్లాదిమందిని పేదరికం నుండి బయటపడేశామని, అనేక అభివృద్ధి పథకాలు అమలు చేయటం వల్లనే ఇది సాధ్యపడిందని పదే పదే ప్రధానమంత్రి స్వయంగా అంటున్నారు. ఐదు ట్రిలియన్ డాలర్ల జి.డి.పి.తో త్వరలో అమెరికా, చైనాతర్వాతమూడవ స్థానంలోకి మన ఆర్థిక వ్యవస్థ చేరుకుంటుందని కేంద్ర ఆర్థికమంత్రి తన బడ్జెట్ ప్రసంగంలోనూ చెప్పారు. దేశ ఆర్థిక ప్రగతికి సంబంధించిన గణాంకాలతో ప్రతిపక్షాలతోపాటు అనేకమంది ఆర్థికవేత్తలు కూడా విభేదిస్తున్నారు. అది వేరే రకమైన చర్చ. మరి ప్రభుత్వం చెబుతున్న లెక్కలు నిజంగా సరైనవనుకుంటే అభివృద్ధికి తరచూ జరిగే ఎన్నికలు ఎలా ఆటంకమవుతాయి? జమిలి ఎన్నికల ప్రస్తావన దేశం ముందున్న మౌలిక సవాళ్ల నుంచి ప్రక్కదారి పట్టించేందుకే అన్న చందాన ఉంది. కోట్లాదిమంది ప్రజల కొనుగోలు శక్తి పడిపోయింది. దేశంలో ఉపాధి కొరత చరిత్రలో ఎన్నడూ లేని స్థాయికి చేరుకుంది. అధిక ధరలు ప్రజల ఆదాయాల్ని హరిస్తున్నాయి. విద్య,ఆరోగ్యం ఖర్చులు పెనుభారమయ్యాయి. తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించక దేశ రైతాంగం అల్లాడుతున్నారు. రోడ్లపైకి కుటుంబాలతో వచ్చి అన్నదాతలు దీర్ఘకాలంగా పోరాడుతున్నారు. జి.ఎస్.టి. భారం వల్ల చిన్న, మధ్యతరహా పరిశ్రమలు లక్షల సంఖ్యలో మూతపడుతున్నాయి. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సి.ఎమ్.ఐ.ఇ.) నివేదిక ఉపాధి సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. సాఫ్ట్‌వేర్ రంగంలోను ఉపాధి పరిస్థితి క్లిష్టతరంగా మారింది. పలు కంపెనీలు ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఉద్యోగుల వేతనాలను నియంత్రిస్తున్నాయి. ముఖ్యమైన ఇటువంటి సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాల్సి ఉంది. అందువల్ల అభివృద్ధికి తీవ్రఅవరోధం లేదా అసలు కారణం స్పష్టమైన ఆర్థిక విధానాల నమూనా కొరవడటమే కాని, ఎన్నికలు ఎంతమాత్రం కాదు. ఇక రెండవ వాదన జమిలి ఎన్నికల ప్రభుత్వ ఖర్చు



తగ్గిపోతుందని. ఈ వాదనను సరిగ్గా విశ్లేషిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. 2023-24 సంవత్సరానికి ఎన్నికల కోసం కేంద్రం కేటాయించింది కేవలం రూ. 466 కోట్లుమాత్రమే. పైగా అది ఎన్నికల సంవత్సరం కాబట్టి. అదే 2022-23 సంవత్సరానికి కేటాయించినది రూ. 320కోట్లు మాత్రమే. రాష్ట్రాలు కూడా ఎన్నికల ఖర్చును భరిస్తాయి. అసలు దేశంలోని శతకోటీశ్వరులు, సంపన్నులపై 0.01 శాతంఅదనంగా పన్ను విధిస్తే ఎన్నికల ఖర్చుతోపాటు ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం సమకూరుతుంది. నేటికీ కోట్లాదిమంది పేదలున్న దేశంలో ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వం చేసే ఖర్చువల్ల ప్రజలకు అనేక రూపాల్లో మేలు చేకూరుతుంది. జమిలి ఎన్నికల వల్ల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి పెద్ద సంఖ్యలో ఇ.వి.ఎమ్.లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. లక్షలాదిమంది ఎన్నికల సిబ్బందిని, రక్షణ సిబ్బందిని కేటాయించాలి. వారి శిక్షణకోసం కూడా ఖర్చు పెట్టాలి. అందువల్ల ఖర్చు విషయంలో ప్రభుత్వం చేస్తున్న వాదనలు వాస్తవ విరుద్ధంగా ఉన్నాయి. ఎన్నికలు తరచూ జరగటం వల్ల ఇప్పటి వరకు విధానపర నిర్ణయాలు చేయటంలో ఏనాడూ ఆటంకమేర్పడలేదు. ప్రజల ప్రయోజనాలకు, వారి స్వేచ్ఛకు జమిలి ఎన్నికలు విఘాతమే. ప్రభుత్వాల దూకుడుకు, ప్రజావ్యతిరేక నిర్ణయాలకు కళ్లెం వేసేది ప్రజలు మాత్రమే. మధ్యమధ్యలో జరిగే ఎన్నికల వల్ల అధికారంలో ఉన్న వారికి చెక్‌పెట్టి నియంత్రించేది ప్రజలే. మొత్తం అన్ని ఎన్నికలు ఒకేసారి జరిగితే ప్రజలు తమ స్వేచ్ఛను కోల్పోవటమే. పైగా బడా కార్పొరేట్ వర్గాల దోపిడీకి ఐదేళ్లపాటు స్వేచ్ఛనివ్వటమే. సామాన్యులకు మాత్రం ఇక్కట్లు తప్పవు. జమిలి ఎన్నికల వల్ల పలు సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశముంది. పార్లమెంట్ లేదా అసెంబ్లీకి ఎన్నికైన ప్రజాప్రతినిధి వెంటనే మరణిస్తే ఏమి చేస్తారు? అధికార పార్టీ మధ్యలో మెజారిటీ కోల్పోయి ప్రభుత్వం కూలిపోతే ప్రత్యామ్నాయమేమిటి? అటువంటి ప్రత్యామ్నాయం ప్రజాస్వామ్యయుతమవుతుందా? రాజ్యాంగబద్ధమవుతుందా? 2026, 2027లో జరగాల్సిన కొన్ని రాష్ట్రాల అసెంబ్లీల భవితవ్యం ఏమిటి? మనదేశ ప్రజాస్వామ్య పటిష్టతకు అవసరమైన పరిష్కారాలను అన్ని రాజకీయ పార్టీలు కలసికట్టుగా ఆలోచించి అందుకు తగిన కార్యాచరణ రూపొందించి దానికి చట్టబద్ధత కల్పించాలి. ఎన్నికల సంస్కరణలను తక్షణమే చేపట్టి దామాషా ఎన్నికలపద్ధతిని ప్రవేశపెట్టాలి. పార్టీల మ్యానిఫెస్టోలను, వారి విధానాలను సమగ్రంగా విశ్లేషించుకుని రాజకీయ పార్టీలకు ప్రజలు ఓటు వేయటం న్యాయసమ్మతమైన, ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య ప్రక్రియ. ప్రస్తుత పద్ధతిలో రాజకీయ పార్టీలకు లభించిన ఓట్లశాతం, ఆయా పార్టీలు గెలిచిన సీట్లకు ఉన్న తేడా అసంబద్ధంగా ఉంటోంది. ఎన్నో సందర్భాల్లో ఇది రుజువైంది. అనేక దేశాల్లో దామాషా ఎన్నికల విధానం అమలవుతోంది. పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని తక్షణమే మార్చాలి. 10వ షెడ్యూల్‌ను సవరించి 1985లో ఫిరాయింపుల చట్టాన్ని చేశారు. దాదాపు ప్రధాన రాజకీయ పార్టీలన్నీ అవకాశవాదంగా మారిపోయాయి. ఎలాగో పార్టీ టికెట్ దక్కించుకుని ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలోకి అకస్మాత్తుగా జొరబడటం, కనీస విలువలను పాటించకపోవటం నేటి రాజకీయ వ్యవస్థలోనున్న పెద్ద బలహీనత. పార్టీ కోసం దశాబ్దాలుగా కష్టపడి త్యాగాలు చేసిన సొంతపార్టీ వారిని విస్మరించటం, నిర్లక్ష్యం చేయటం క్షమించరానిది. ఫిరాయింపుల ఫలితంగా ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలే పలు రాష్ట్రాలలో మారిపోయాయి. దీనికి చట్ట సవరణల ద్వారా అడ్డుకట్ట వేయాలి. పార్లమెంట్, రాష్ట్రాల అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు కచ్చితమైన షెడ్యూలు విడుదల చేయాలి. చట్టసభల సమావేశాలు తక్కువ రోజులు జరుగుతున్నాయి. కనీసం 100 రోజులుజరగాలి. 17వ లోక్‌సభ సమావేశాలు చరిత్రలో లేని విధంగా అతి తక్కువ రోజులు జరిగాయి. పార్లమెంట్ స్టాండింగ్, సెలెక్ట్ కమిటీలకు ప్రాధాన్యత లేకుండా పోయింది. అత్యంత ముఖ్యమైన బిల్లులపై అర్థవంతమైన చర్చలు జరగటంలేదు. దీన్ని అధిగమించాలి. చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యం అత్యంత తక్కువగా ఉంది. మహిళా రిజర్వేషన్ చట్టరూపం దాల్చింది. నేటికీ అమల్లోకి రాలేదు. అన్ని రాజకీయ పార్టీలు చట్టసభల్లోను, తమ పార్టీలకు సంబంధించిన వేర్వేరు కమిటీల్లోను మహిళలకు సరైన అవకాశాలను కల్పించాలి. అప్పుడే మన ప్రజాస్వామ్య వ్యవస్థ పురోగమిస్తుంది. ఈనేపథ్యంలో జమిలి ఎన్నికల ప్రక్రియను అమలు చేసే ఆలోచనను విరమించి ప్రజాస్వామ్య పటిష్టతకు, పరిరక్షణకు అవసరమైన అన్ని మార్పులను మన రాజకీయ వ్యవస్థ చేపట్టాలి. అధికార బి.జె.పి. దీనికి ముందుగా చొరవ చూపాలి. ●



దిగజారడం ప్రారంభించనేకూడదు. ఒక్కసారి దిగజారితే ఇక దానికంతే ఉండదు.

హెచ్.లాంగ్‌ఫెలో



జీవితానికి అర్థం తెలుసుకుంటే మానసిక అశాంతి ఉండదు. కాంతి ప్రవేశిస్తే చీకటి నశించినట్లే.

మార్షల్

# స్థిరమైన విద్యుత్ భవిష్యత్తుకు గ్రీన్ హైడ్రోజనే కీలకం

డా.సునీల్ కుమార్ పోతన

గ్రీన్ హైడ్రోజన్ అనేది పునరుత్పాదక విద్యుత్‌ను ఉపయోగించి నీటి విద్యుద్విశ్లేషణ ద్వారా ఉత్పత్తి చేయబడిన హైడ్రోజన్. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సహజ వాయువు నుండి సృష్టించిన హైడ్రోజన్ ఉత్పత్తి విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి భారతదేశం కట్టుబడి ఉంది. ఆగస్టు 2024 నాటికి భారతదేశం ఇప్పటికే 152 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్‌ని వ్యవస్థాపించింది. భారతదేశం 2030నాటికి ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనికి 100 బిలియన్ల డాలర్ల పెట్టుబడి అవసరం. ఈ ప్రయత్నంలో ఆరులక్షల ఉద్యోగాలను సృష్టించడం, రూ. 8లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షిస్తుంది. 2023లో నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌ను ప్రారంభించింది. 2070 నాటికి శూన్య కర్బన ఉద్గారాలను సాధించే దిశగా లక్ష్యాన్ని ఏర్పాటుచేసుకుంది. గ్రీన్ హైడ్రోజన్ రంగంలో పరిశ్రమ వృద్ధిని ప్రేరేపిస్తుంది. మిషన్ ఇన్నోవేషన్‌ను నడిపిస్తుంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. భారతదేశం నాలుగు జనవరి 2023న నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌ను ప్రారంభించింది. మిషన్ భారతదేశంలో గ్రీన్‌హైడ్రోజన్ పర్యావరణ వ్యవస్థను స్థాపించడం లక్ష్యంగా పెట్టుకుంది. డిమాండ్, సప్లయ్‌ను ఏకీకృతం చేయడం, విన్యూత, సరసమైన పరిష్కారాల కోసం ఎనేబుల్ పాలసీ, రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్‌లను రూపొందించింది. 'నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్' ద్వారా గ్రీన్‌హైడ్రోజన్ రంగంలో పరిశోధన, అభివృద్ధిపై భారతదేశం గణనీయమైన ప్రాధాన్యతనిచ్చింది. పునరుత్పాదక ఇంధన వనరుల నుండి తీసుకోబడిన గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి నిల్వ, వినియోగాన్ని అభివృద్ధి చేయడంలో పరిశోధన, అభివృద్ధి కీలక పాత్ర పోషిస్తుంది. దేశంలో బలమైన గ్రీన్ హైడ్రోజన్ పర్యావరణ వ్యవస్థను స్థాపించడానికి సాంకేతిక అభివృద్ధిని ప్రోత్సహించడం ఈ మిషన్ లక్ష్యం. కేంద్రీకృత గ్రీన్‌హైడ్రోజన్ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. గ్రీన్ హైడ్రోజన్ సహకారం, ఆవిష్కరణ, విజ్ఞానభాగస్వామ్యాన్ని పెంపొందించడం, దానిని స్వచ్ఛమైన, స్థిరమైన విద్యుత్ వనరుగా స్వీకరించడాన్ని ప్రోత్సహించడం లక్ష్యంతో 2024 సెప్టెంబరు 11 నుంచి 13వరకు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో గ్రీన్ హైడ్రోజన్ 2024పై అంతర్జాతీయ సమావేశం నిర్వహించింది. మూడు రోజుల మెగా ఈవెంట్‌లో ప్లీనరీ చర్చలు, నిపుణుల ప్యానెల్ చర్చలు, గ్రీన్ హైడ్రోజన్ పర్యావరణ వ్యవస్థను స్థాపించడం, గ్రీన్ హైడ్రోజన్ ద్వారా డీకార్బనైజేషన్ కోసం ప్రపంచ లక్ష్యాలను చేరుకోవడానికి ఒక విధానాన్ని ఉత్ప్రేరకపరిచే సాంకేతిక చర్చలు జరిగాయి. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో భారతదేశం గణనీయమైన పురోగతినిసాధిస్తోంది. పైలట్ ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయి. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ భాగస్వామిగా ఉంది. భారత ప్రభుత్వం 412,000 మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యం, మూడు గిగావాట్ల ఎలక్ట్రోలైజర్ తయారీ సామర్థ్యం సాధించాలనే లక్ష్యంతో వివిధ ప్రాజెక్టులకు అనుమతులు ఇస్తోంది. భారతదేశ ఆర్థికవ్యవస్థ వృద్ధి చెందుతుంది. 2030 నాటికి విద్యుత్ డిమాండ్ 35 శాతం పెరుగుతుందని అంచనా. దేశం అభివృద్ధి చెందుతున్నందున రవాణా, సిమెంట్, ఉక్కువంటి రంగాల్లో అధిక అవసరాలు ఉంటాయి. ఇదొక సవాలు. స్థిరమైన విద్యుత్ భవిష్యత్తుకు మారడానికి గ్రీన్ హైడ్రోజన్ కీలకం. ●

# ప్రజావాక్కు



## గుర్తింపు ఇవ్వాలి

సింగరేణి సంస్థలో పారిశ్రామిక సంబంధాలు, కార్మికుల అశాంతిని దూరం చేసేందుకు మొట్టమొదటి సారిగా 1998 గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలు నిర్వహించింది. అప్పటి నుంచి నేటివరకు ఆరుసార్లు ఎన్నికలు జరిగాయి. మూడుసార్లు ఎఐటీయూసి,ఒకసారి ఐఎన్టీయుసి, రెండు సార్లు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గెలిచింది. ఏడవసారి గత సంవత్సరం డిసెంబర్ 27న జరిగిన ఎన్నికల్లో ఏఐటీయూసి మెజారిటీ ఓట్లతో, ఐఎన్టీయుసి ఆరు డివిజన్లలో గెలిచింది. కానీ గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఎనిమిది నెలల గడిచినను అటు కేంద్రకార్మిక శాఖ,సింగరేణి యాజమాన్యం తర్జనభర్జనలు చేస్తూ కాలయాపన చేశారు. చిట్టచివరకు మొన్న గుర్తింపు పత్రాలను కేంద్ర కార్మికశాఖ అధికారుల సమక్షంలో ఇచ్చారు.

-ఎ.వేణు మాధవ్, హైదరాబాద్

## గ్రామాలను అభివృద్ధి చేయాలి

అనంతపురం జిల్లాలోని ఉరవకొండ అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఇక్కడ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉన్నది. ఇక్కడ ఉన్న అరబిక్ హైస్కూల్ ప్రాంగణం పూర్తిగా అపరిశుభ్రంగా తయారైంది. ఈ పరిసర ప్రాంతమంతా కుక్కలు, పందుల ఆవాస కేంద్రంగా మారింది. దశబ్దం గడుసుతన్నా ఉరవకొండ అభివృద్ధి మాత్రం శూన్యం. ఈ ప్రాంత శాసనసభ్యుడు ఇక్కడ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. ఊరిని పరిశుభ్రంగా మార్చాలి. పర్యాటకంగా కూడా ఈ ప్రాంతాన్నిఅభివృద్ధి చేయాలి. ఈ ఊరికి పలు ప్రాంతాల నుంచి విరివిగా బస్సులను నడపాలి.

-సాగర్, ఉరవకొండ

## విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు సరఫరా చేయాలి

తెలంగాణ రాష్ట్రంలోనిఎస్సీ,ఎస్టీ బిసి మైనారిటీ వికలాంగుల సంక్షేమ శాఖ బాలికల గురుకులాల, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు గురుకులాలలో, హాస్టల్లో తినడానికి నాణ్యమైన ప్లేట్లు, గ్లాసులు సరఫరా చేయాలి. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మధ్యాహ్నం భోజనంచేయడానికి గాను ప్రభుత్వం ప్రతి విద్యార్థికి, టీచింగ్ స్టాఫ్ అందరికీ ప్లేట్‌లు, గ్లాసులు సరఫరా చేయాలి. స్వచ్ఛంద సంస్థల సహకారం కూడా తీసువాలి.

-ఆర్. రవీందర్, జనగాం

## ఆసరాగా ఆయుష్మాన్ భారత్

డెబ్బైయేళ్ల ఆ పైబడిన వృద్ధుల ఆరోగ్య సంక్షేమానికి పెద్దపీట వేస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆదాయంతో నిమిత్తం లేకుండా వృద్ధులందరికి ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్యయోజన కింద రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య బీమాకు కేంద్ర కేబినెట్ అంగీకారం తెలిపింది. అర్హులైన లబ్ధిదారులకు త్వరలో కొత్త కార్డులు మంజూరు చేసారు. వృద్ధులు ప్రైవేట్ ఆరోగ్య బీమా పాలసీలు, ఈఎస్ఐ పథకంలో ఉన్నా ఈ పథకంవర్తిస్తుంది. వృద్ధులకు రక్తపోటు, మధుమేహం, కీళ్ల నొప్పులు, మతిమరుపు సమస్యలు సాధారణం.ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్సకు దూరంగా ఉంటున్న ఎందరో వృద్ధులకు ఈ పథకం అండగా నిలవనుంది. ఈ పథకం ప్రభుత్వ రంగంలో అమలవుతున్న అతిపెద్ద ఆరోగ్యబీమా పథకమని కేంద్రం తెలిపింది. ఈ పథకం అమలులో జాప్యం తగదు.

-సి. చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

## శాపంగా మారిన హైడ్రా

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం హైడ్రాపేరుతో పేదల ఇండ్లు కూల్చడం అన్యాయం. వారు రూపాయి రూపాయి పోగు చేసుకున్న డబ్బుతో ఇల్లు నిర్మించుకుంటే, మరికొందరు అప్పులు చేసి ఇల్లు నిర్మించుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చడం సరైన నిర్ణయం కాదు. ఇండ్లు కూల్చి వారికి పునరావాసం కల్పించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. బడాబాబులకు నోటీసులు ఇస్తున్నారు. పేదలవి మాత్రం నోటీసులు ఇవ్వకుండా కూల్చుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఇండ్లు కోల్పోయిన వారిని ఆదుకోవాలి. ఏ ప్రభుత్వమైన పేదల సంక్షేమానికి కృషి చేయాలి.

-ఎం. సురేష్, నాగర్‌కర్నూల్‌జిల్లా

## బదలీలపై షరతులు తగవు

ఎపి రాష్ట్రంలో సచివాలయం, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని కార్యదర్శులుతమజిల్లాలో తమ అభ్యర్థన బదలీలను సమర్పించడానికి అనుమతించబడ్డాయి. అయితే చాలా జిల్లాల్లో వాయిదా వేయబడినట్లుగా కాకుండా తక్షణ సహాయ ఏర్పాట్లు అవసరం. అయితే అలాంటి సిబ్బందిలో చాలా మంది తమ స్థానిక జిల్లాలకు దూరంగా తమ ఎంపిక చేసిన ప్రదేశాలలో ప్రాధాన్యతాక్రమంలో బదలీల కోసం ప్రత్యేక కారణాలతో ఒంటరిగా ఉంటున్నారు. కాబట్టి అంతర్‌జిల్లా బదలీలను కూడా అనుమతిం నట్లయితే అది వారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

-టి. యోగి, నల్గొండ జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# మన రైతుకు 'ప్రపంచ గిరాకీ' పెంచాలి..



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

ప్రపంచ వాణిజ్యసంస్థ ఆశయాలలో ముఖ్యమైనవి విదేశీ వాణిజ్యం ద్వారా ప్రపంచ దేశాల ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం ఉద్యోగ కల్పనచేయడం ప్రజల ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా అమ్ముకునేటట్లు లాభాలను ఆర్జించేటట్లు దిశానిర్దేశం చేయడం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో మన పాలకులు ప్రపంచ దేశాల ఆకలి తీర్చుతున్న భారత రైతుల ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్లో అమ్మి లాభాలు పొందే విధంగా కార్యాచరణ చేపట్టాలి. మన ప్రధానమంత్రి ప్రపంచం వసుధైక కుటుంబంగాభావించాలని ఆకలి రహిత ప్రపంచంగా ఆహార ధాన్యాలు సరఫరా చేసుకోవాలని ప్రకటించారు. ప్రస్తుతం మన రైతులు ప్రధానమంత్రి మాటను నిలపెట్టుకుంటున్నారు. మన రైతులు 150 దేశాలకు బియ్యం ఎగుమతి చేస్తూ 50 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమలకు కూడా ఆర్డర్లు అందుకున్నారు. బియ్యం ఎగుమతుల శాతం 109కి పెరిగింది. 2013-14లో 292 కోట్ల డాలర్లు విలువ చేసే బియ్యం ఎగుమతుల నుంచి 2021-22 నాటికి 611కోట్ల డాలర్లు విలువ చేసే బియ్యం ఎగుమతి చేశాం. గోధుమలు ఎగుమతుల విలువ 2020-21లో 567 మిలియన్ డాలర్ల నుంచి 2021-22 నాటికి 2.2 బిలియన్ డాలర్లకు పెరిగింది. 2020-21లో వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల విలువ 210093.40 కోట్లు కాగా దిగుమతుల విలువ 141448.05 కోట్లుగా ఉన్నది. ఎగుమతులు దిగుమతుల నిష్పత్తి 1:0.67గా ఉంది. దిగుమతుల నిష్పత్తి 0.67గా ఉన్నదంటే మనం ఎక్కువగా నూనెగింజలు వంటనూనెలు పప్పులు మొదలైనవి మనదేశంలో ఉత్పత్తులను పెంచుకోలేకపోవడం వలన జరిగింది. దీనిని గమనించి ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపడితే పప్పులు, నూనెగింజలు తదితర వాటిని మన రైతులు ఉత్పత్తి చేసుకోగలరు. వారికి కావాల్సిందల్లా పెట్టుబడి సహాయం, మార్కెటింగ్ సౌకర్యాల కల్పన మాత్రమే. 2021-22లో బియ్యం ఎగుమతుల విలువ 9.65 బిలియన్ డాలర్లు. ఇది 2020-21కన్నా 9.25 శాతం ఎక్కువ. అదే విధంగా గోధుమల ఎగుమతుల విలువ 2020-21లో 567 మిలియన్ డాలర్ల నుంచి 2021-22లో 2.2 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఈవిధంగా వరి గోధుమకాకుండా ఎగుమతుల కోసం 50 రకాల ఉత్పత్తులను మ్యాట్రిక్స్ రూపొందించాం. దీనివలన మన రైతులు రకరకాల వ్యవసాయ ఉత్పత్తులను చేసి ఎగుమతులు చేసుకోగలరు. ప్రపంచంలో



మనదేశానికి ఉన్నది కేవలం 2.4శాతం భూభాగం, నాలుగు శాతం నీటి వనరులు మాత్రమే. 1/3 సాగుభూమికి మాత్రమే నీటిపారుదల ఉన్నది. 89శాతం వ్యవసాయం భూగర్భ జలాలపై ఆధారపడి ఉన్నది కేవలం ఆరు శాతం మాత్రమే. వర్షపు నీటి నిల్వ చేసుకోగలుగుతున్నాం. 30శాతం నదీ జలాలు సముద్రం పాలవుతున్నాయి. అయినప్పటికీ నేడు 1/4 వంతు ప్రపంచ జనాభాకు మన రైతులు ఆహారాన్ని అందించగలిగే స్థితిలో ఉన్నారు. చిరుధాన్యాలు,పాలు,జూట్ ఉత్పత్తులలో ప్రపంచంలో ప్రథమ స్థానంలోనూ వరి, గోధుమ చక్కెర, పత్తి వేరుశనగ ఉత్పత్తులలో ద్వితీయ స్థానంలో మనదేశం ఉన్నది. 1950-51లో 50 మిలియన్ టన్నులు మాత్రమే వ్యవసాయ ఉత్పత్తులు ఉండగా నేడు 316.06 మిలియన్ టన్నులకు ఉత్పత్తులు చేరినాయి. 1950లో మన దేశజనాభా 35కోట్లు కాగా నేడు140 కోట్లకు పెరిగింది. ఆనాడు అనగా ఓడల నుంచి ఆహార ధాన్యాలు వస్తేనే ఇక్కడ మనకు వంట చేసుకునే వాళ్లు. నేడు విదేశాలకు మన ఆహార ధాన్యాలు ఓడల నిండా ఎగుమతి చేసి ప్రపంచంలో సుమారు 150 దేశాలకు కడుపునిండా మన రైతు అన్నం పెట్టగలుగుతున్నాడు. అన్నదాతను ఆదుకుంటే దేశ పురోగతి అధికమవుతుంది. జీవన సౌదర్యం ఆహారం సంపూర్ణంతోనే ఉంటుంది. అలాంటి సుఖసంతోషాలు అందించే రైతు అప్పుల బాధతో ప్రకృతి వైపరీత్యాలతో పండించిన పంటకు మద్దతు ధర లేక అల్లాడిపోకుండా చూడడం ప్రభుత్వాల బాధ్యత. పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వాలు సమకూర్చి వనరులకు సమానంగా రైతులకు కూడా ఇచ్చినప్పుడే దేశం ప్రపంచానికి అన్నం పెట్టేస్థాయిలో ఉంటుంది. ఆహారోత్పత్తులను గణనీయంగా పెంచేవే సబ్సిడీలు, రుణమాఫీ, వ్యవసాయ శాస్త్ర సాంకేతిక అభివృద్ధి నీటిపారుదల సౌకర్యాలు కల్పన దేశ ఆర్థికఅభివృద్ధికి సోపానాలు. 2021-22లో 50.21 బిలియన్ డాలర్ల విలువగల వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతి చేశాం. కరోనా మహమ్మారి ఉన్నప్పటికీ ఎగుమతుల పెరుగుదల 20శాతంగా ఉంది. చైనా లాంటి దేశాలు వివిధ దేశాల్లోపెట్టుబడులు పెట్టి లాభాలు పొంది వారి ఆర్థిక అభివృద్ధి సాధించుకున్నారు. మన పాలకులు మాత్రం మేము వ్యాపారంచేసే వాళ్లుకాదంటారు. మనం కూడా ప్రపంచ వాణిజ్య సంస్థ ద్వారా మన ఆహార ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా అమ్ముకోగలిగితే దేశం రైతులు కూడా బాగుపడతారు. ప్రపంచ రాజకీయాలను శాసించేది ప్రపంచ వాణిజ్యమే. అలాంటి విదేశీ వాణిజ్యాన్నిమన పాలకులు రూపొందించి వ్యవసాయ ఉత్పత్తులను విదేశీ మార్కెట్లలో అమ్ముకునే విధంగా రైతుల ఆదాయం పెరిగే విధంగా ప్రపంచ వాణిజ్య సంస్థ నొప్పించి కష్టపడి పండించిన పంటను ప్రపంచ దేశాలలో ముందు ఉండే విధంగా రైతులకు అవకాశాలు కల్పించాలి. కానీ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించకూడదు. ఆహార భద్రత మనదేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలలో కూడా కాపాడే బాధ్యత ప్రధానమంత్రి భావించినట్లుగా ప్రపంచమంతా ఒకే కుటుంబంగా వసుధైక కుటుంబంగా ప్రపంచ శాంతి కోసం మనం ముందుండి ఆహార ధాన్యాల ఉత్పత్తిలో అగ్రగామిగా ఉండాలి. ●

# విద్వేషాలను రెచ్చగొడుతున్న కాంగ్రెస్

## మహారాష్ట్రలో ప్రధాని మోడీ






**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** హర్యానా ఎన్నికల జోష్‌తో రానున్న జార్ఖండ్‌మహారాష్ట్ర ఎన్నికల్లోకూడా కాంగ్రెస్ పార్టీకి గట్టిగుణపాఠం చెప్పాలని బిజెపి నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా ప్రధాని మోడీ ఇప్పటినుంచే కాంగ్రెస్‌పై విమర్శనాస్త్రాలు సంధించడం షురూచేసారు. అత్యంత బాధ్యతా రాహిత్యమైన పార్టీ అని విద్వేషాలను ప్రచారం చేసే పార్టీగాను ఆరోపించారు. ముస్లింలలో భయాందోళనలను రెచ్చగొడుతున్నదని దీని ద్వారా మైనార్టీ వర్గాల ఓట్లను రాబట్టుకోవాలని కుట్రలుచేస్తోందని అన్నారు. బిజెపి హర్యానా ఎన్నికల్లో గెలిచిందని మహారాష్ట్రలో కూడా అంతకుమించిన విజయం సాధిస్తామని ప్రధాని పేర్కొన్నారు. మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారాన్ని బుధవారంనుంచే షురూచేసిన మోడీ హిందీ హార్ట్‌లాండ్ రాష్ట్రంలో బిజెపి హ్యాట్రిక్ విజయం సాధించిందని, దేశ ప్రజల ధోరణిని బట్టే పార్టీ ముందుకువెళుతుందన్నారు. ఎన్నికలకు వస్తున్న మహారాష్ట్రలో భారీ ప్రాజెక్టులను మోడీ ప్రారంభించారు. మహారాష్ట్రలో బిజెపి అజిత్‌పవార్ ఎన్సీపీ, షిండేశివసేనతో పొత్తులు నడుపుతున్న సంగతి తెలిసిందే. ఈసందర్భంగా నే ప్రధాని తన ఎన్నికల ప్రచారంలోభాగంగా కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. విద్వేష రాజకీయాలు నడుపుతున్నదని దేశాన్ని విచ్ఛిన్నంచేసే కుట్రలు చేస్తోందని ప్రధాని మండిపడ్డారు.

మనం మొత్తం ఈ దుస్థితినుంచి ప్రమాదంనుంచి అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

మహారాష్ట్ర ప్రజలు మరోసారి సమైక్యంగా నిలిచి బిజెపికే ఓటువేస్తారని, మహాయుతి ప్రభుత్వాన్ని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ ఏడాదిలోనే మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాలు ఎన్నికలకు వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ హర్యానా ఎన్నికల్లో అధ్వాన్నమైన పనితీరుచూపించడంతో శివసేన థాకరే ఛీఫ్ ఉద్ధవ్‌థాకరేనుంచి తీవ్ర స్థాయి విమర్శలు ఎదుర్కొంది. మహారాష్ట్ర ఎన్నికలకోసం థాకరే శివసేన అటు శరద్‌పవార్ ఎన్సీపీ, కాంగ్రెస్‌లతో చర్చలుజరపాల్సిన తరుణంలో థాకరే వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి.

హర్యానా, జమ్ముకాశ్మీర్ ఎన్నికల ఫలితాలు ఈ చర్చల్లో మొత్తంప్రభావితం చేయవచ్చని అంచనా. దీనికితగినట్లుగానే ప్రధానమంత్రి కూడా ఇప్పటినుంచే విమర్శలు షురూచేసారు. దళితుల్లో అవాస్తవాలను ప్రచారంచేస్తున్నారని దుయ్యబట్టారు. దళితులనుంచి రిజర్వేషన్లు లాక్కొని వారిఓటుబ్యాంకుకు పంపిణీచేసేందుకు నిర్ణయించారన్నారు. కాంగ్రెస్ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు పరుగులుపెడుతోం దని, దళితుల్లో అవాస్తవాలనుప్రచారంచేస్తోందని అన్నారు. ఈపరిస్థితులను ముందుగా గమనించే హర్యానా దళితులు బిజెపికే మద్దతుపలికారన్నారు. గత సార్వత్రిక ఎన్నికలనుంచీ కూడా ప్రధానిమోడీ కాంగ్రెస్‌పార్టీని దళితుల రిజర్వేషన్లపరంగా విమర్శలు సంధిస్తూనే వచ్చారు. ఇపుడు మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలకు కూడా ఇదే అస్త్రంప్రయోగిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో రిజర్వేషన్లపరిమితిని బలహీనవర్గాలకు దళితులు వంటి వారికి పెంచాలని నిర్ణయించిందని, సుప్రీంకోర్టు 50శాతం పరిమితిని కూడా అధిగమిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ హామీపైనే బిజెపి విమర్శలు ఎక్కుపెట్టింది. ఈ హామీ ముస్లిమ్ లీగ్ ఇంప్రింట్‌గా ఆ వర్గాలకు న్యాయంచేసేందుకేనని అన్నారు. అలాగే హర్యానా ఎన్నికల్లో రైతులను కూడా భయాందోళనలకు గురిచేసిందని, పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఇతర రాష్ట్రాలనుంచి కూడా రైతులనుచేరదీసి కేంద్ర వ్యవసాయ చట్టాలపై ఆందోళనలకు రెచ్చగొట్టిందని, ఎంఎస్‌పికి చట్టబద్ధత ఇస్తామనిప్రకటించినా ప్రభుత్వంపై అవాస్తవాలు చెప్పిందన్నారు. ఇపుడు హర్యానారైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని, 24 పంటలకు కనీస మద్దతుధరలు ప్రకటించామని గుర్తుచేసారు. కాంగ్రెస్ పార్టీతో పాటుద ఆని అర్బన్ నక్సల్ మిత్రుల విషపూరిత వలలో పడొద్దంటూ మోడీ తన ప్రచారంలో పదే పదే విజ్ఞప్తిచేయడంచూస్తే ఎన్నికలకు ఓటర్లను సమాయత్తంచేస్తున్నట్లేనని పించింది.



# ఇజ్రాయెల్ అమ్ములపొదిలో మరో అధునాతన అస్త్రం

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** యుద్ధ రంగంలో శత్రుదేశాలను దెబ్బతీసేందుకు ఎప్పటికప్పుడు కొత్త అస్త్రాలు వాడుతున్న ఇజ్రాయిల్ తాజాగా మరో అధునాతన ఆయుధాన్ని రూపొందించింది. డ్రోన్లు, క్షిపణులను కాంతి వేగంతో కూల్చివేయగల సామర్థ్యం కలిగిన ఈ ఆయుధం పేరు లైట్ భీం లేజర్ ఇంటర్ సెప్షన్ సిస్టం. చూసేందుకు బడా ఫంక్షన్లలో ఆకాశంలో భారీ కాంతితో కనిపించే లైట్ల మాదిరిగా వుండే లైట్ భీం లేజర్ ఇంటర్ సెప్షన్ సిస్టం తమ దేశంపై దూసుకువచ్చే డ్రోన్లతో పాటు క్షిపణులను క్షణాల వ్యవధిలో దారి మళ్లించి జనావాసాలకు దూరంగా గల ప్రాంతాలలో కూల్చి వేస్తోంది. వాస్తవానికి ఈ ఆయుధం 2025 చివరి నాటికి అందు బాటులోకి రావాల్సి వున్నా పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తలు, హమాస్, హిజ్‌బుల్లా, హౌతి ఉగ్రవాద సంస్థల దాడుల నేపథ్యంలో ఈ ఏడాది ఆగస్టు నెలలోనే ఈ కొత్త ఆయుధాన్ని ఇజ్రాయిల్ అందుబాటులోకి తెచ్చినట్లుగా తెలుస్తోంది. ఇజ్రాయిల్‌పై ఇరాన్ రెండు నెలల క్రితం వాడినడ్రోన్లను, తాజాగా ప్రయోగించిన క్షిపణులను ఇజ్రాయిల్ ఇదే ఆయుధంతో కూల్చినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ ఆయుధాన్ని మరికొన్ని రోజుల్లో అమెరికాలోని వాషింగ్‌టన్ డిసిలో ప్రదర్శించేందుకు దీనిని అభివృద్ధి చేసిన ఇజ్రాయిల్‌కు చెందిన రఫేల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టం సన్నాహాలు చేయసాగింది.

పశ్చిమాసియా దేశమైన ఇజ్రాయిల్‌కు పొరుగు దేశాలతో నిత్యం గొడవలుండడం తెలిసిందే. పొరుగునే వుండే ఏ దేశంతోనూ ఇజ్రాయిల్‌కు సఖ్యత లేక పోవడం విదితమే. ఈ క్రమంలోనే ఇజ్రా యిల్‌పై ఉగ్రవాదసంస్థలతో పాటు నేరుగా సరిహద్దులు లేని ఇరాన్ కూడా తొలిసారిగా క్షిపణులను ప్రయోగించింది. ఇజ్రాయిల్‌పై ఇప్పటి వరకు హమాస్, హిజ్‌బుల్లా, హౌతి ఉగ్రవాద సంస్థలు డ్రోన్లతో పాటు క్షిపణులను వాడి దాడులు చేస్తుండగా దీనికి ప్రతీగా ఇజ్రాయిల్ వాటి స్థావరాలను లక్ష్యం చేసు కుని వైమానిక దాడులకు పాల్పడుతోంది. ఈ మూడు ఉగ్రవాద సంస్థల స్థావరాలు పాలస్తీనాలోని గాజా, లెబనాన్, యెమన్‌లలో వుండగా వాటిపై ఇజ్రాయిల్ వరుసగా దాడులకు పాల్పడుతుండడం పలు గల్ఫ్ దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. ఇదే సమయంలో ఇరాన్‌కు అతిథిగా వచ్చిన పలువురు నేతలను ఉగ్రవాదులుగా ముద్రవేస్తూ ఇజ్రాయిల్ రహస్య ఆపరేషన్ల ద్వారా అంతమొందిం చింది. దీంతో ఇరాన్ క్షిపణులతో ఇజ్రాయిల్‌పై దాడులకు దిగింది. ఈ క్షిపణుల వల్ల ఇజ్రాయిల్‌కు కొంతమేర ఆస్తి నష్టం జరిగినా ప్రాణ నష్టం జరగలేదని వార్తలు వచ్చాయి. ఇరాన్ ప్రయోగించిన క్షిప ణులను ఇజ్రాయిల్‌లోని ఐరం డోం రక్షించిందని అందరు అనుకున్నారు. కానీ వాస్తవానికి ఈ క్షిపణు లను విజయవంతంగా కూల్చివేసింది లైట్ భీం లేజర్ ఇంటర్ సెప్షన్ సిస్టంగా తాజాగా వెల్లడయ్యింది. శత్రు దేశాలను దెబ్బ తీసేందుకు ఇజ్రా యిల్ ఇప్పటికే యాంటి డ్రోన్ ట్యాంక్‌ను వాడుతుండగా దీనికి తోడుగా లైట్ భీం లేజర్ ఇంటర్ సెప్షన్ సిస్టం అందుబాటులోకి వచ్చింది. ఈ కొత్త ఆయుధ శక్తిసామర్థ్యాలను ఇజ్రాయిల్ రక్షణ విభాగం ఏడాదిక్రితమే పరీక్షించి అంతా సవ్యంగా వుందని నిర్ధారణకు వచ్చినట్లుగా తెలుస్తోంది.



## హరికేన్‌లో చిక్కుకున్న పరిశోధక విమానం

**ఫ్లోరిడా(యుఎస్), అక్టోబరు 9:** అమెరికాలోని ఫ్లోరిడా హరికేన్ మిల్టన్ ప్రభావంతో కునారిల్లుతోంది. అయితే నేషనల్ ఓ షియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ సంస్థకు చెందిన ఒక పరిశోధక విమానం ప్రమాదవశాత్తూ హరికేన్‌లోకి దూసుకువెళ్లింది. ఈ విడియోను ఎన్ఒఎఎ సోషల్‌మీడియాలో వైరల్‌చేసింది. హరికేన్ ప్రభావితప్రాంతంలో భారీ వర్షంకురుస్తుంటే అదే సమయంలో మిస్ పిగ్గీ లఖీద్ డబ్ల్యుపి 3డి ఓరియన్‌ఎయిర్‌క్రాఫ్ట్ ప్రమాదవశాత్తూ హకేన్‌లోకి దూసుకుపోయింది. ఈ ఘటన సమయంలో విమానంలో నలుగురు పరిశోధకులు ఉన్నట్లు ఎన్ఒఎఎ వెల్లడించింది. తుపాను ధాటికి విమానం తీవ్ర కుదుపులకు గురవడంతో వస్తువులన్నీ చెల్లాచెదురుగా పడిపోయాయి. పరిశోధకులు తీవ్రంగా శ్రమించి విమానాన్ని మరోవైపు తీసుకెళ్లడంతో సురక్షితంగా బయటపడ్డారు. ఈ విడియో ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఎయిర్‌క్రాఫ్ట్ ఆపరేషన్స్ సెంటర్‌పబ్లిక్ అఫైర్స్ స్పెషలిస్టుజోనాథన్ షానన్‌మాట్లాడుతూ మా నోవా డబ్ల్యుపి 3డి ఓరియన్ విమానం దాదాపు 50 ఏళ్లుగా తుపాన్లను తట్టుకుంటూ ప్రయాణిస్తోందన్నారు. కాగా హరికేన్ మిల్టన్‌ప్రభావంతో ఫ్లోరిడాలో గంటకు 290 కిలోమీటర్ల వేగంతోప్రచండ గాలులు వీస్తున్నాయి. దీనిని ఇప్పటికే కేటగిరి ఐదుగా ప్రకటించిన అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని పౌరులకు సూచించారు. తుపానుపై అధ్యక్షుడు జోబైడెన్ మాట్లాడుతూ వందేళ్లలో అమెరికాఎదుర్కొన్న అత్యంత ప్రమాదకర తుపాన్లలో ఇదీ ఒకటి కావచ్చని భావిస్తున్నామన్నారు.

## ఏకపక్షంగా ఐదుగురు ఎమ్మెల్యేలను నామినేట్ చేస్తే

# సుప్రీంకోర్టుకు వెళ్లక తప్పదు: ఒమర్ అబ్దుల్లా



**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** ఎన్నికలు ముగిసిన తర్వాత జమ్ముకాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్ కూటమి పగ్గాలుచేపడుతున్న తరుణంలో కాబోయే ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా కేంద్రం నామినేట్‌చేసే ఐదుగురు ఎమ్మెల్యేలపై ఫోకస్ పెంచారు. ఈ నామినేషన్లలో పక్షపాతం చోటుచేసుకుంటే అనవసరమైన రాజకీయ వివాదానికి బీజం వేసినవారవుతారని అటు కేంద్రాన్ని ఇటు లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను హెచ్చరించారు. జమ్ముకాశ్మీర్ పాలనా నిబంధనలప్రకారంచూస్తే లెఫ్టినెంట్ గవర్నర్‌కే ఐదుగురు ఎమ్మెల్యేలను నామినేట్‌చేసే అధికారాలున్నాయి. ప్రస్తుతం 90 మంది ఎమ్మెల్యేలున్నారు. ఈఐదుగురు నామినీలు బిజెపినుంచే వచ్చేవారయితే అసెంబ్లీ బలం మొత్తం 95కు పెరుగుతుంది. మెజార్టీ మార్కు 46 నుంచి 48కి పెరుగుతుంది.

ఈ ఐదుగురు ఎమ్మెల్యేలను నామినేట్ చేసినంత మాత్రాన ప్రభుత్వాన్ని మార్చలేరని, అందువల్ల ఈ నామినేషన్లతో ఉప యోగం ఏమిటని మీరు అనవసరంగా ఐదుగురు ఎమ్మెల్యేలను ప్రతిపక్షంలో కూర్చోడంకోసం నియమిస్తున్నారని అబ్దుల్లా ఎద్దేవాచేసారు. బిజెపి 29 మంది ఎమ్మెల్యేలను గెలుచుకోగా ఎన్సీ కాంగ్రెస్‌కూటమికి మెజార్టీ మార్కుకు ఒకే ఒక్క సీటు తేడాతో ఉంది. స్వతంత్ర అభ్యర్థులు ఇపుడు మాతో మాట్లాడుతున్నారని, వారుకూడా మాతో కలుస్తారని దీనితో మా ఆధిక్యం మరింత పెరుగుతుందని అబ్దుల్లా పేర్కొన్నారు. నామినేషన్లు చేసేందుకు ముందుకువెళితే మేం న్యాయ పోరాటం చేస్తామని, మేం మళ్లీ సుప్రీంకోర్టుకు వెళ్లాల్సి ఉంటుందని, నియామకాలపై అప్పీలు చేస్తామని హెచ్చరించారు. కేంద్రంతో జమ్ముకాశ్మీర్ సంబంధాలు మరింతగా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. ఇరువైపులా పరస్పర సహకారం ఈ కీలక సమయంలో అవసరమవుతుందని, నామినేషన్లు అంటూ జరిగితే పాలన మొదలయిన మొదటి రోజునుంచే వివాదాలుప్రారంభం అవుతాయని ఒమర్ స్పష్టంచేసారు. 370వ అధికరణం రద్దయినతర్వాత జరిగిన ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీలు కూటమిగా ఏర్పడి మొత్తం 90 స్థానాల్లో 49 స్థానాలు గెలిచాయి. అబ్దుల్లా అయితే బుద్గాం, గండేర్‌బాల్ రెండు స్థానాలనుంచి మెజార్టీతో గెలిచారు. 42 స్థానాలు నేషనల్ కాన్ఫరెన్స్, ఆరుస్థానాలు కాంగ్రెస్‌కు వచ్చాయి. అలయన్స్ 46 స్థానాల మెజార్టీ మార్కును దాటింది. బిజెపి 29 స్థానాలు గెలిచింది. 2014లో 25 స్థానాలనుంచి కొంతమేర మెరుగుపడింది. అయితే పాలనకు ఎంతమాత్రం ఈస్థానాలు సరిపోవు. సిపిఎం ఒక స్థానం పిడిపి మూడు స్థానాలు గెలిచింది. 2014లో 28 స్థానాలు గెలిస్తే ఇపుడు కేవలం మూడింటికే పరిమితం అయింది. సిపిఎం మహ్మద్ యూసుఫ్ తరిగామి కుల్గామ్‌లో ప్రముఖ వ్యక్తి. నేషనల్ కాన్ఫరెన్స్ మరోసారి జమ్ముకాశ్మీర్‌లో పాలనపగ్గాలు చేపడుతోంది. రాజకీయంగా సున్నిత వాతావరణం నెలకొన్న జమ్ముకాశ్మీర్‌లో ఇపుడు ఏ ప్రభుత్వం ఏర్పడినా సవాళ్లతో కూడుకునే ఉంటుంది. బిజెపి అభ్యర్థులను నామినేట్ చేయాలని భావించినా తమను సంప్రదించకుండా ఎలాంటి కార్యాచరణ చేపట్టినా స్థానిక నాయకత్వం నిర్మూలించేందుకు కుట్రలుచేస్తే టెన్షన్లు మళ్లీప్రారంభం అవుతాయని, ముందు ప్రభుత్వం ఏర్పాటుకానీయాలని, వారిని సలహాలు ఇచ్చేందుకు సహకరించాలని, ఆ ప్రాతిపదికన మాత్రమే ఎల్జీ నామినేట్ చేయాలని ఆయన కోరారు. నేషనల్ కాన్ఫ రెన్స్‌కు ఉపాధ్యక్షుడుకూడా అయిన ఒమర్ అబ్దుల్లా కేంద్రంతో మంచి సంబంధాలే కోరుకుంటున్నామని అయితే అందుకే కేంద్ర సహకారం కూడా అవసరమని అన్నారు. జమ్ముకాశ్మీర్‌ప్రాంతంలో ఎన్నో సంక్లిష్టమైన సమస్యలున్నాయని, కేంద్రంతో మంచిసంబంధాలనే కోరుకుంటున్నామని ఢిల్లీ నాయకత్వంతో వివాదాస్పదం కావడం జమ్ముకాశ్మీర్ నాయకత్వానికి ఎంతమాత్రం ఇష్టంలేదని అన్నారు.

# పుతిన్‌కు ట్రంప్ సీక్రెట్ ఫోన్‌కాల్స్ ఉత్తిదే: క్రెమ్లిన్



**వాషింగ్టన్, అక్టోబర్ 9:** అమెరికా అధ్యక్ష పదవి నుంచి దిగిపోయిన తర్వాత డొనాల్డ్ ట్రంప్ అత్యంత రహస్యంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో టచ్‌లో ఉన్నట్లు ఓ ప్రముఖ జర్నలిస్టు తన పుస్తకంలో వెల్లడించడం సంచనంగా మారింది ఈ కథనాలపై తాజాగా రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ స్పందించింది. వాటిల్లో ఎలాంటి వాస్తవం లేదు అని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ వెల్లడించారు. వార్ పేరుతో జర్నలిస్ట్ బాబ్ వూడ్‌వర్డ్ రాసిన పుస్తకం అక్టోబర్ 15న విడుదల కానుంది. ఈ లోపే ఇందులోని కొన్ని ముఖ్యాంశాలను అమెరికా మీడియా సంస్థలు తమ కథనాల్లో ప్రచురించాయి. ఈ యేడాది ఆరంభంలో ట్రంప్ తన ఫ్లోరిడా ఎస్టేట్ నుంచి పుతిన్‌తో అత్యంత రహస్యంగా ఫోన్‌కాల్ మాట్లాడినట్లు జాబ్ తన పుస్తకంలో వెల్లడించారు. ఆ సమయంలో గదిలో ఎవరూ ఉండవద్దని తన వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించినట్లు పేర్కొన్నారు. 2021లో ట్రంప్ అధ్యక్షపదవి నుంచి దిగిపోయిన నాటి నుంచి వీరిద్దరూ కనీసం 7 సార్లు రహస్యంగా మాట్లాడుకున్నట్లు రచయిత తన పుస్తకంలో తెలిపారు. అంతేగాక అధ్య క్షుడిగా ఉన్న సమయంలో ట్రంప్, పుతిన్‌కు సీక్రెట్‌గా కొవిడ్ కిట్లను పంపినట్లు వెల్లడించారు. 2020లో కొవిడ్ మహమ్మారి వ్యాప్తి మొదలైన సమయంలో టెస్టు కిట్ల కొరత విపరీతంగా ఉన్న సంగతి తెలిసిందే.

ఆ సమయంలో పుతిన్ వ్యక్తిగత వినియోగం కోసం కొన్ని కొవిడ్ కేర్ టెస్టు కిట్లను గిఫ్ట్‌గా పంపించారని జాబ్ పేర్కొన్నారు. అయితే వీటిని పంపించిన విషయాన్ని రహస్యంగా ఉంచాలంటూ పుతిన్ నాడు ట్రంప్‌నుకోరినట్లు తెలిపారు. ఆవిషయం బయటకుచెబితే ఇబ్బం దులు ఎదుర్కోవాల్సి ఉంటుందని రష్యా అధినేత చెప్పినట్లు పుస్తకంలో ప్రస్తావించారు. అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఈ విషయాలు చర్చనీయాంశంగా మారాయి. అయితే ట్రంప్, పుతిన్‌లమధ్య బంధం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. గతంలోనూ పలు మార్లు రష్యా అధినేతను ఈ రిపబ్లికన్ నేత బహిరంగంగానే ప్రశంసించిన సందర్భాలున్నాయి.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఒంటరి పోటీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అంచనాలు తల్లకిందులు కావడంపై ఆపార్టీలో అంతర్మథనం ప్రారంభం అయింది. అటు ఇండియా కూటమి పక్షాలు సైతం కూటమిలో కొనసాగడంపట్ల పునరాలోచనలోపడ్డాయి. దేశరాజధానిలో మరికొన్ని నెలల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీచేయనున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ నిర్ణయం ప్రకటించింది. కాంగ్రెస్ అతివిశ్వాసం మితిమీరిపోయిందని విమర్శలుచేసింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగా పోటీచేస్తుంది. అతివిశ్వాసంతో ఉన్న కాంగ్రెస్, అహంకార పూరిత బిజెపిపై పోటీచేసే సామర్థ్యం మాకుందని ఆప్‌ప్రతినిధి ప్రియాంక కక్కర్ పేర్కొన్నారు. తనభాగస్వామ్య పక్షాలను హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్ పట్టించుకోలేదని వారికి అతివిశ్వాసం మరింతగా పెరిగిపోవడంతోనే ఓటమి చవి చూడాల్సి వచ్చిందని ఆరోపించింది. ఢిల్లీలో పదేళ్లుగా ఒక్క అసెంబ్లీస ఈటు గెలవని కాంగ్రెస్‌కు ఇటీవల లోక్‌సభలో మూడు సీట్లు ఇచ్చామని అయినప్పటికీ హర్యానా ఎన్నికల్లో మిత్రపక్షాలకు తోడుగా నిలవలేదని ఆప్ విమర్శలుచేసింది.

హర్యానా ఎన్నికల్లో పొత్తుకోసం ఇండియా కూటమిచేసిన ప్రయత్నాలన్నింటినీ కాంగ్రెస్ పెడచెవినపెట్టిందని మండిపడింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు ముందు సీట్లక ఏటాయింపులపరంగా కాంగ్రెస్ ఆప్‌లమధ్య చర్చలు విఫలం అయ్యాయి.

దీనితో రెండు పార్టీలు స్వతంత్రంగాపోటీచేసి ఓటమి చవిచూసాయి. మెజార్టీ మార్కుకు కాంగ్రెస్ దూరం కాగా ఆప్ అసలు ఖాతాయే తెరవలేదు. దీనితో హ్యాట్రిక్ విజయం బిజెపి సొంతంచేసుకుంది.

## కాంగ్రెస్ గ్రాఫ్ క్షీణతపై విరుచుకు పడుతున్న మిత్రపక్షాలు

### యుపి ఎన్నికలపై హర్యానా ప్రభావం



**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** హర్యానా ఎన్నికల్లోను, జమ్ముకాశ్మీర్‌లో కూడా కాంగ్రెస్ పార్టీ పేలవమైన ఫలితాలు సాధించడంతో ఆప్రభావం ఇపుడు ఇండియా కూటమి పార్టీలపై పడింది. ఇప్పటికే శివసేన థాకరే పార్టీ కాంగ్రెస్‌పై విరుచుకు పడుతోంది. మితిమీరిన విశ్వాసం అహంకారమే ఓటమికి కారణమయిందని థాకరే నేతలు పేర్కొంటున్నారు. ఇక ఉత్తరప్రదేశ్‌లో జరిగే పది అసెంబ్లీ స్థానాలకు జరిగే ఉప ఎన్నికల్లో కూడా ఇపుడు ఈ ఓటమి ప్రభావం సమాజ్‌వాది, కాంగ్రెస్ పార్టీలమధ్య పోరును రాజేస్తోంది. అఖిలేష్ యాదవ్‌పార్టీ కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ఇండియా కూటమిలో అత్యంత క్రియాశీలకంగా ఉంది. పదిస్థానాల్లో ఆరుస్థానాలకు అభ్యర్థులను కూడా ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ పదిస్థానాల్లో ఐదు కావాలని కోరుతోంది. దీనిపై ఎస్పీ విముఖంగా ఉంది. రెండుపార్టీల పనితీరు ఏప్రిల్ జూన్‌నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో చూపిన పనితీరుకు ఆధారంగానే టికెట్ల కేటాయింపు ఉంటుందని చెపుతున్నారు. మొత్తం 62 స్థానాలకు పోటీచేస్తే ఎస్పీ 37 స్థానాలు గెలిచింది. కాంగ్రెస్ పార్టీ 17 స్థానాల్లో పోటీచేస్తే ఆరుస్థానాల్లో గెలిచింది. దీనితో కాంగ్రెస్ పార్టీకి 109 స్థానాలువచ్చాయి. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్పీ కంటే కాంగ్రెస్‌కు తక్కువ వచ్చాయి. ఇపుడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి మూడు స్థానాలు మాత్రమే ఇస్తామని చెపుతోంది. కాంగ్రెస్ పార్టీ మొత్తం ఈ ఆరుపేర్లను ప్రకటించడంపై అభ్యంతరాలువ్యక్తంచేసింది. పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మాట్లాడుతూ మాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని ఇండియా కూటమి సమన్వయ కమిటీలో కూడా ఎలాంటి చర్చలు లేవని కమిటీ తీసుకున్న నిర్ణయాలకు తాము బద్ధులై పని చేస్తామని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో తామేమీ మితిమీరిన విశ్వాసంతో లేమని సంస్థాగతంగా మరింత పటిష్టతను కోరుకుంటున్నామని అన్నారు. ఉప ఎన్నికలకు సన్నాహకాలు ఆరంభం అయ్యాయని, కూటమి అవకాశాలు ఇప్పటికీ సజీవంగానే ఉన్నాయని పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి అన్నారు. ఎన్నికల సంఘం ఇంకా నోటిఫికేషన్ వెలువరించకముందే ఆరుగురు అభ్యర్థులను ప్రకటించిందని ఆయన పేర్కొన్నారు. హర్యానాలో కూడా రెండుపార్టీలు సీట్ల పంపకంపై చర్చలుజరిపాయి. కాంగ్రెస్ పార్టీ అరవింద్ కేజ్రీవాల్‌తో సీట్ల పంపకాలపై వెనుకడుగు వేసింది. అయితే ఎలాంటి ఒప్పందాలు జరగలేదు. ఇపుడు యుపిలో జరిగే ఈ పదిస్థానాల ఉపఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి లిట్మస్ టెస్ట్‌గా మారుతున్నాయి. ఇక రానున్న కాలంలో మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్నందున ఈరెండు పార్టీల ప్రభావం కూడా ఎక్కువ చూపిస్తుందని పరిశీ లకుల అంచనా.

అయితే ఈసందర్భంగానే మధ్యప్రదేశ్ ఎన్నికల్లో సీట్ల పంపకంలో వ్యతిరేకించిన కాంగ్రెస్ ఈసారి కూడా తమతో కలిసి రాకపోవచ్చని అఖిలేష్ యాదవ్ అన్నారు. హర్యానాలో చేసినట్లుగానే కొనసాగితే మధ్యప్రదేశ్‌లో తమ సొంత అభ్యర్థులను పోటీకి దించుతామని అన్నారు. ఛత్తీస్‌ఘర్, రాజస్థాన్‌ల తరహాలోనే వ్యవహరిస్తే కాంగ్రెస్ పార్టీ మధ్యప్రదేశ్‌లో కూడా ఓటమి చవిచూస్తుందని యాదవ్ జోస్యం చెపుతున్నారు. బెంగాల్‌సీఎం మమతా బెనర్జీ కూడా కాంగ్రెస్ పార్టీపై విమర్శలదాడిచేస్తున్నారు. సీట్ల పంపిణీ వివాదాలే కాంగ్రెస్‌తో పొత్తులకు దూరంచేసాయి. సార్వత్రిక ఎన్నికలనుంచి ఈవివాదం కొనసాగుతూనే ఉంది. గతంలోకూడా పనితీరు అధ్వాన్నంగా మారడంతో ఇపుడు రాష్ట్రంలో ఉన్న 42 స్థానాల్లో కేవలం రెండు స్థానాలకు మించి భవిష్యత్తులోఅంగీకరించకపోవచ్చని చెపుతున్నారు.

# జపాన్ పార్లమెంటును రద్దుచేసిన ప్రధాని ఇషిబా

**టోక్యో, అక్టోబరు 9:** జపాన్‌ప్రధానమంత్రి షిగేరు ఇషిబా పార్లమెంటును రద్దుచేసారు. ఈనెల 27వ తేదీనే ఎన్నికల నిర్వహణకుగాను ముందుగా పార్లమెంటును రద్దుచేస్తున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం ఆయనకున్న హనీమూన్ పాపులారిటీని ఈ ఎన్నికల్లో సొమ్ముచేసుకునేందుకు ఆయన ప్రయత్నంచేస్తున్నారు. పార్టీ విజయానికి అనుగుణంగానే ఇషిబా లిబరల్ డెమొక్రటిక్ పార్టీ జపాన్‌లో దశాబ్దాలతరబడి పాలనపగ్గాలు చేపట్టింది. అయితే తరచూ నాయకత్వ మార్పులు మాత్రం జరిగాయి. ఇటీవలే షిగేరు ఇషిబా కూడా ప్రధాని అభ్యర్థిగా ఎంపికయ్యారు.

దీనితోనే ఎన్నికల ద్వారా తన నాయకత్వాన్ని మరింత పటిష్టంచేసుకునేందుకు పార్లమెంటును రద్దుచేసి ఎన్నికలకు పిలుపునిచ్చారు. జపాన్ భౌగోళిక స్వరూపంలో ఎదురవుతున్న సంక్షోభం నివారణ, రక్షణరంగంలో వ్యయం పెంపుదలపై ఇషిబా ప్రత్యేక దృష్టిసారించి దేశప్రజలను ఆకర్షించారు.

ఈ ఎన్నికలు నిష్పాక్షికంగా నిజాయితీతో ఎదుర్కొంటామని, ప్రజల విశ్వాసం పొందుతామని ఇషిబా బుధవారం మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. జపాన్ చక్రవరినత రాజముద్రతో ఉన్న ప్రధాని లేఖను పార్లమెంటు స్పీకర్ సభలో చదివి వినిపించారు. సభలో ప్రజాప్రతినిధులు బాన్‌జాయ్ అంటూ పెద్దగా నినాదాలు చేసినప్పటికీ స్పీకర్ ఆ లేఖను చదివివనిపించారు. ఇషిబాకు ముందున్న ప్రధాని ఫుమియో కిషిడాకు ప్రజామోదం తగ్గింది. నిధుల కుంభకోణంలో ఇరుక్కోవడంతోప్రజల్లో అసంతృప్తిపెరిగింది. దీనికితోడు ధరలను నియంత్రించలేకపోయారన్న అపవాదును ఎదుర్కొన్నారు. ఇషిబా కేబినెట్ ఆమోదం రేటింగ్స్ 45 నుంచి 50శాతంవరకూ ఉన్నట్లు తేలింది. అదే కిషిడాకు చివరినెలలో 20 నుంచి 30శాతం ఆమోదం లభించింది.

కాన్‌స్టిట్యూషనల్ డెమొక్రటిక్‌పార్టీ అధిపతి యోషిహికో నోడా మాట్లాడుతూ నిధుల కుంభకోణంనుంచి తప్పించుకునేందుకే ఈ ఎన్నికల ప్రహసనాన్ని తెరపైకి తెచ్చారన్నారు. దీన్నిబట్టిచూస్తే దేశ రాజకీయాలు ఎప్పటికీ మారవని, అలాగే సవరణ కూడా ఉండదని నోడా అన్నారు.

కుంభకోణాల్లో ఉన్నవారిని ఎన్నికల్లో పోటీకి అర్హత ఉండదని ఇషిబా ఇప్పటికే ప్రకటించారు. దీన్నిబట్టిచూస్తే కిషిదా మళ్లీపోటీచేసే అవకాశం లేదని తెలుస్తోంది. చైనాను కౌంటర్ చేసేందుకుగాను ఇషిబా కొత్తగా నాటో తరహాలో ప్రాంతీయ సైనికకూటమిని ఏర్పాటుచేసేందుకు కృషిచేస్తామని చెప్పారు. దీనిపై రాజకీయ పండితులు కూడా మూలకుపడిన సీటో ఒప్పందాన్ని తెరపైకి తీసుకురావడమేనని చెపుతున్నారు. జపాన్‌జనాభా పరంగా సంక్షోభం ఎదుర్కొంటున్నది. వృద్ధుల జనాభా పెరుగుతుంటే అందుకు అనుగుణంగా కొత్త జననాలు తగ్గిపోయాయి. దీనితోనే ఇషిబా ఇదొక అత్యయిక స్థితిని తలపిస్తున్నదని చెప్పారు.

# హర్యానాలో బిజెపికే జై కొడుతున్న స్వతంత్ర ఎమ్మెల్యేలు

**చండీఘర్, అక్టోబరు 9:** దేశంలోనే అత్యంత సంపన్నురాలైన మహిళగా రికార్డులకెక్కిన పారిశ్రామికవేత్త సావిత్రి జిందాల్‌తోపాటు మరో ఇద్దరు స్వతంత్ర ఎమ్మెల్యేలు రాష్ట్రంలో బిజెపికే మద్దతు పలికేందుకు సిద్ధం అయ్యారు. కేంద్ర మంత్రి ధర్మేంద్రప్రధాన్; త్రిపుర మాజీ సీఎం బిప్లబ్‌దేబ్‌ను కలిసి చర్చలు జరిపినతర్వాత సావిత్రితోపాటు మరో ఇద్దరు స్వతంత్ర ఎమ్మెల్యేలు ఇప్పటికీ బిజెపికే మద్దతివ్వాలని నిర్ణయించుకున్నారు.

దీనితో రాష్ట్రంలో బిజెపికి సంఖ్యాబలంగా మద్దతు 51కి పెరిగింది. ఆమెకు ఎంతో పట్టున్న హిసార్ నియోజకవర్గంనుంచే ఆమె స్వతంత్ర అభ్యర్థిగా గెలిచారు. బిజెపికి చెందిన కమల్ గుప్తాపై ఆమె గెలిచారు. 74 ఏళ్ల సావిత్రి జందాల్ భూపీందర్ హుడా ప్రభుత్వంలో కూడాపనిచేసారు.

ఆమె కుమారుడు బిజెపిలోకి చేరడంతో ఆమెసైతం కాంగ్రెస్ పార్టీనుంచి వైదొలిగారు. అంతకు ముందు బుధవారం స్వతంత్ర ఎమ్మెల్యేలు దేవేందర్ కద్యాన్, రాజేష్ జూన్‌లు కేంద్ర మంత్రి ధర్మేంద్రప్రధాన్ నివాసంలో ఆయన్ను కలిసి చర్చలు జరిపిన తర్వాత బిజెపిలో చేరుతున్నట్లుప్రకటించారు. రాష్ట్ర బిజెపి ఛీఫ్ మోహన్‌లాల్ బదోలి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అవినీతిపై ఎసిబి విజిలెన్స్ విచారణ

## వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య

**హైదరాబాద్,అక్టోబరు 9,ప్రభాతవార్త:** వికలాంగుల శాఖలో గత ప్రభుత్వ కాలంలో జరిగిన అవినీతి, అక్రమాలపై ఎసిబి, విజిలెన్స్ విచారణ జరుపుతామని వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య ప్రకటించారు. గాంధీ భవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ వికలాంగుల సొమ్ము కూడా వదలకుండా గత ప్రభుత్వహయాంలో పందికొక్కుల్లా తిన్నారని ఆవేదన చెందారు. బిఆర్ఎస్ హయాంలో కార్పొరేషన్ చైర్మన్‌గా ఉంటూ లక్షా 95వేల జీతం తీసుకొంటూ, అదనంగా కారు అలవెన్సు తీసుకొంటూ 88వేలు డిఎలు తీసుకొని అదనంగా సామాన్యుడికి అందాల్సిన పింఛను కూడా తీసుకొన్నాడని ఆయన విమర్శించారు. వికలాంగుల కోసం పరికరాలు కొనుగోలు చేయాల్సిన నిధులను దారి మళ్ళించి 28లక్షల రూపాయలతో గత కాలం చైర్మన్ కార్యాలయంలో హంగుల ఏర్పాటు చేసుకున్నారని అదీ తన సొంత వ్యక్తులకు కాంట్రాక్టు ఇప్పించుకొని ఆ పనులు చేశారని దుయ్యబట్టారు. సిసి కెమెరాలపేరుతో లక్షల రూపాయలు దోచుకున్నారని దుయ్యబట్టారు. పదేళ్ళలో మేనేజ్‌మెంట్ కమిటీ మీటింగ్ పెట్టింది ఒక్కసారే అని ఇదీచాలు మీకు వికలాంగులపై ఉన్న ప్రేమ అని ఆయనఅన్నారు. కెసిఆర్‌హయాంలో బ్యాక్‌లాగ్ పోస్టులు నింపకపోవడంతో సాగర్‌రోడ్డులో బొమ్మకంటి మహేదర్, హన్మకుండలో రాగుల రామ్మోహన్ ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయనగుర్తుచేశారు. వికలాంగులను పెళ్ళి చేసుకుంటే ఉద్యోగం ఇస్తామని ప్రకటించి ఆచరించలేదని ఆయన విమర్శిచారు. తెలంగాణ వికలాంగుశాఖను మహిళ సంక్షేమ శాఖలో విలీనం చేసినప్పుడు ఎందుకు ఎదుర్కోనలేదు విలీనం రద్దు అంటూ జివోలు ఇచ్చి ఎందుకు చేతులు దులుపుకున్నారని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వికలాంగురాలైన మహిళకు ఉద్యోగం ఇచ్చారని మనసున్న మా రాజు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని సదరం స్లాట్ సులభతరం చేశారని వీరయ్య చెప్పారు. అభినవ మథర్ థెరిస్సా సీతక్క వికలాంగుల శాఖను ప్రక్షాళన చేస్తుందని తెలిపారు. 10ఏళ్ళ బిఆర్ఎస్ పాలనలో వికలాంగుల సంక్షేమం కోసం 63కోట్ల రూపాయలు ఖర్చుపెడితే ఒక్క సంవత్సరంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం రూ.50 కోట్లు ఖర్చుచేసింది అన్నారు.

# బిజెపి, టిడిపి బలోపేతానికి కృష్ణమాదిగ ప్రయత్నం

## బిజెపి పాలిత ప్రాంతాల్లో అమలుకాని వర్గీకరణ

### 7శాతం రిజర్వేషన్ డిమాండ్‌తో కృష్ణమాదిగ అన్యాయం: పిడమర్తి రవి

**హైదరాబాద్, అక్టోబరు 9,ప్రభాతవార్త:** తెలంగాణలో బిజెపి తెలుగుదేశం కూటమి బలోపేతం చేయడానికి మంద కృష్ణమాదిగా ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకుడు పిడమర్తి రవి ఆరోపించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ డిసెంబరులోపు 12శాతం రిజర్వేషన్ తెలంగాణలో చేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తంచేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆదిశగా చర్యలుచేపట్టిందని ఆయన తెలిపారు. తెలంగాణలో మాదిగలు 12శాతం వుంటే కేవలం 7శాతం రిజర్వేషన్ మాత్రమే మందకృష్ణమాదిగ డిమాండ్ చేయడం మాదిగలకు అన్యాయం చేయడమే అని అన్నారు.మందకృష్ణ డిమాండ్ వెనుక ఉన్నది బిజెపి అని రవి విమర్శించారు. సిఎం రేవంత్‌రెడ్డి వర్గీకరణ చేసి రిజర్వేషన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ చేస్తే ఎమ్మార్పీఎస్ మనుగడ ఉండదని కృష్ణ మాదిగ వణుకుతున్నారని అన్నారు. ఎమ్మార్పీఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేయాలని ఎమ్మార్పీస్ నాయకులు కృష్ణమాదిగపై ఒత్తిడి పెంచారని చెప్పారు. బిజెపి మోడీ వలన వర్గీకరణ జరిగిందని ప్రకటనలు గుప్పించే మందకృష్ణమాదిగ బిజెపి పాలిత రాష్ట్రాలలో ముఖ్యమంత్రులు ఎందుకు వర్గీకరణ అమలు చేయడంలేదని కాంగ్రెస్ నాయకులు పిడమర్తి రవి ప్రశ్నించారు. ఆంధ్రలో ఉన్న మాదిగలకు న్యాయం చేయడానికి ఏడు శాతం రిజర్వేషన్ ఆయన కోరారని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పురాగానే వర్గీకరణ అయిందని సంబురాలు చేసిండు వర్గీకరణ గురించి ఇంకా చేయాల్సింది ఎంతో ఉందని ఆయన అన్నారు.

# మత్స్యకారులకు 100శాతం సబ్సిడీతో చేపపిల్లలు

## రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్

### పాల్గొన్న ఎంపి ఈటల, ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి





శామీర్‌పేట పెద్ద చెరువులో చేపపిల్లలను వదిలిన మెట్టి సాయికుమార్, ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు సిహెచ్ మల్లారెడ్డి,మర్రి రాజశేఖర్‌రెడ్డి తదితరులు

**శామీర్‌పేట, అక్టోబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మత్సకారులకు 100శాతం సబ్సిడీతో ఉచితంగా చేపపిల్లలను (విత్తనంగా) పంపిణీ చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ పెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ పేర్కొన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట పెద్ద చెరువులో రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన చేపపిల్లల(విత్తనం)ను 3లక్షల60వేలు వదిలారు. అయితే మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డితో కలిసి విచ్చేసి ముందుగా చేపపిల్లలను వదిలారు. ఆ తరువాత రాష్ట్ర ఫిషరీస్ పెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, డిసిసి అధ్యక్షులు హరివర్ధన్‌రెడ్డి, రాష్ట్ర హాజ్‌కమిటీ మెంబరు ఎండి ముజీబుద్దీన్‌లు విచ్చేసి ఈ చెరువులో నీటిలో చేపపిల్లలను వదిలారు. జిల్లా మత్సశాఖ ఆధ్వర్యంలో చేపపిల్లల పంపిణీ కార్యక్రమం జిల్లాఅధికారి బి.పూర్ణిమ ఆధ్వర్యంలో జరిగింది. అదే విధంగ జిల్లా మత్సకార సంఘం చైర్మన్ మన్నె రాజు, వైస్‌చైర్మన్,కమిటీ సభ్యులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగ రాష్ట్ర ఫిషరీస్ పెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ మాట్లాడతూ మేడ్చల్ జిల్లాలోని 252చెరువుల్లో సుమారు 34లక్షల చేపపిల్లలు వేయటానికి ప్రణాళికలు రూపొందించి మత్సకారులకు పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు రాష్ట్ర హాజ్‌కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్, జిల్లా మత్సశాఖ అధికారిణి బి. పూర్ణిమ, జిల్లా చైర్మన్ మన్నె రాజు తదితరులు పాల్గొన్నారు.

# హర్యానా ఎన్నికల ఫలితాలపై ఇసి సమగ్ర వివరణ ఇవ్వాలి: ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, అక్టోబరు 9,ప్రభాతవార్త:** హర్యానా ఎన్నికల ఫలితాలపై అనేక అనుమానాలున్నాయని మొదట కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నట్టు ప్రచారం జరిగిన వెంటనే బిజెపి విజయం సాధించిందని ఇంఉదలో ఇవిఎం లలో గందగోళం జరిగినట్లు అనుమానాలు ఉన్నాయని నాగర్ కర్నూల్ ఎంపి మల్లురవి అన్నారు. ఈ విషయంలో ఆయన ఒక ప్రకటన చేసూనత కాంగ్రెస్ విజయం సాధించిన నియోజకవర్గాలలో 65శాతం చార్జింగ్ ఉందని బిజెపి గెలిచిన నియోజకవర్గాలలో 99శాతం చార్జింగ్ ఉందని ఇది ఎలా సాధ్యమని ఆయన అన్నారు. హరియాణాలో జరిగిన ఎన్నికల ఫలితాలలో అవకతవకలపై ఎన్నికల కమీషన్ సమగ్ర వివరణ ఇవ్వాలని అన్నారు. మొదట్లో కాంగ్రెస్ అనకూలంగా ట్రెండ్స్ వచ్చి ఎలా ఒక్కసారిగా ఫలితాలు తారుమారు అవుతాయని ఆయన ప్రశ్నించారు. ఎగ్జిట్ పోల్‌కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉందఇన ఇది ఎన్నికలపై విశ్వాసం కోల్పోయేలా చేసిందని ఆయన అన్నారు.



ఇండియన్ టెర్రెయిస్ 196వ షోరూంను ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త:** ఇండియన్ టెర్రెయిస్ ఫ్యాషన్ సంస్థ తెలంగాణలో వస్త్రాల ఉత్పత్తి పరిశ్రమను ఏర్పాటు చేయాలని మంత్రి శ్రీధర్‌బాబు సంస్థ యాజమాన్యాన్ని కోరారు. ఆదిలాబాద్ జిల్లాలో 80వేల మంది రైతుల నుంచి సేకరించిన సేంద్రియ పత్తితో ఆ సంస్త యేటా నాలుగుకోట్ల మీటర్ల నూలు వస్త్రాలను తయారు చేస్తుందని వెల్లడించారు. నాణ్యమైన పత్తితో పాటు నైపుణ్యం ఉన్న యువత అందుబాటులో ఉన్నందున దుస్తుల ఉత్పత్తి పరిశ్రమల ఏర్పాటు చేయడానికి తెలంగాణ అనుకూలంగా ఉంటుందని వెల్లడించారు. బుధవారం బంజారాహిల్స్ రోడ్‌నెం.3లో ఇండియన్ టెర్రెయిస్ 196వ షోరూంను ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి కలిసి ప్రారంభించారు. ఒక్కో షోరూం ద్వారా 12 మంది ఉపాధి పొందడం సంతోషకరమని మంత్రి తెలిపారు. వ్యాపారంలోకి అడుగుపెట్టి ఎంతో మందికి ఉపాధి కల్పించిన ఉన్నత విద్యావంతుడు, షోరూం యజమాని అంకన్న ఉత్కర్స్‌ను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి క్రికెటర్ అజారుద్దిన్, పిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్, ఇండియన్ టెర్రెయిస్ ఎండి చరత్ నరసింహన్, సిఓఓ షెహనాజ్, జోనల్ మేనేజర్ ప్రవీన్ బింగిలు పాల్గొన్నారు.

# కెటిఆర్! పదేళ్లలో మీరిచ్చిన ఉద్యోగాలెన్ని?!

**హైదరాబాద్, అక్టోబరు 9,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంను గత ప్రభుత్వం దివాళ తీయించినా తమ ప్రభుత్వం చిత్తశుద్దితో అభివృద్ది సంక్షేమ పథకాలు అమలు చేస్తూ యువత ఉపాధికోసం ఉద్యోగాలు భర్తీ చేస్తున్నదని విద్యార్థి నిరుద్యోగ యువకులు మా ప్రభుత్వంపై సంతృప్తితో ఉన్నారని తెలంగాణ రవాణాశాఖ బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ ఆదేశాలమేరకు తెలంగాణ ప్రభుత్వం తరుపున పొన్నం ప్రభాకర్ గాంధీభవన్‌కు వచ్చి ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలనుంచి 168 విన్నపాలు స్వీకరించారు. కార్యకర్తలు పెద్దఎత్తున వారి సమస్యలు చెప్పుకోవడానికి గాంధీభవన్‌కు వచ్చారు. ప్రజల నుంచి వచ్చిన విన్నపాలలో ఎక్కువగా ఇందిరమ్మ ఇళ్ళు,రేష్‌కార్డులు, ఉద్యోగ నియామక ప్రక్రియ వేగవంతం చేయాలని, ధరణీ కారణంగా భూములు గల్లంతైన బాధితులు వచ్చి మంత్రికి వారి మొర వినిపించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ రెండు లక్షల ఉద్యోగాల విషయంలో రాహుల్‌గాంధీపై వ్యంగ్యంగా కెటిఆర్ ట్వీట్ చేసిన అంశంపై పొన్నం స్పందిస్తూ పదేళ్ళు మీరుఅధికారంలో ఉండి ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని నిలదీశారు. అసత్య ప్రచారాలతో ప్రజలను గందరగోళ పరచకండి అని ఆయన హితవు చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేనాటి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలాంటి దుస్థితిలో ఉందో అందరికి తెలుసనిఆయన అన్నారు. ఆర్థికంగా రాష్ట్రం దివాళాతీయించినా ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ఇచ్చిన హామిలను ఒక్కొక్కటి పరిష్కారం చేస్తూ పోతున్నామని ఆయన వివరించారు.



బుధవారం గాంధీభవన్‌లో ప్రజల నుంచి వినతలు స్వీకరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

## అసత్య ప్రచారాలతో ప్రజలను గందరగోళ పరచకండి

### గాంధీభవన్ ముఖాముఖిలో 168 విన్నపాలు: మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రతిపక్ష హోదాలో ప్రజల పక్షాన నిలబడి సలహాలు ఇవ్వాల్సిందిపోయి ప్రభుత్వంను కూల్చేస్తామని ఈ ప్రభుత్వాని దించేస్తామని శాపనార్థాలు పెడుతున్నారని దుయ్యబట్టారు. దసరపండగ సందర్భంగానైనా వారి మనసు మారాలనిభగవంతుని వేడుకొంటున్నాని ఆయఐ తెలిపారు. కేంద్రం నుంచి వరద సహాయం సాధించే విషయంలో ప్రతిపక్షాలు ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు. వరద సహాయం అరకొరగా 400 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారని ఆవేదన చెందారు. బిజెపి, బిఆర్ఎస్‌లు తానా అంటే తందానా అన్నవిధంగా వ్యవహరిస్తున్నాయని దుయ్యబట్టారు. ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి బుద్ధిచెప్పాలని వారి బుద్ధి మారడంలేదని అన్నారు.అధికారంలోకి వచ్చి పదినెలలు కానీ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ బడుగు బలహీనవర్గాలకు అండగా ఉంటుందని ప్రభాకర్ చెప్పారు. రేషన్ కార్డులు డిజిటల్ పైలెట్ ప్రాజెక్టు జరుగుతోందని పొన్నం తెలిపారు.హైదరాబాద్ గాంధీభవన్‌లోనే కాకుండా మంత్రులు జిల్లా కేంద్రాలలోని కాంగ్రెస్ కార్యాలయాల్లో కూడా అందుబాటులో ఉండాలని ఆయన కొత్త ప్రతిపాదనతో సూచనలు చేశారు. మా ప్రభుత్వం పరిపాలన ఫాంహౌజ్ నుంచి కాకుండా సచివాలయంనుంచి చేస్తున్నామని ప్రభాకర్ గుర్తుచేశారు.మంత్రుల అధికారులు గతంలో వలే కాకుండా స్వేఛ్ఛగా వారివారి శాఖలలో సమీక్షలు చేస్తున్నారని ప్రజల సమస్యలు తీర్చుకొంటు పోతున్నారని ఆయన చెప్పారు. పది నెలలు కానీ ప్రభుత్వంపై కెటిఆర్ అనేక విమర్శలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య,విద్యారంగాలలో తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకుపోతున్నదని ఆయన చెప్పారు. గల్ఫ్‌బాధితులకుప్రజావాణి ఏర్పాటు చేసి చనిపోయినవారికి ఐదులక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నామని తెలిపారు. చాలా మంది కార్యకర్తలను కలిసే అవకాశం లభించిందని సంతోషం వ్యక్తంచేశారు.

**జగదీశ్‌రెడ్డి చర్చకు సిద్దమంటున్నావ్ !? బుద్ధి ఉండే మాట్లాడుతున్నావా?!:** జగదీశ్‌రెడ్డి మా పదినెల పాలనపై చర్చకు సిద్ధం అని అంటున్నావ్! బుద్ధి ఉండే మాట్లాడుతున్నావా?! అంటూ పొన్నం ప్రభాకర్ మండి పడ్డారు. మీరు పదేళ్ళు పాలించి ఏంచేశారో ప్రజలకు తెలుసు కాబట్టే మిమ్మల్ని ఇంటికి పంపారు నిరుద్యోగులకు ఏలాంటి ఇబ్బందిలేకుండా ఉద్యోగాలు ఇస్తున్నాం అని ఆయన అన్నారు. మూసి విషయంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను పొన్నం తీవ్రంగా ఖండించారు,. రెండు ఎన్నికలలలో ప్రజలు గుణపాఠం చెప్పినా మీకు బుద్దిరావడంలేదు అందుకే పదినెలలైనా కానీ మా పాలనపై చర్చ అంటూ ఇబ్బంది పెట్టాలని కుట్రుల చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. మూసినిర్వాసితులకు పునరావాసం కల్పించాలకే ఖాళీ చేయిస్తున్నాం అని ఆయన తెలిపారు. నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళన వారి పిల్లలకు చదవులకు చర్యలు తీసుకొంటున్నామని ఆయన తెలిపారు.

# శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్‌గా బాధ్యతల స్వీకరించిన పట్నం మహేందర్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త:** రాష్ట్ర శాసనమండలి చీఫ్ విప్‌గా డా.పట్నం మహేందర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ మండలి చీఫ్‌గా సిఎం రేవంత్‌రెడ్డి తనకు అవకాశం కల్పించినందుకు దన్యవాదాలు తెలిపారు. మండలిలో సీనియర్ సభ్యుడిగా సభ్యులందరికి చేదోడు వాదోడుగా ఉంటా నన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అందరితో కలిసి చట్టసభల ద్వారా ప్రజలకు అందుబాటులో వచ్చేందుకు నావంతు కృషి చేస్తానన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా తరుపున స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఉండటం సంతోషం, వారితో కలిసి అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామన్నారు. అందరికి అందుబాటులో ఉంటామన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర చట్టసభలలో సుదీర్ఘ అనుభవమున్న మహేందర్‌రెడ్డికి మండలి చీఫ్ విప్‌గా రావడం సంతోషంగా ఉందన్నారు. సీనియర్ సభ్యులుగా మహేందర్‌రెడ్డి మండలిలో శాసన తయారీ ప్రక్రియ, చర్చ లాంటి అంశాల్లో తోటి సభ్యులకు చేదోడువాదోడుగా ఉంటారు. మహేందర్‌రెడ్డితో కలిసి అభివృద్ధి కార్యక్రమాలకు మరింత సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు రాంమోహన్‌రెడ్డి, ప్రకాష్‌గౌడ్, ఈర్లపల్లి శంకర్, మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీలు కోదండరాం, బల్మూరి వెంకట్, ఎగ్గె మల్లేష్, భాను ప్రకాష్, ప్రభాకర్, మాజీ ఎంపి మధుయాష్కిగౌడ్, గడ్డం రంజిత్‌రెడ్డి, వికారాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ పట్నం సునీత మహేందర్‌రెడ్డి, ప్రమాణ స్వీకారం అనంతరం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని మర్యాదపూర్వ కలిసారు. అసెంబ్లీ సెక్రటరీ నర్సింహాచార్యుల సమక్షంలో పట్నం మహేందర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు వజ్రేష్‌యాదవ్, చరణ్‌కౌశిక్, పరమేశ్వర్‌రెడ్డి, రాంమోహన్‌గౌడ్, రోహిన్‌రెడ్డి, కొలను హనుమంతరెడ్డి, భరత్, రినీష్‌రెడ్డి, మహేందర్‌రెడ్డిలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



# ధరలు పెంచకుండా ఆదాయం అన్వేషించండి

## ఆర్థిక శాఖ మంత్రి విక్రమార్క

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** ధరలు పెంచకుండా రాష్ట్ర ఖజానాకు ఆదాయాన్ని పెంచే విషయంలో మార్గాలను అన్వేషించాలని ఆర్థిక శాఖ మంత్రి మల్లుభట్టి విక్రమార్క సూచించారు. ఇందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి రెవెన్యూ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఖజానాకు ఆదాయం సమకూర్చేందుకు నిర్థిష్ట ప్రణాళికలు రూపొందించాలన్నారు. గతంలో నిర్దేశించుకున్న ఆదాయ ప్రణాళికలు, వాటి ప్రగతిని నివేదించాలని ఆదేశించారు. లీకేజీలను అరికడుతూ ఆదాయం పెంచేందుకు వాణిజ్య పన్నుల శాఖ ప్రత్యేక దృష్టిసారించాలని స్పష్టం చేశారు. అలాగే మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీ



కంటే అధికంగా వసూలు చేస్తున్నారని, వాటిని అరికట్టేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని బలోపేతం చేయాలన్నారు. రాష్ట్ర రెవెన్యూ పెంచడంలో వివిధ శాఖలు ప్రత్యేకంగా ఉమ్మడి సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణా, పన్నుల ఎగవేతను కట్టడి చేయడానికి వాణిజ్య పన్నులు, రోడ్లు భవనాలు, ఇతర అదికారులు సమావేశమై ఓ నివేదికను రూపొందించాలని చెప్పారు. అంతేకాకుండా నిర్మాణాలు పూర్తి చేసి పెండింగ్‌లో ఉన్న రాజీవ్ స్వగృహ, గృహ నిర్మాణ శాఖ పరధిలోని ఇళ్లను విక్రయించే అంశంపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలన్నారు. ఇసుక రీచ్‌ల ద్వారా ప్రభుత్వ ఖజానాకు గరిష్ట ఆదాయం సమకూరేందుకు ఏ చర్యలు తీసుకోవాలో అనేదానిపై సీనియర్ అధికారులు సమావేశమై అందులో తీసుకున్న నిర్ణయాలప నివేదిక ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్య కార్యదరిశ వికాస్ రాజ్, వాణిజ్య పన్నుల శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వి తదితర అధికారులు

# అర్హులైన రైతులు రుణ మాఫీకి దరఖాస్తు చేసుకోవాలి

## వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** అర్హులైన రైతులు పంట రుణాల మాఫీ నిమిత్తం దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ కమిషన్ ఛైర్మర్ కోదండరెడ్డి చెప్పారు. హైదరాబాద్‌లో ఛైర్మన్‌గా బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ సాంకేతిక సమస్యలతో కొంత మంది రైతులకు సంబంధించిన రుణ మాఫీ కాలేదనే విషయాన్ని వ్యవసాయ శాఖ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇప్పటికే ఆరు లక్షల మంది రైతులు రుణ మాఫీ నిమిత్తం చేసుకున్న దరఖాస్తులను పరిష్కరించినట్లు వెల్లడించారు. రైతులకు ఏక కాలంలో 2 లక్షల రూపాయల లోపు వరకూ పంట రుణాలను మాఫీ చేసింది ఒక్క తమ రాష్ట్ర ప్రభుత్వమేనన్నారు. దేశంలో ఎక్కడా కూడా ఈ స్థాయిలో రుణ మాఫీ జరగలేదని స్పష్టం చేశారు. ఇక రైతు భరోసా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ మోసం చేయదన్నారు. అర్హులైన రైతులందరికీ రైతు భరోసాను ఇవ్వాలని నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే ఆర్వోఆర్ చట్టంపై ప్రజల నుండి అభిప్రాయాలను సేకరిస్తామని చెప్పారు.

ఇప్పటికే దీనిపై చాలా మంది మేధావులు, పదవీ విరమణ చేసిన రెవెన్యూ అధికారులుల సహాలు, సూచనలను తీసుకున్నామని తెలియచేశారు. దివాళా తీసిన విదేశీ కంపెనీకి బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణిని అప్పగించిందని విమర్శించారు. దాన్ని తమ ప్రభుత్వం ఎన్ఐసీకి ఇచ్చినట్లు వివరించారు. త్వర లోనే దినిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకుంటారన్నారు.



బుధవానం వ్యవసాయ కమిషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న కోదండరెడ్డి

# పంట పరిహారం కింద రూ.79.57 కోట్లు విడుదల

## వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలు, ఇసుక మేటలు కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించేందుకు సర్కార్ చర్యలు చేపట్టింది. ఈ మేరకు దీనికి సంబంధించి నష్ట పరిహారం కింద 79.57 కోట్ల రూపాయల మేర నిధులు విడుదల చేసినట్లు బుధవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఒక ప్రకటనలో తెలిపారు. నష్ట పరిహారం కింద ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున రైతులకు చెల్లించనున్నట్లు చెప్పారు. వర్షాల కారణంగా రాష్ట్రంలోని 79,216 మంది రైతులకు చెందిన 79,574 ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. ఈ నిధులను రైతుల ఖాతాలకు నేరుగా జమ చేసేటట్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అత్యధికంగా పంట నష్టం ఖమ్మం జిల్లాలో



28,407 ఎకరాలు, మహబూబాబాద్ జిల్లాలో 14,669 ఎకరాలు, సూర్యాపేట్ జిల్లాలో 9,828 ఎకరాల మేర పంట నష్టం జరిగిందని చెప్పారు. మిగిలిన 22 జిల్లాల్లో అత్యల్పంగా 19 ఎకరాల నుండి 3,288 ఎకరాల వరకూ పంట నష్టం జరిగినట్లు వివరించారు.

**పత్తి కొనుగోళ్లపై దృష్టిపెట్టండి:** రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లపై దృష్టిసారించాలని మంత్రి తుమ్మల సూచించారు. సచివాలయంలో బుధవారం జరిగిన సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్రంలో 42.23 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయగా, 25.33 లక్షల టన్నులు ఉత్పత్తి అవుతుందని అంచనా వేసినట్లు చెప్పారు. రాష్ట్రంలోని 319 జిన్నింగ్ మిల్లులు టెండర్లలో పాల్గొన్నారని, వీటిని నోటిఫై కేంద్రాలుగా ప్రకటించే అధికారం కలెక్టర్లుకు ఇచ్చినట్లు తెలిపారు. పత్తి విక్రయించే సమయం లో కొనుగోలు కేంద్రాలకు ఆదార్ కార్డు తీసుకు రావాలని స్పష్టం చేశారు. దీనితో అనుసంధానం అయిన బ్యాంకు ఖాతాలో అమ్మకం సొమ్మును జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# డిజిటల్ క్రాప్ సర్వేకు ఓకె

## వ్యవసాయ అధికారుల చర్చలు సఫలం

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పంటల డిజిటల్ సర్వే చేసేందుకు వ్యవసాయ విస్తరణ అధికారులు అంగీకరించారు. ఈ మేరకు హైదరాబాద్‌లో ఉద్యోగుల జెఎసి వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావుతో చర్చలు జరిపారు. తమ డిమాండ్లు, ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి కార్యదర్శి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రఘునందర్‌రావు తెలిపారు. విస్తరణ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సంసిద్ధత వ్యక్తం చేసిన నేపథ్యంలో డిజిటల్ క్రాప్ సర్వేకు అంగీకరించారు. వెంటనే రాష్ట్రంలో డిజిటల్ క్రాప్ సర్వే ప్రారంభించాలని, ఈ సర్వేలో ఎమైనా సమస్యలు ఎదురైనట్లయితే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినట్లయితే వాటిని పరిష్కరింప చేస్తామని హామీ ఇచ్చారు.

# పూలను పూజించే గొప్ప సంస్కృతికి నెలవు

## తెలంగాణ: సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు9:** పూలను పూజించే గొప్ప సంస్కృతికి నెలవు తెలంగాణ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తీరొక్క పూలతో రూపొందించే ఘనమైన బతుకమ్మలతో ఆడిపాడే సంబురాల్లో ఆఖరి రోజైన సద్దుల బతుకమ్మను పురస్కరించుకుని తెలంగాణలోని అక్కాచెల్లెళ్లందరికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా ట్యాంక్‌బ్యాండ్‌తో పాటు రాష్ట్రంలోని చెరువులన్నింటి వద్ద ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

# 'నావికా రాడార్ ప్రాజెక్టు'ను అడ్డుకుంటాం

## మహిళా ట్రాన్స్‌జెండర్ సంఘాల ఐక్యకార్యారణ సమితి రౌండ్‌టేబుల్ సమావేశం

**హైదరాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త:** తెలంగాణ దామగుండం అడవిని రక్షించుకుందాం ప్రజారోగ్యంపై అత్యంత ప్రమాదకర రేడియేషన్ దుష్పలితాలను కలిగించబొతున్న ప్రతిపాది 'నావికా రాడార్ ప్రాజెక్టు'ను వెంటనే అపివేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన మహిళా ట్రాన్స్‌జెండర్ సంఘాల ఐక్యకార్యారణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో పివోడబ్ల్యు జాతీయ నాయకురాలు సంధ్య, చైతన్య మహిళా సంఘం నాయకురాలు బి.జ్యోతి, రచయిత్రి విజయ తదితరులు పాల్గొన్నారు.

# 20స్థానాల్లో ఇవిఎంలు హ్యాకింగ్

## ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ ఫిర్యాదులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** హర్యానా అసెంబ్లీఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు హ్యాకింగ్‌కు గురయ్యాయని కాంగ్రెస్ నాయకులు కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి ఫిర్యాదులుచేసారు. 20 అసెంబ్లీ స్థానాల్లో హ్యాకింగ్‌జరిగిందని, అందులో ఏడుస్థానాలకు సంబంధించి డాక్యు మెంటరీ ఆధారాలు కూడా అందచేసినట్లుపార్టీ అధికారప్రతినిధి పవన్‌ఖేరా తెలిపారు. మిగిలిన 13 స్థానాలకు సంబంధించి రీసెర్చ్ పత్రాలను 48 గంటల్లో అందచేస్తామని అన్నారు. పరిశోధనలు పూర్తయ్యేంతవరకూ అన్ని ఇవిఎంలకు సీలువేయాలని, భద్రపరచాలని ఈసీని కోరినట్లు ఆయన తెలిపారు. కర్నాల్, దబ్వాలి,రేవారి, పానిపట్‌సిటీ, హోడల్, కల్కా, నార్నాల్ స్థానాల్లో హ్యాకింగ్‌కు సంబంధించిన ఆధారాలను అందచేసామని ఖేరా తెలిపారు. ఫలితాలు తమను దిగ్భ్రాంతికి గురిచేసాయని, కాంగ్రెస్‌ప్రభుత్వం



ఏర్పాటుచేస్తుందని పోల్‌సర్వేలతో సహా అన్ని వర్గాలుప్రకటించాయని మాజీ సీఎం కాంగ్రెస్ నాయకుడు భూపీందర్‌సింగ్ హూడా అన్నారు. పోస్టల్ బ్యాలెట్‌లో కాంగ్రెస్ ఎల్లప్పుడూ గెలుస్తోందని అయితే ఈవీఎంలు తెరిచిన తర్వాత ఫలితాలు తారుమారు అవుతున్నాయని హూడా ఆరోపించారు. ఎన్నికలప్రక్రియలో ఓట్లలెక్కింపు పారదర్శకంగా నిష్పాక్షికంగా జరగాలని కోరామన్నారు. పోస్టల్ బ్యాలెట్లు తెరి చినపుడు కాంగ్రెస్ పార్టీకే అన్ని ఓట్లు వచ్చాయని ఈవిఎంలవరంగానే తమకు అనుమానాలున్నాయని హూడా అన్నారు. 90 సీట్లలో కాంగ్రెస్ పార్టీ 37 స్థానాలు గెలిచినసంగతి తెలిసిందే. అయితే ఈవీఎంలలో లోపాలున్నాయన్న విమర్శలను ఎన్నికల సంఘం కొట్టివేసింది. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే రాసిన లేఖపై ఈసీ స్పందించింది. హర్యానా ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ఆమోదించడంలేదని నాయకులు జైరామ్ రమేష్, పవన్‌ఖేరాలు ప్రకటించారు.

# తిరుమల బ్రహ్మోత్సవాలు

## హనుమంతునిపై 'వేంకటాద్రిరాముడు'



**తిరుమల,అక్టోబరు 9ప్రభాతవార్తప్రతినిధి:** వార్షిక బ్రహ్మోత్సవాలలో ఆరవరోజు బుధవారం ఉదయం ప్రియదాసభక్తుడైన ఆంజనేయుడిపై వేంకటాద్రిరా ముడుగా మలయప్ప ఊరేగి భక్తులకు దర్శనమిచ్చాడు. తిరుమలలో జరుగు తున్న దేవదేవుని బ్రహ్మోత్సవాలలో బుధవారం ఉదయం నిత్యకైంకార్యలు పూర్తిచేసుకున్న తరువాత ఆలయం నుండి మలయప్ప స్వామిని వాహన మండపం వద్దకు వేంచేపుచేశారు. ఇక్కడ వేదమంత్రోచ్చరణల నడుమ స్వామి వారిని హనుమంతవాహనంపై అధిరోహింపజేశారు. కర్పూరహారతులిచ్చి ఉదయం 8గంటలకు వాహనం ఆలయమాఢవీధుల్లో ప్రదక్షణగా బయలు దేరింది. స్వామివారి వాహనంముందు భక్తులు ఆదప మొక్కులవాడా గోవిందా వేంకటరమణ గోవిందా అంటూ నామస్మరణలతో తన్మయత్వం పొందారు. హనుమంతుడు భగవత్‌భక్తులలో అగ్రగణ్యుడు. ఆంజనేయుడు వేంకటాద్రిరాముని మూపునవహించి తిరువీధులలో దర్శనమివ్వడం భక్తకోటికి ఆనందం కలిగించింది. అంజనీసుతుడు తనను సేవించే భక్తులకు ఆత్మోన్నతి ప్రసాదిస్తున్నాడు. ఈ వాహనసేవలో పెద్ద జీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి దంపతులు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాం తిరెడ్డి, హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ గోపాలకృష్ణారావు, సిఎం పేషీ కార్య దర్శి ఎవి రాజమౌళి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు, సివిఎస్ఒ శ్రీధర్, జెఇఒలుగౌతమి, వీరబ్రహ్మం, అర్చకులు పాల్గొన్నారు.


## ఇడి నోటీసులపై హైకోర్టును ఆశ్రయించిన శిల్పాశెట్టి దంపతులు



**ముంబయి,అక్టోబరు 9:** నగరంలోని జుహూప్రాంతంలోని నివాసస్థలాలు, పావ్నా సరస్సు సమీపంలోని ఫామ్ హౌస్‌ను వెంటనేఖాళీచేయాలని ఈడీ అధికారులు దాఖలుచేసిన నోటీసులపై బాలీవుడ్‌నటి శిల్పాశెట్టి ఆమె భర్త రాజ్‌కుంద్రాలు బాంబే హైకోర్టును ఆశ్రయించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నమోదుచేసిన మనీలాండరింగ్ అభియోగాల్లో భాగంగా వీరి ఆస్తులను జప్తుచేసింది. వెంటనే వీటిని ఖాళీచేయాలని నోటీసులు జారీచేసింది. ఈ పిటిషన్‌ను గురువారం విచారిస్తామని హైకోర్టు ప్రకటించింది. గత సెప్టెంబరు 27వ తేదీ ఈడీ అధికారులు వారి ఆవాసాలనుంచి ఖాళీచేయాలని నోటీసులు జారీచేసారు. ముంబయి జోనల్ ఈడీ కార్యాలయం అధికారులు వీటి స్వాధీనానికి ఉత్తర్వులు జప్తుచేసారు. వీటి విలువ 97.79 కోట్ల రూపాయలుంటుందని తేలింది. రిపు సూదన్ కుంద్రా ఆక్, రాజ్‌కుంద్రాలపేరిట ఈఆస్తులున్నాయి. మనీలాం డరింగ్ నిరోధక చట్టంకింద వీటిని ఈడీ జప్తుచేసింది. మహారాష్ట్ర, ఢిల్లీపోలీసులు దాఖలు చేసిన అనేక ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ అధికారులు ఈదర్యాప్తు చేపట్టారు. వేరియబుల్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు దివంగత అమిత్‌భరద్వాజ్, అజయ్‌భరద్వాజ్, వివేక్ భరద్వాజ్ సింపీ భరద్వాజ్, మహేందర్‌భరద్వాజ్ మరికొందరు ఎంఎల్ఎం ఏజెంట్లపై కేసులునమోదు చేసారు. వీరంతా 2017లో బిట్‌కాయిన్ల రూపంలో 6600 కోట్ల నిధులు సమీకరించినట్లు తేలింది. కల్పబిల్ హామీలతో ప్రజలనుంచి ఈ సొమ్ము వసూలుచేసారని, నెలసరి పదిశాతం రిటర్నులు వస్తాయని వారికి ఆశలు చూపించినట్లు అభియోగాలునమోదుచేసారు. ఈడీ అధికారుల దర్యాప్తులో ఈ బిట్‌కాయిన్ కుంభకోణంలో అమిత్‌భరద్వాజ్‌నుంచి 285 బిట్‌కాయిన్లు రాజ్‌కుంద్రాకు లభించాయని,ఉక్రెయిన్‌లో బిట్‌కాయిన్ మైనింగ్ ఫామ్ ఏర్పాటుకు ఈనిధులు అందినట్లు ఈడీ తన ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది. దర్యాప్తులో భాగంగానే జప్తు చేసిన వారి ఆస్తులన్నింటినీ ఖాళీచేయాలని నోటీసులు జారీచేసింది.

## లద్దాఖ్‌లో ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన గామారే టెలిస్కోప్

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** ఆసియాలోనే అతిపెద్దదైన గామా రే టెలిస్కోప్‌ను లద్దాఖ్‌లో ఆవిష్కరించారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన ప్రాంతంలో ఏర్పాటు చేసింది కూడా ఇదే కావడం విశేషం. 4,300 మీటర్ల ఎత్తులో ఉన్న హాన్లే ప్రాంతంలో అతిపెద్ద ఇమేజింగ్ చెరెన్‌కోవ్ టెలిస్కోప్‌ను ప్రారంభించారు. మేజర్ అట్మాస్ఫియరిక్ చెరెన్‌కోవ్ ఎక్స్‌పరిమెంట్‌గా పిలిచే ఇది ప్రపంచంలోని టెలిస్కోప్‌లలో అత్యంత ఎత్తయినది. ముంబయిలోని బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ ఇసిఐఎల్, ఇతర పారిశ్రామిక సంస్థల సాయంతో దీనిని దేశీయంగా రూపొందించడం విశేషం. అధిక శక్తి గామా రే కిరణాలపై శాస్త్రవేత్తలు అధ్యయనం చేయడానికి ఎంఎసిఇ అబ్జర్వేటరీగా ఉపయోగపడనుంది. కాస్మిక్ కిరణాల పరిశోధనలో ఇది భారత్‌ను ముందంజలో ఉంచనుందని పరిశోధకులు భావిస్తున్నారు. సూపర్‌నోవా, బ్లాక్‌హోల్స్, గామా రేలపై లోతైన అవగాహనకు ఈ అబ్జర్వేటరీ మార్గం సుగమం చేయనుంది. ఇది ప్రారంభానికి ముందే 200 మిలియన్ కాంతి



సంవత్సరాల దూరంలోని గామా కిరణాలను గుర్తించి సత్తా చాటింది. 21 మీటర్ల వ్యాసం, 175 టన్నుల బరువు, 356 చదరపు మీటర్ల రిఫ్లెక్టర్ ఏరియాను కలిగిఉంటుంది. సాధారణంగా గామా కిరణాలు భూ ఉపరితలానికి చేరవు. భూ వాతావరణం వీటిని అడ్డుకుంటుంది. అయితే వాతావరణంతో పరస్పర చర్య ద్వారా ఇవి అధిక శక్తి కణాలను సృష్టిస్తాయి. ఇవి విమానవేగం కంటే అధికవేగంతో ప్రయాణిస్తూ చెరెన్‌కోవ్ రేడియేషన్ విడుదల చేస్తాయి. అబ్జర్వేటరీలోని మిర్రర్లు, కెమెరాలు వీటిని క్యాప్చర్ చేస్తాయి. లద్దాఖ్‌లోని హాన్లే ప్రాంతంలో మేజర్ అట్మాస్ఫియరిక్ చెరెన్‌కోవ్ ఎక్స్‌పరిమెంట్ అబ్జర్వేటరీని ఏర్పాటుచేశారు. ఎన్నో విషయాలను పరిగణనలోకి తీసుకుని ఈ ప్రాంతాన్ని జాగ్రత్తగా ఎంపిక చేశారు. గామా రేలను గుర్తించడానికి అత్యంత తక్కువ లైట్ పొల్యూషన్ ఇక్కడ ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. ఇది అత్యంత ఎత్తయిన ప్రదేశంలో ఉండటంతో ప్రపంచంలోని ఇతర ప్రాంతాల నుంచి కనిపించని మూలాలను గుర్తించడానికి ఇది శాస్త్రవేత్తలకు దోహదపడుతుంది. గామా కిరణాలపై పరిశోధనలు చేసే ఖగోళ శాస్త్రవేత్తలకు హాన్లే ప్రాంతం స్వర్గం లాంటిదని అటామిక్ ఎనర్జీ కమిషన్ ఛైర్మన్ డా.ఎకె మహంతి తెలిపారు. చీకటి ఆకాశం, తక్కువ తేమ, వాయు కాలుష్యం లేని ఈ ప్రాంతం ఎంతో కీలకమని చెప్పారు. ఇలాంటి గామా రే టెలిస్కోప్‌లను ఇక్కడ మరిన్ని ఏర్పాటుచేయవచ్చని ఆయన వెల్లడించారు.

## 'స్వర్ణ' రథంపై 'శేషాద్రివాసుడు'



**తిరుమల,అక్టోబరు 9ప్రభాత వార్తప్రతినిధి:** శేషాచలకొండల్లో సప్తగిరుల్లో కొలువైన శ్రీనివాసుడు బుధవారం సాయంత్రం స్వర్ణమయమైన మహోన్నత రథం అధిరోహించి భక్తులను కటాక్షించాడు. తిరుమలలో జరుగుతున్న శ్రీవేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో ఆరవరోజు బుధవారం సాయంత్రం బంగారుదేవుడు శ్రీదేవిభూదేవిసమేతుడై బంగారు రథంపై భక్తులకు దర్శనమిచ్చాడు. సంధ్యాసమయంలో చల్లటిగాలులు వీస్తుండగా స్వర్ణరథోత్సం ఒక విశిష్టమైన వాహనం. స్వర్ణమయమైన రథం ఆలయం వద్దనుండి బయలుదేరింది. సాయంత్రం 4గంటలకు శ్రీదేవి భూదేవిమలయప్పస్వామి వారిని అర్చకులు విశేషాభరణాలతో అలంకరించారు. విశేషించి దాసభక్తుల నృత్యాలు ఆకర్షణీయంగా కనువిందుచేశాయి. ఈ స్వర్ణ రథోత్సవంలో కల్యాణకట్టమిరాశీదారులు సమర్పించిన ఒక సువర్ణఛత్రాన్ని తొలుత రథంపై అలంకరించారు. భగవంతుడు శైల్య, సుగ్రీవ, మేఘ, పుష్ప, పలహాకా అనే నాలుగు గుర్రాలు పూన్చిన రథమెక్కి విహరించాడు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామల రావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## దక్షిణకొరియా సరిహద్దుమూసేస్తున్న కిమ్



**ప్యాంగ్యాంగ్(ఉత్తరకొరియా), అక్టోబరు 9:** ఉత్తర, దక్షిణకొరియాలమధ్య శత్రుత్వం గురించి ప్రత్యేకించి తెలుసుకోవాల్సిన పనిలేదు. ఒకరిపై ఒకరు నిప్పులు కురిపించుకుంటుంటారు. ఈక్రమంలోనే ఉత్తర కొరియా తన కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. దక్షిణ కొరియా సరిహద్దును శాశ్వతంగా మూసేస్తామని ప్రకటించింది. దక్షిణకొరియాతో తమకున్న సియోల్ సరిహద్దును పూర్తిగా మూసివేసేందుకు నిర్ణయించామని ఆదివారం చర్యలు కొనసాగుతున్నట్లు ఉత్తరకొరియా సైన్యం ప్రకటించింది. అకస్మాత్తుగా సంఘర్షణ తలెత్తకుండాయ ఉఎస్ మిలిటరీకి ముందే సమాచారం ఇచ్చామని వెల్లడించింది. ఉభయకొరియాలమధ్య ఉన్న రోడ్లు, రైల్వేమార్గాలను మూస్తేస్తున్నట్లు ప్యాంగ్యాంగ్ ఒక ప్రకటన విడుదలచేసింది. ఈ చర్యను ప్రధాన సైనిక చర్యగా ఉత్తరకొరియా వివరిస్తోంది. 1991లో ఉత్తరదక్షిణకొరియాల మధ్య జరిగిన ఒక కీలక ఒప్పందాన్ని కిమ్ రాజ్యం రద్దుచేసుకోవాలని భావించింది. అంతేకాకుండా దక్షిణకొరియాను తమ శత్రుదేశాగా ప్రకటించాలని నిర్ణయించింది. పార్లమెంటరీ సమావేశాల్లో అధికారికంగాప్రకటించడమే తరువాయి కానీ సమావేశాలు ప్రస్తుతంముగిసాయి. అందువల్లనే ఉత్తరకొరియా నిర్ణయంపై ఎలాంటి అధికారిక సమాచారం లేదు. ఉత్తరకొరియా ఎలాంటి నిర్ణయం తీసుకుందనే విషయమై స్పష్టతలేదు. ఈక్రమంలోనే దక్షిణకొరియా సరిహద్దును పూర్తిగా మూసేయనున్నట్లు సన్నాహాలు చేస్తోందని ఆదేశ సైన్యం వెల్లడించింది. రోడ్లు, రైలు మార్గాలను నిలిపివేసి బలమైన రక్షణ నిర్మాణాలతో తమ ప్రాంతాలను మరింత పటిష్టపరిచేసుకోనున్నట్లు తెలిపింది. ఈ ఏడాదిజూన్‌లో సరిహద్దును పటిష్టపరిచే పనిలో ఉన్న ఉత్తరకొరియా సైనికులు కొందరు పేలుళ్ల కారణంగా మరణించారు. అదే నెలలో రెండు కొరియాలను కలిపే రైల్వే లైన్లలోని భాగాలను ఉత్తరకొరియా కూల్చివేస్తోందన్న సంకేతాలను గుర్తించినట్లు సియోల్ గూఢచారి సంస్థ తెలిపింది. తమ శత్రుదేశంతో ఉన్న సరిహద్దును పూర్తిగామూసేసి రాకపోకలను నివారించేందుకు ఉత్తరకొరియా చర్యలుచేపడుతున్నట్లు ఈపరిణామాలు స్పష్టంచేస్తున్నాయి.

# బంగ్లాకు చుక్కలుచూపించిన భారత్ బ్యాటర్లు

## 86 పరుగులతేడాతో బంగ్లాజట్టు ఓటమి, 2-0 స్కోరుతో సిరీస్ భారత్ కైవసం

**న్యూఢిల్లీ,అక్టోబరు 9:** ఢిల్లీ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో టి20లో భారత బ్యాటర్లు దుమ్ముదులిపేసారు. టాస్ ఓడి బ్యాటింగ్‌చేసిన భారత్ నిర్ణీత ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 221 పరుగులుచేసింది. 21 పరుగులకే మూడు వికెట్లు నష్టపోయిన భారత్‌ను నితీశ్‌కుమార్‌రెడ్డి, రింకూసింగ్‌లు ఆదుకున్నారు. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు 108 పరుగులుజోడించారు. టీమిండియా యువ ఆల్‌రౌండర్ నితీష్‌కుమార్‌రెడ్డి విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిపోయాడు. తన రెండో అంతర్జాతీయ మ్యాచ్‌లోనే ప్రత్యర్థి బౌలర్లతో ఆడుకున్నాడు. ఈ మ్యాచ్‌లో నితీష్‌కుమార్‌రెడ్డి 34 బంతుల్లో నాలుగుఫోర్లు, ఏడు సిక్స్‌లతో 74 పరుగులుచేసాడు. టీమిండియా మేనేజ్‌మెంట్ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నాడు. ఈ సిరీస్‌తోనే అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రంచేసిన నితీష్‌కుమార్‌రెడ్డి ఒత్తిడి కారణంగా తొలి మ్యాచ్‌లో కొంత తడబడ్డాడు. అయినా టీమ్‌మేనేజ్‌మెంట్ ఆతనికి మరో ఛాన్స్ ఇచ్చింది. ఈ ఛాన్స్‌ను నితీష్‌కుమార్‌రెడ్డి అందిపుచ్చుకుని చెలరేగిపోయాడు. 41పరుగులకే మూడు వికెట్లు నష్టపోయి కష్టాల్లోపడిన భారత్ జట్టును తనదైన బ్యాటింగ్‌తో ఆదుకున్నాడు. క్రీజులో కుదురుకునేందుకు కొంత సమయం తీసుకున్న నితీశ్‌కుమార్‌రెడ్డి తర్వాత ఆకాశమే హద్దుగాచ ఎలరేగిపోయాడు. మహ్మదుల్లావేసిన 9వ ఓవర్‌లో లాంగాన్‌దిశగా భారీ సిక్సర్‌బాది




హిట్టింగ్‌మొదలుపెట్టిన నితీశ్‌కుమార్‌రెడ్డి రిషద్ హుస్సేన్‌బౌలింగ్‌లోమరోరెండు భారీ సిక్సర్లు బాదాడు. ముస్తాఫిజుర్ బౌలింగ్‌లోమరో సిక్స్‌కొట్టిన నితీశ్ టస్కిన్ అహ్మద్ బౌలింగ్‌లో బౌండరీ బాది 27 బంతుల్లోనే తొలి అర్ధసెంచరీపూర్తిచేసాడు. తర్వాత మరింత ధాటిగా ఆడాడు. మెహదీహసన్ వేసిన 13వ ఓవర్‌లో వరుసగా 6,4,2,6,6 బాది 26 పరుగులుచేసాడు. భారీ షాట్ ఆడే నరకమంలో క్యాచ్‌ఔట్‌గా వెనుదిరిగాడు. నితీశ్‌కుమార్‌రెడ్డితో పాటు టి20 సెన్సేషన్ రింకూసింగ్ 29 బంతుల్లో ఐదుఫోర్లుమూడు సిక్సలతో 53 పరుగులుచేసాడు. భారత్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 221పరుగుల భారీస్కోరుచేసింది. భారీ లక్ష్యఛేదనలో బంగ్లాదేశ్ 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 135 పరుగులుమాత్రమే చేయగలిగింది. మహ్మదుల్లా 41 పరుగులుచేసి టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. పర్వేజ్ హుస్సేన్ 16, లిటన్‌దాస్ 14, నజ్ముల్ శాంటో 11, తౌహిద్ హృదయ్ రెండు, మెహిదీ హసన్ మిరాజ్16 పరుగులుచేసారు. భారత బౌలర్లలో నితీశ్ రెండుచక్రవరినత రెండు,అర్ష్‌దీప్, సుందర్, అభిషేక్, మయాంక్, పరాగ్ తలో వికెట్‌తీసారు. ఈ విజయంతో మూడు టి20ల సిరీస్‌ను భారత్ ఒకమ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో కైవసంచేసుకుంది. మూడో టి20 శనివారం 12వ తేదీ హైదరాబాద్ వేదికగా జరుగుతుంది.

## 'గజవాహనంపై గజరాజరక్షకుడు'



**తిరుమల,అక్టోబరు 9 ప్రభాత వార్తప్రతినిధి:** శక్తివంతమైన గజాన్ని వాహనంగా చేసుకుని గజేంద్రమోక్షకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరుడు బుధవారం రాత్రి ఊరేగాడు. ఏడుకొండలస్వామికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో ఆరవరోజు బుధవారం రాత్రి గజవాహనంపై మలయప్పస్వామి భక్తులకు దర్శనమిచ్చాడు. ఆలయ మాఢవీధుల్లో ప్రదక్షణగా వచ్చి భక్తుల నుండి కర్పూర హారతులందుకున్నారు. రాజుల పట్టాభిషేకసమయంలో గజాధిష్టితులను చేసి ఊరేగిస్తారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామల రావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయడిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు పాల్గొన్నారు.

## రైలు పట్టాలపై సిమెంటు దిమ్మెలు.. ఢీ కొట్టిన గూడ్స్ రైలు



**లక్నో, అక్టోబరు 9:** రైలు ప్రమాదాలే లక్ష్యంగా ఇటీవల వరుసగా వెలుగు చూస్తోన్న ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా ఉత్తరప్రదేశ్‌లో ఇటువంటి ఘటనే మరోసారి చోటుచేసుకుంది. రాయబరేలీలోని రైల్వే ట్రాక్‌పై ఉంచిన సిమెంట్ దిమ్మెలను గూడ్స్ రైలు ఢీకొట్టింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్ రాయబరేలీలోని లక్ష్మీపూర్‌లో గూడ్స్ రైలు పట్టాలపై ఉన్న సిమెంటు దిమ్మెలను ఢీకొట్టింది. ఈ ఘటనలో పెద్దగా నష్టం వాటిల్లలేదని తెలిపారు. ఈ దిమ్మెలను సమీప పొలం నుంచి దుండగులు తీసుకొచ్చి పెట్టి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. దీనిపై ఆర్‌పీఎఫ్ అధికారులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గత నెల రోజులుగా ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ నుంచి వచ్చే రైళ్లకు ఇటువంటి ఘటనలు చోటుచేసుకోవడం గమనార్హం. ఇటీవల యూపీలోని లలిత్‌పూర్‌లో రైల్వేట్రాక్‌పై ఇనుప రాడ్‌లను ఉంచి రైలు పట్టాలు తప్పేందుకు ప్రయత్నించిన నిందితుడిని గత వారం పోలీసులు అరెస్టు చేశారు. ఇక, కాన్పూర్‌లోని రైలు పట్టాలపై గ్యాస్ సిలిండర్‌ను గుర్తించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. మధ్యప్రదేశ్‌లోని బుర్హాన్‌పూర్‌లో ఆర్మీ సిబ్బంది ప్రయాణిస్తున్న రైలును పేల్చేందుకు ప్రయత్నాలు జరిగాయి. రైల్వే ట్రాక్‌పై ఉంచిన పేలుడు పదార్థాలను అధికారులు గుర్తించారు. గుజరాత్‌లోని బొటాడ్‌లో పట్టాలపై ఇనుప ముక్కను ఉంచిన ఇద్దరు వ్యక్తులను అధికారులు అరెస్టుచేశారు. ఇలా ఉండగా వరుస ఘటనలతో నేపథ్యంలో అనేక సందర్భాల్లో లోకో పైలెట్లు అప్రమత్తంగా ఉండటంతో త్రుటిలో ప్రమాదాలు తప్పాయి. ఈ వరుస ఘటనలతో ఆర్‌పీఎఫ్, జీఆర్పీ పోలీసులు రైల్వే ట్రాక్‌లపై ఫుట్ పెట్రోలింగ్‌ను పెంచారు.

# మూసీ పరీవాహక ప్రజలను బాగు చేస్తాం

**మంచి హైదరాబాద్‌ను అందించేందుకే మూసీ ప్రక్షాళన**

**బస్తీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించండి, అభివృద్ధి విజన్ వివరించండి**

**అధికారులకు దిశానిర్దేశం చేసిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సమీక్ష**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు9:** మురికతో నిండిపోయి ఉన్న మూసినిబాగు చేసినట్లే మూసి పరివాహక ప్రాంతంలో నివసించే ప్రజల జీవితాలను బాగు చేయడానికి మూసి ప్రక్షాళన అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలు,అభివృద్ధి సంబంధించిన విజన్‌ను మూసి పరివాహక ప్రాంతాల వాసులకు వివరించాలని రాష్ట్ర డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులకు దిశానిర్దేశం చేశారు. బుధవారం సచివాలయంలో మూసి రివర్ ఫ్రంట్ రిహబిటేషన్ మున్సిపల్ ఉన్నతాధికారులు, హైదరాబాద్, రంగారెడ్డి,మేడ్చల్ జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మూసి పరివాహక ప్రాంతంలో దోమలు, ఈగలు, దుర్గంధంతో దుర్భరమైన జీవితాలు గడుపుతున్న ప్రజలను గత ప్రభుత్వం మాదిరిగా గాలికి వదిలేయకుండా బాధ్యత కలిగిన ప్రభుత్వంగా వారికి ఏ సాయం చేయడానికైనా సిద్దంగా ఉన్నామన్నారు. హైదరాబాద్ నగరంలో ఉన్న మూసిని ఒక ఆస్తిగా వాడుకోవాల్సి ఉండగా డ్రేనేజీ కాలువ లాగా వదిలేశామన్నారు. మూసి పరివాహక ప్రాంతానికి దగ్గరలో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఇండ్లను నిర్మాణం చేసి ఇస్తామన్నారు. ఇంటర్నేషనల్ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసి మూసి పరివాహక ప్రాంతంలో ఇండ్లు కోల్పోతున్న పిల్లలకు మెరుగైన విద్యను అందిస్తామన్నారు. మూసి పరివాహక ప్రజలను బాగు చేస్తామని, మూసి పునర్జీవం భవిష్యత్తు తరాల కోసమే తప్పా ఇందులో తమకు ఎలాంటి వ్యక్తిగత అజెండా లేనేలేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ ముఖ్యకార్యదర్శి దాన కిశోర్, జిహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, కలెక్టర్లు అనుదీప్, శశాంక్, గౌతమ్, డిప్యూటి సిఎం సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు ఉన్నారు.

# 20 కిలోవాట్లు దాటితే బాదుడే

## ఆదాయం కోసం విద్యుత్ డిస్కంల అడ్డదార్లు

## అపార్ట్‌మెంట్లకు ట్రాన్స్‌ఫార్మర్లు, డిపాజిట్ల భారం

**హైదరాబాద్, అక్టోబరు, 9 ప్రభాతవార్త:** ఆదాయం పెంచుకునేందుకు తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు అడ్డదారిలు పడుతున్నాయి. ఆదాయానికి, వ్యయానికి మధ్య భారీ వ్యత్యాసం పెరగడంతో అదనపు ఆదాయంపై దృష్టిసారించాయి. దీంతో అదనపు లోడుకు అదనపు వడ్డింపు విధానాన్ని అమలు చేయడం ప్రారంభిచాయి. ఇందులో భాగంగా విద్యుత్ వాడకం లోడును పరిగణలోకి తీసుకుని అదనంగా వినియోగిస్తున్న వినియోగదారులపై భారం మోపేందుకు సిద్ధమయ్యాయి. ఇదుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నాయి. ఏ మేరకు లోడు వినియోగిస్తున్నారనే విషయమై విద్యుత్ పంపిణీ సంస్థలు క్షేత్ర స్థాయిలో పటిష్టమైన పర్యవేక్షణ చేస్తున్నాయి. ప్రతీ ఎలక్ట్రికల్ పోల్, ట్రాన్సార్మర్‌ను జీపీఎస్‌తో అనుసంధానం చేసి వాటిపై ఎంత లోడు వినియోగిఉన్నారనేదాన్ని గుర్తిస్తున్నాయి. గతంలో ఫ్యాను, లైట్లు, ఫ్రిజు తదితర వాటి ఆధారంగా వినియోగించే లోడుకు విద్యుత్ పంపిణీ సంస్థల అధికారులు ఫీజు కట్టించుకున్నారు. అయితే ఇటీవల కాలంలో ఏసిలు, వాషింగ్ మిషన్లు, గీజర్లు వంటి వాటిని వినియోగించడంతో విద్యుత్ కనెన్షన్లపై లోడు పెరుగుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఇప్పటి వరకూ పట్టించుకోని డిస్కంలు ఇప్పుడు వాటన్నింటికీ అదనపు లోడుకు ఫీజు వసూలు చేసేందుకు సిద్ధమయ్యాయి.

## ప్రజాస్వామిక తెలంగాణ నినాదంతో ఏర్పడిందే 'తెలంగాణ ప్రజాఫ్రంట్'

**ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక కన్వీనర్ ప్రొఫెసర్ హరగోపాల్**

**హైదరాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త:** ప్రజాస్వామిక తెలంగాణ నినాదంతో ఏర్పడిందే 'తెలంగాణ ప్రజాఫ్రంట్' అని వక్తలు పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఉద్యమం ద్వారా సాధించుకోవాలనిగాని, నమ్మిన ఉద్యమకారులు, ఉద్యమసంస్థలు, ప్రజాస్వామికవాదులు కలిసి ఈ ఫ్రంట్‌ను ఏర్పాటు చేశారని, ఈ ఫ్రంట్‌కు ప్రజాయుద్ధనౌక గద్దర్ మొదటి అధ్యక్షుడిగా ఎన్నుకోబడడం జరిగిందని సమావేశంలో వక్తలు పేర్కొన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో 'తెలంగాణ ప్రజాఫ్రంట్ ఆవిర్భావ సభ జరిగింది. ఈ సందర్భంగా అమరులను స్మరించుకుంటూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఫ్రంట్‌కు ఆకుల భూమయ్య, పులిమామిడి మద్దిలేటిలు అధ్యక్షులుగా కొనసాగి అమరులైనారని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణలో ప్రజాస్వామిక హక్కుల్ని, ప్రజల ఆకాంక్షల అమలుకై పోరాడుతున్నామని, నేటి పాలకుల ప్రజావ్యతిరేక పాలన, విధానాలను ప్రశ్నిస్తూ, ప్రజాస్వామిక హక్కులకై ప్రజలందరు ఫ్రంట్‌లో భాగమై పోరాడుతున్నారని వివరించారు. ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ రామచంద్రా నాగభూషణం, అంబయ్య, ముత్యాన్ని యాదవ్, రాంబాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఫ్రంట్ కోకన్వీనర్ ఎం. సంజీవరావు స్వాగతం పలకగా స్వాగతోపన్యాసాన్ని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక కన్వీనర్ ప్రొఫెసర్ హరగోపాల్ నిర్వహించారు. 'ప్రజాస్వామిక తెలంగాణ-తెలంగాణ ప్రజాఫ్రంట్ అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధ్యక్షుడుప్రొఫెసర్ కాశీం ప్రసంగించారు.

# ఉగ్రవాదుల భూగర్భ స్థావరాలను బంకర్ బస్లర్ బాంబులతో ధ్వంసం చేస్తున్న ఇజ్రాయెల్

**హిజ్బుల్లా చీఫ్ నస్రల్లా మొదలుకొని పలువురు టాప్ కమాండర్ల హత్యకు ఈ బాంబులను ఎంచుకున్న వైనం**

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు బంకర్ బస్టర్ బాంబుల గురించే చర్చ జరుగుతోంది. 24 ఏళ్ల క్రితం అమెరికాపై అల్‌ఖైదా ఉగ్రవాదులు విమానాలను హైజాక్ చేసి దాడులకు దిగి మారణహోమం సృష్టించిన తరువాత ప్రతీకారంగా అమెరికా దళాలు ఆఫ్ఘనిస్తాన్‌లోని ఉగ్రవాదుల స్థావరాలను ధ్వ ంసం చేసేందుకు బంకర్ బస్టర్ బాంబులు వాడాయి. ఆఫ్ఘనిస్తాన్‌లోని కొండలు, గుట్టల అడుగు భాగాన, భూమిలోపల ఐదారు అంతస్తుల అడుగున అల్‌ఖైదా ఉగ్రవా దులు స్థావరాలను ఏర్పాటు చేసుకోగా వీటిని సమూలంగా నాశనం చేసేందుకు అమెరికా బంకర్ బస్టర్ బాంబులను వేల సంఖ్యలో ప్రయోగించింది. అప్పట్లో ఈ బా ంబుల గురించి తొలిసారిగా చర్చ జరిగింది. ఆ తరువాత సిరియా సహా పలు దేశాల్లో ఉగ్రవాదుల స్థావరాలను నాశనం చేసేందుకు అమెరికా ఈ బాంబులను వాడిం ది. అయితే తాజాగా లెబనాన్ రాజధాని బీరుట్‌లో గల హిజ్‌బుల్లా స్థావరాలు భూగర్భంలో వుండగా వీటిని నాశనం చేసేందుకు ఇజ్రాయిల్ ఇదే బంకర్ బస్టర్ బాంబులను పదుల సంఖ్యలో ప్రయోగించింది. లెబనాన్‌లోని హిజ్‌బుల్లా స్థావరాలను తాము సమూలంగా నాశనం చేసేవరకు యుద్ధం ఆపబోమని ఇజ్రాయిల్ ప్రకటించ డం తెలిసిందే. ఈ క్రమంలో వారం రోజుల క్రితం ఇజ్రాయిల్ వైమానిక దళంలోని సూపర్ కమాండో విభాగం లెబనాన్‌లోని హిజ్‌బుల్లా స్థావరాలు వున్న ప్రాంతం లో వరుసగా బంకర్ బస్టర్ బాంబులను జారవిడిచి ఆ సంస్థ అధిపతి హసన్ నస్రల్లాను, అతని కుమార్తెను ఇంకొందరు ప్రముఖులను అంతమొందించింది. నస్రల్లా రెండు దశాబ్దాలుగా ఇ జ్రాయిల్ హిట్ లిస్టులో వుండగా అతను పలానా చోట వున్నట్లు పక్కాగా సమాచారం సేకరించిన ఇజ్రాయిల్ ఆ తరువాత అతను దాగిన భూగర్భ స్థావరం 60 అడుగుల లోతులో వున్న విషయాన్ని పక్కాగా తెలుసుకుని బాంబులు జార విడిచింది. ఇందుకోసం ఇజ్రాయిల్ ఏకంగా సెకనుకు ఒక బాంబు పడేలా వ ంద బాంబులను జార విడిచిందని అంతర్జాతీయ మీడియా సంస్థలు చెబుతున్నాయి. ఒక్కో బాంబులో వెయ్యి కిలోల పేలుడు పదార్థం వుంది. ఈ లెక్కన నస్రల్లా దా గివున్న స్థావరంపై లక్ష కిలోల పేలుడు పదార్థాలు కలిగిన బాంబులను ఇజ్రాయిల్ జార విడిచింది. దీని తరువాత లెబనాన్‌లోని హిజ్‌బుల్లా భూగర్భ స్థావరాలను ఇ జ్రాయిల్ బంకర్ బస్టర్ బాంబులచేత వరుసగా ధ్వంసం చేయసాగింది



బుధవారం విజయవాడలో దుర్గమ్మ ఆలయంలో వేదపండితుల ఆశీర్వచనాలు అందుకుంటున్న ఏపి సిఎం చంద్రబాబు కుటుంబం



దుర్గమ్మకు పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఏపి డి.సిఎం పవన్ కల్యాణ్

10-9-TERA PAGE 8:10-9-TERA PAGE 8.qxd 10/9/2024 8:44 PM Page 1



# ఈ నెల 18న 'లవ్ రెడ్డి'

గీతాన్స్ ప్రొడక్షన్స్, సెహెరి స్టూడియో, ఎమ్జీఆర్ ఫిల్మ్స్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం లవ్ రెడ్డి. అంజన్ రామచంద్ర, శ్రావణి రెడ్డి హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా హృద్యమైన ప్రేమకథగా నూతన దర్శకుడు స్మరన్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రొడ్యూసర్స్ సునంద బి.రెడ్డి, రవీందర్ జి, మదన్ గోపాల్ రెడ్డి, నాగరాజ్ బీరప్ప, ప్రభంజన్ రెడ్డి, నవీన్ రెడ్డి లవ్ రెడ్డి చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సుమ, సున్మిత, హరీష్, బాబు, రవి కిరణ్, జకరియా సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా లవ్ రెడ్డి సినిమా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. లవ్ రెడ్డి సినిమా నుంచి సెకండ్ సింగిల్



ప్రాణంకన్నా..లిరికల్ సాంగ్ రిలీజ్‌చేశారు. ప్రముఖగాయకుడు కైలా ఖేర్ పాడిన ఈ హార్ట్ బ్రేకింగ్ ఎమోషనల్ సాంగ్ మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుంటోంది. ప్రిన్స్, హెన్రీ కంపోజ్ చేసిన ఈ పాటకు కృష్ణ కాంత్ లిరిక్స్ అందించారు. ప్రాణంకన్నా ప్రేమించినా..ఆ ప్రేమనేతెంచావుగా.. అంటూ ప్రేమికుడి బాధను వ్యక్తం చేస్తూ సాగు తుందీ పాట. ప్రాణంకన్నా..పాటకు లవ్‌రెడ్డి మూవీ లో ఎంతో ఇంపార్టెన్స్ ఉండనుంది.

# 'వేట్టయన్ ది హంటర్' టైటిల్‌పై వివరణ

సూపర్ స్టార్ రజనీకాంత్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం వేట్టయన్-ది హంటర్. దసరా సందర్భంగా అక్టోబర్ 10న రిలీజ్ అవుతుంది. టిజె. జ్ఞానవేల్ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ సంస్థ బ్యానర్‌పై సుభాస్కరన్ ఈ సినిమాను నిర్మించారు. సురేష్ ప్రొడక్షన్స్‌తో కలిసి ఏసియన్ సునీల్, దిల్ రాజు ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఇక ఈ సినిమాను సీడెడ్ ఏరియాలో శ్రీ లక్ష్మీ మూవీస్ రిలీజ్ చేస్తోంది. ఈ క్రమంలో బుధవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో నిర్మాత సురేష్ బాబు మాట్లాడుతూ, వేట్టయన్ ది హంటర్ సినిమాను నేను, ఏసియన్ సునీల్, దిల్ రాజు కలిసి తెలుగులో రిలీజ్ చేస్తున్నాం. ఈ మూవీ మెయిన్ టైటిల్ ది హంటర్. అన్ని భాషల్లోనూ వేట్టయన్ ది హంటర్ అని రిలీజ్ చేస్తున్నారు. హంటర్ అనేదే ఈ చిత్రంలోని మెయిన్ పాయింట్. ఈ చిత్రంలో రజని కాంత్, అమితాబ్, ఫాహద్, రానా, మంజు వారియర్ ఇలా భారీ తారాగణం కనిపిస్తుంది. టిజె జ్ఞానవేల్ సెన్సిబుల్ డైరెక్టర్. ఇందులో రజనీకాంత్ కొత్తగా కనిపిస్తారని అనిరుధ్ కూడా చెబుతున్నారు. డబ్బింగ్ చిత్రాలంటే ఒకప్పుడు చిన్న చూపు ఉండేది. కానీ ఇప్పుడు అన్ని చిత్రాలు అన్ని భాషల్లోకి వెళ్తోంది. మనం అన్ని భాషల చిత్రాలను ఎంకరేజ్ చేస్తున్నాం. అందరూ సినిమాలను థియేటర్లకు వచ్చి చూడాలనే అనుకుంటున్నాం అన్నారు. దిల్ రాజు మాట్లాడుతూ, లైకా ప్రొడక్షన్స్‌లో వచ్చిన ఈ చిత్రాన్ని మేం ముగ్గురం కలిసి రిలీజ్ చేస్తున్నాం. తెలుగులో వేటగాడు అనే టైటిల్‌ను పెట్టాలని అను కున్నారు. కానీ ఆ టైటిల్ వేరే వాళ్లకి ఆల్రెడీ ఉంది. తమిళంలోనూ ఒకప్పుడు కేవలం తమిళ టైటిల్స్ మాత్రమే పెట్టాలని అనుకున్నారు. కానీ ఇప్పుడు అంతా మారిపోతోంది. సినిమా గ్లోబల్‌గా ఎదిగింది. వేరే భాషల్లో అనువాద టైటిల్స్ దొరికితే పెడుతున్నారు. లేదంటే ఒకే టైటిల్‌ను అన్ని భాషల్లోనూ రిలీజ్ చేస్తున్నారు. ఒకే టైటిల్‌తో ఉంటే చాలా బెనిఫిట్స్ ఉంటాయి. ఏ టైటిల్ పెట్టినా కూడా సినిమా



బాగుంటేనే ఆడియెన్స్ చూస్తారు అన్నారు. రానా దగ్గుబాటి మాట్లాడుతూ, సినిమా అనే దానికి భాష లేదు.. హద్దుల్లేవు. కథను బట్టి ఈ చిత్రం ఎక్కడికైనా వెళ్లొచ్చు. ఇప్పటి వరకు రజినీకాంత్ చేసిన అన్ని సినిమాల్లోకెల్లా వేట్టయన్ చాలా భిన్నంగా ఉంటుంది. ఈచిత్రం భారీ తారాగణం తో వస్తోంది. రజినీకాంత్, అమితాబ్, ఫాహద్, మంజు వారి యర్ ఇలా అన్ని పాత్రలు అద్భుతంగా ఉంటాయి.



# చందూమొండేటి,అభిషేక్ అగర్వాల్‌లకు నేషనల్ అవార్డ్

70వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవం అట్టహాసంగా జరిగింది. ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా కార్తికేయ 2 జాతీయ అవార్డ్ గెలుపొందిన విషయం విదితమే. బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. 2022కి గానూ ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా నేషనల్ అవార్డ్ గెలుచుకుంది. ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో జాతీయ అవార్డుల ప్రదానోత్సం జరిగింది. కార్తికేయ 2 డైరెక్టర్ చందూ మొండేటి, నిర్మాత అభిషేక్ అగర్వాల్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతలు మీదుగా జాతీయ అవార్డును స్వీకరించారు.



రష్మిక మందన్న నయా లుక్

# 'జిగ్రా' ప్రీ రిలీజ్ ఈవెంట్

ఆలియా భట్, వేదాంగ్ రైనా ప్రధాన పాత్రల్లో నటించిన జిగ్రా చిత్రం అక్టోబర్ 11న రిలీజ్ కాబోతోంది. జిగ్రా చిత్రాన్ని తెలుగులో ఏసియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా రానా విడుదల చేస్తున్నారు. పాన్ ఇండియా డైరెక్టర్ ఎస్.ఎస్.రాజమౌళి, గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌లు విడుదల చేసిన జిగ్రా తెలుగు ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంది. ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్, రానా దగ్గుబాటి, సమంతలు ముఖ్య అథితులుగా విచ్చేశారు. త్రివిక్రమ్, సమంత చేతల మీదుగా బిగ్ టిక్కెట్ లాంచ్ చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఆలియా భట్ మాట్లాడుతూ, నేను మెసెజ్ చేసిన వెంటనే వచ్చిన త్రివిక్రమ్‌కి థాంక్స్. మీరు మాట్లాడిన ప్రతీ మాట గుండెల్ని తాకింది. ఆన్ స్క్రీన్‌లో సమంత రియల్ హీరో. సమంత తన నటనతో సినిమా పరిశ్రమలో నిలబడ్డారు. సమంతకు, నాకు సరిపోయే కథను త్రివిక్రమ్ రాస్తే బాగుంటుందనిపిస్తోంది. త్రివిక్రమ్ మాట్లాడుతూ నాకు ఇష్టమైన ఇద్దరు హీరోయిన్లు ఆలియా, సమంత ఇక్కడే ఉన్నారు. రజనీకాంత్‌కి అన్ని భాషల్లో ఫ్యాన్స్ ఉన్నారు. ఆ తర్వాత సమంతకే ఉన్నానిపిస్తుంది. జిగ్రా ట్రైలర్ చూస్తే, థియేటర్‌కు వచ్చి సినిమా చూడు అని పిలిచినట్లుగా అనిపించింది. జిగ్రా కోసం ఆలియా ఎంత కష్టపడ్డారో ట్రైలర్ చూస్తే అర్థం అవుతోంది. ఈ మూవీ కోసం ఫిజికల్‌గానూ కష్టపడ్డారు. కొన్ని సార్లు ట్రైలర్ చూస్తేనే సినిమా సూపర్ హిట్ అని చెప్పొచ్చు అన్నారు సమంత మాట్లాడుతూ,



ఆలియా నటన అంటే నాకు చాలా ఇష్టం. హీరోయిన్లుగా మాపై కొంత బాధ్యత ఉంటుంది. అమ్మాయిలు వారి జీవితాలకు వాళ్లే హీరోలు అని చెప్పేందుకు అప్పుడప్పుడు ఇలాంటి కథలు చెప్పాల్సి వస్తుంది. ఆలియా ఒకవైపు నటిస్తూనే, మరోవైపు సినిమాలు నిర్మిస్తూ ఉన్నారు. రాహుల్‌తో 15యేళ్ల బంధం,త్రివిక్రమ్‌తో మూడు చిత్రాలు చేశాను. సురేష్ ప్రొడక్షన్స్ నుంచి నాకు మంచి చిత్రాలు వచ్చాయి. వీళ్లంతా నా జిగ్రాలు అన్నారు. రానా మాట్లాడుతూ బాహుబలి కోసం ధర్మ ప్రొడక్షన్ ముందడుగు వేసింది. ఆలియా సేన జిగ్రాతో మరింత ఎక్కువ అవ్వాలని కోరుకుంటున్నాను. సమంతతో ఓ బేబీ చేశాం. వాసన్ బాలాకు ఆల్ ది బెస్ట్ అన్నారు. రాహుల్‌రవీంద్రన్ మాట్లాడుతూ, సమంత, ఆలియా వంటి నటీనటులు ఉండడం అదృష్టం. ఈ కథకు ఓకే చెప్పే టైంలో సమంతతోనే ఉన్నాను. నా జీవితంలో మంచి జరిగే ప్రతీ సందర్భంలో సమంత ఉంటుంది. ఆలియా భట్ అద్భుతమైన నటి. ఆమెతో నటించడం ఆనందంగా ఉంది అన్నారు. వేదాంగ్ రైనా మాట్లాడుతూ ఇక్కడకు రావడం ఇదే మొదటి సారి. తెలుగు ఆడియెన్స్ ఎంతో గొప్పగా స్వాగతిస్తున్నారు. జిగ్రాతో సిల్వర్ స్క్రీన్ మీదకు ఎంట్రీ ఇస్తున్నాను. అలియా నాకు ఎంతగానో సపోర్ట్‌గా నిలిచారు.

# ఎంటర్‌టైన్‌మెంట్ మూవీ 'విశ్వం' హీరో గోపీచంద్

మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల ఫస్ట్ కొలాబరేషన్‌లో వస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ విశ్వం. కావ్యా థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్‌పై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. దోనేపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. దసరా కానుకగా అక్టోబర్ 11న సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో గోపీచంద్ విలేకరుల సమావేశంలో విశ్వం మూవీ విశేసాలను పంచుకున్నారు.

**శ్రీనువైట్ల ఈ కథ నేరేట్ చేసినప్పుడు మీ ఇనిషియల్ ఫీలింగ్ ఏమిటి?**

శ్రీనువైట్లతో సినిమా చేయాలని చాలా బ్యాక్ అనుకున్నాం. గతంలో ఓ రెండు లైన్స్ చెప్పారు. అవి బావున్నాయి. తర్వాత విశ్వం కథ లైన్‌గా చెప్పారు. పాయిం ట్, గ్రాఫ్‌గా చాలా బావుంది. ఇందులో అన్నీ చక్కగా కుదురుతాయనిపించింది. తర్వాత అన్నీ తన స్టయిల్‌కి తగ్గట్టుగా చేసుకోవడానికి ఆయన ఏడు నెలలు సమయం తీసుకొని విశ్వం కథని ఫాం చేరు.

**విశ్వం షూటింగ్‌లో మిమ్మల్ని ఎక్సయిట్ చేసిన ఎలిమెంట్స్ ఏమిటి?** శ్రీనువైట్లతో వర్క్ చేయడం ఎక్సైటింగ్ అనిపించింది. 24 అవర్స్ ఆయన సినిమా తప్పితే వేరేది ఆలోచించరు. ఆయనికి సహజంగా కోపం రాదు. ఒక ఆర్టిస్ట్‌కి కంఫర్ట్ జోన్ ఇచ్చి కావాల్సిన పర్ఫార్మెన్స్‌ని రాబట్టుకోవడంలో ఆయన మాస్టర్. ఆఫ్టర్ లౌక్యం తర్వాత అంత మంచి ఎంటరైట్‌మెంట్ విశ్వంలో కుదిరింది.

**ఇందులో ట్రైన్ ఎపిసోడ్ హైలెట్‌గా ఉంటుందని విన్నాం?** శ్రీను వైట్ల వెంకీ సినిమాలో పాపులర్ ట్రైన్ ఎపిసోడ్ ఉంది కాబట్టి డెఫినెట్‌గా ఆయన నుంచి మరో ట్రైన్ ఎపిసోడ్ వస్తుందంటే కంపారిజన్ ఉంటుంఇ. అయితే అది వేరే జోనర్. ఇది వేరే జోనర్. అయితే ఈ కంపేరిజన్‌కి విశ్వం ట్రైన్ సీక్వెన్స్ రీచ్ అవుతుంది.



**విశ్వం యాక్షన్ ఎలా ఉంటుంది?**

యాక్షన్ డిజైన్ రవివర్మ చేశారు. ఒక స్లీక్ యాక్షన్‌గా చేద్దామని అనుకున్నారు. ఇందులో యాక్షన్ చాలా ఇంపాక్ట్ ఫుల్‌గా ఉంటుంది.

ఇందులో పాప చుట్టూ కథ ఉంటుందా?

బేసిక్‌గా ఇది హీరో స్టోరీ. పాపది కూడా వన్ ఆఫ్ ది మెయిన్ క్యారెక్టర్. పాపకి ఏడేళ్లు ఉంటాయి. కానీ పెర్ఫార్మెన్స్ చాలా అద్భుతంగా చేసింది. ఆపెర్ఫామెన్స్ చూసిషాక్ అయ్యాను. ఆ పాప కూడా ఈ సినిమాకి చాలా ప్లస్.

**యాక్షన్ కామెడీ రెండు డిఫరెంట్ జోనర్స్ కదా..ఆ రెండిని ఎలా బ్లెండ్ చేశారు?**

శ్రీను వైట్ల సినిమాల్లో కామెడీతో పాటు యాక్షన్ కూడా చాలా అద్భుతంగా బ్లెండ్ అయి ఉంటుంది. ఆయన ఈ రెండింటిని పర్ఫెక్ట్ బ్లడ్‌తో తీసుకొస్తారు. మనం చెప్పాలనుకున్న కథని ఎంటర్‌టైన్‌మెంట్‌గా చెప్తే ఆడియన్స్ చక్కగా రిసీవ్ చేసుకుంటారని ఆయన నమ్మకం. అలాగే ఆయన సక్సెస్ అయ్యారు.

**విశ్వం టైటిల్ గురించి?** ఇందులో నా క్యారెక్టర్ పేరు విశ్వం. అయితే రెండు అక్షరాలు ఉన్న టైటిల్ నా సెంటిమెంట్ అనుకుంటారేమో అని శ్రీను వైట్లకి చెప్పాను. అయితే ఈ సినిమాకి విశ్వం టైటిల్ యాప్ట్ అని ఆయన చెప్పారు.

**ఇందులో హైలెట్ అవుతాయనుకునే క్యారెక్టర్స్ ఏమిటి?**

పృథ్వీ క్యారెక్టర్, వెన్నెల కిషోర్ క్యారెక్టర్, నరేష్ క్యారెక్టర్, ప్రగతి క్యారెక్టర్, హీరోయిన్ ఫ్యామిటీ ట్రాక్..ఇవన్నీ చాలా బాగుంటాయి.

**ఇది శ్రీను వైట్ల కం బ్యాక్ ఫిల్మ్ అవుతుందని చాలా కాన్సిడెంట్‌గా చెప్పారు కదా?**

సినిమా చూసే చెప్పాను. సినిమా చాలా బాగా వచ్చింది. అందుకే అంత కాన్ఫిడెంట్‌గా చెప్పాను. డెఫినెట్ శ్రీనువైట్ల గారి పర్ఫెక్ట్ మార్క్ ఇందులో కనిపిస్తుంది. ఆయన మార్క్ పంచస్ ఉంటాయి.

**హీరోయిన్ కావ్య థాపర్ గురించి?** ఇందులో చాలా మంచి క్యారెక్టర్ చేసింది. హీరోతో ట్రావెల్ అయ్యే క్యారెక్టర్. చాలా బాగా చేసింది.

**ఈ సినిమాలో మెమరబుల్ మూమెంట్స్, మీరు ఫేస్ చేసిన ఛాలెంజెస్ ఏంటి?** కొంత ఎపిసోడ్ మనాలిలో మైనస్ 15 వద్ద షూట్ చేశాం. ఆ కండీషన్‌లో షూటింగ్ చేయడం చాలా టఫ్. చేతులు వంకర్లు పోయావే. అలాగే ఒక మెలోడియస్ సాంగ్ ఉంది.

**ఇందులో సోషల్ మెసేజ్ ఉందా?** ఇండియాలో జరుగుతున్న ఒక ఇష్యూని అండర్ కరెంట్‌గా చెబుతూ లాస్ట్‌లో ఏమిటనేది చెప్తాం. అది ఎంటర్‌టైన్మెంట్ వేలో ఉంటుంది.

**నిర్మాతల గురించి?** ప్రొడ్యూసర్స్ ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా సినిమాని నిర్మించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ రావడం సినిమాకి మరింత ప్లస్ అయింది.

**మ్యూజిక్ గురించి?** చేతన్ భరద్వాజ్ సౌండింగ్ చాలా బావుంది. పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. బిజిఎం కూడా అదరగొట్టాడు.

**ఒక్క సెకన్ కూడా బోర్ కొట్టదని చెప్పారు?** సినిమా చాలా బావుంది. చూసినంతసేపు నవ్వుతూనే ఉంటారు. థియేటర్‌లో రెండున్నర గంటల పాటు ఆడియన్స్ హిలేరియస్‌గా ఎంటర్‌టైన్ చేసి సినిమా ఇది. విశ్వం పర్ఫెక్ట్ పండుగ సినిమా.

**కథ విన్నప్పుడు ఏ అంశాన్ని పరిగణలోకి తీసుకుంటారు?**

స్టోరీ విన్నప్పుడు బోర్ కొట్టకూడదు. ఎంగేజింగ్‌గా ఉండాలి.

# ప్రొడక్షన్ నం 6' యాక్షన్ థ్రిల్లర్ లాంచ్

వరుసగా బ్లాక్ బస్టర్స్ సినిమాలతో అలరిస్తున్నటాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త తొలిసారిగా ఫీమేల్ సెంట్రిక్ మూవీ చేస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైరవకోన వంటి సెన్సేషనల్ హిట్ చిత్రాలను అందించిన సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండా నిర్మించనున్న ఈ చిత్రానికి యోగేష్ కెఎంసి దర్శకత్వం వహించనున్నారు. మాగంటి పిక్చర్స్‌తో కలిసి హాస్య మూవీస్ ప్రొడక్షన్ నంబర్ 6ని నిర్మించనున్నారు. సంయుక్త ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. రామానాయుడు స్టూడియోస్‌లో పలువురు ప్రత్యేక అతిథుల సమక్షంలో పూజా కార్యక్రమాలతో ఈ చిత్రం గ్రాండ్‌గా లాంచ్ అయింది. నిర్మాత రాజేష్ దండా మాట్లాడుతూ, హాస్య మూవీస్ ప్రొడక్షన్ నం.6 ఓపెనింగ్‌కి వచ్చిన మీడియా మిత్రులకు థాంక్ యూ. ఈ ఆరో సినిమా ఒక మిరాకిల్‌గా జరిగింది. సంయుక్త ఒకే సిట్టింగ్‌లో స్క్రిప్ట్‌కి ఒకే చెప్పి నెక్స్ట్‌డేకి పూజ పెట్టుకోవడం అనేది నా కెరీర్‌లో ఇదే ఫస్ట్. అంత స్క్రిప్ట్ ఎక్సయిట్మెంట్ ఉన్న సినిమా ఇది. సంయుక్త ఒకే అంటేనే ఈసినిమా చేద్దామనిఅనుకున్నాను అన్నారు. దర్శకుడు యోగేష్ కెఎంసి మాట్లాడుతూ, ఈ కథ, చిత్రానికి రాజేష్ దంఅ, సంయుక్త కీలకం. కథ నచ్చి వెంటనే చేయడానికి ఒప్పుకున్నందుకు చాలా కృతజ్ఞతలు అన్నారు. హీరోయిన్ సంయుక్త మాట్లాడుతూ, అందరికీ ధన్యవాదాలు. రాజేష్ చెప్పినట్లు ఈ సినిమా ఒక మిరాకిల్ లానే జరిగింది. ఈ కథ వినాలని కొన్ని నెలలుగా అనుకుంటున్నాను. షూటింగ్ బిజీ వలన కుదరలేదు. ఫైనల్‌గా రెండ్రోజుల క్రితం కథ విన్నాను. కథ అద్భుతంగా ఉంది. డైరెక్టర్ కొన్ని ఇయర్స్‌గా స్క్రిప్ట్ మీద వర్క్ చేస్తున్నారు. స్క్రిప్ట్ అద్భుతంగా వచ్చింది. ఇలాంటి స్క్రిప్ట్ రావడం నా అదృష్టం.



ఈ సినిమాని ఫీమేల్ సెంట్రిక్ మూవీ అని లేబుల్ చేయడం ఇష్టం లేదు. ఇది బలమైన మహిళా ప్రధాన పాత్రతో ఆకట్టుకునే కథ. ఫిమేల్ సెంట్రిక్ అనగానే టూ మచ్ థ్రిల్లర్ లేదా ఎంపార్మెంట్ సబ్జెక్ట్స్ ఉంటాయి. మిగతా సినిమాల్లా సహజంగా ప్రజెంట్ చేసే కథలు ఎందుకు రావడంలేదని భావిస్తున్న తరుణంలో ఇలాంటి అద్భుతమైన కథ వచ్చింది. ఇందులో ఫీమేల్ లీడ్ ఉన్న కథే, కానీ ఈ కథని హీరో కూడా చేయొచ్చు. అంత మంచి కథ. ప్రస్తుతం నేను ఐదు చిత్రాలను షూట్ చేస్తున్నాను. ఈ కథ విన్నప్పుడు ఆడ్రినలిన్ రష్ అనిపించింది. కథ చాలా నచ్చింది. రాజేష్ లాంటి ప్రొడ్యూసర్ దొరకడం అదృష్టంగా భావిస్తున్నాను. డైరెక్టర్ యోగేష్ అద్భుతమైన క్యారెక్టర్ ఇచ్చారు. ఈ క్యారెక్టర్‌చేయడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను.

# 'శ్వాగ్' సక్సెస్ మీట్

కింగ్ ఆఫ్ కంటెంట్ శ్రీవిష్ణు, ట్యాలెంటెడ్ డైరెక్టర్ హసిత్ గోలి లేటెస్ట్ కంటెంట్ ప్యాక్డ్ బ్లాక్ బస్టర్ శ్వాగ్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై నిర్మాత టిజి విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. రీతూ వర్మ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో మీరా జాస్మిన్, దక్ష నాగర్కర్ ఇతర కీలల పాత్రల్లో పోషించారు. అక్టోబర్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి, విమర్శకులు ప్రశంసలు అందుకొని కంటెంట్ ప్యాక్డ్ బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో మేకర్స్ గ్రాండ్‌గా ఆడియన్స్ విక్టరీ శ్వాగ్ సక్సెస్ మీట్ నిర్వహించారు. ఆడియెన్స్ విక్టరీ శ్వాగ్ సక్సెస్ మీట్‌లో హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం, ఈ సినిమా చేసే అవకాశం ఇచ్చిన నిర్మాత టిజి విశ్వప్రసాద్‌కి, నాకోసంస ఇలాంటి మంచి కథ రాసిన హసిత్ గోలికి, సినిమా కోసం పనిచేసిన టీంలో ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు. రీతు వర్మ, దక్ష, మీరాజాస్మిన్, సునీల్ అందరూ చాలా అద్భుతంగా చేశారు. కొన్నిసినిమాలు బాగున్నాయి అనిపిస్తాయి. ఇంకొన్ని సినిమాలు అంత లేదులే అనిపిస్తాయి. కానీ కొన్ని సినిమాలు చూసి వచ్చిన తర్వాత కూడా మనల్ని వెంటాడుతాయి. దాని గురించి ఒక డిస్కషన్ జరిగేలా చేస్తాయి అన్నారు. నిర్మాత టిజి విశ్వప్రసాద్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. శ్వాగ్‌ని ఇంత అద్భుతంగా ఆదరించిన ఆడియెన్స్ అందరికీథాంక్యూ. సినిమాని చక్కగా ప్రమోట్ చేసిన మీడియాకి థాంక్యూ. నేను టీజర్ లాంచ్ ఈవెంట్‌లోనే శ్రీ విష్ణుని కమల్ హాసన్‌తో పోల్చడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని చెప్పాను అన్నారు.

హీరోయిన్ దక్ష నాగర్కర్ మాట్లాడుతూ, నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ హసిత్‌కి, ప్రొడ్యూసర్ విశ్వప్రసాద్‌కి, నా క్యారెక్టర్‌ని ఇంత అద్భుతంగా చేయడానికి సపోర్ట్ చేసిన హీరో శ్రీ విష్ణుకి థాంక్యూ అన్నారు. హీరోయిన్ దక్ష నాగర్కర్ మాట్లాడుతూ, నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ హసిత్‌కి, ప్రొడ్యూసర్ విశ్వప్రసాద్‌కి, నా క్యారెక్టర్‌ని ఇంత అద్భుతంగా చేయడానికి సపోర్ట్ చేసిన హీరో శ్రీ విష్ణుకి థాంక్స్. ఈ సినిమా కోసం సక్సెస్ టూర్‌కి వెళ్లాం. సినిమాని ఇంత ఆదరిస్తున్నందుకు ప్రేమిస్తున్నందుకు ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. డైరెక్టర్ హసిత్ గోలి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సినిమా రిలీజ్ అయినప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రేక్షకుల నుంచి వచ్చిన ట్రెమండస్ రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆడియెన్స్ ఇచ్చిన రెస్పాన్స్‌తో మేము ఈ సినిమా గురించి పడిన రెండున్నర యేళ్ల కష్టాన్ని మర్చిపోయాం. మీడియా, ఆడియన్స్ నుంచి వచ్చిన ఇంత అద్భుతమైన స్పందన నా జీవితాంతం గుర్తుపెట్టుకుంటాను. ఆడియెన్స్‌కి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను అన్నారు. ఎడిటర్ విప్లవ్ మాట్లాడుతూ, ఆడియెన్స్ కల్మషం లేని వ్యక్తులు. సినిమా చూసి పదిమందికి చెప్పి రీచ్ అయ్యేలా చేసేది ఆడియన్స్. ఈ సందర్భంగా ఆడియన్స్‌కి థాంక్స్. సినిమాని చాలా ఎంజాయ్ చేస్తున్నారు. సినిమా చాలా బాగుందని, గుర్తుండిపోయే సినిమా అని చెబుతున్నారు. ఇది ట్రూలి ఆడియన్స్ విక్టరీ. హసిత్ చాలా కాంప్లెక్స్ స్టోరీని చాలా బ్యూటిఫుల్‌గా ప్రజెంట్ చేశాడు. శ్రీ విష్ణు మల్టిపుల్ క్యారెక్టర్స్ అన్నారు.



# సంప్రదాయాల పండగ సద్దుల బతుకమ్మ

తెలంగాణ సంప్రదాయంలో పెద్ద పండుగలలో ఒకటి బతుకమ్మ పండుగ. అన్ని పండుగలలోకి భిన్నమైనది ఈ బతుకమ్మ పండుగ. పూలజాతరగా చెప్పుకునే ఈ పండుగ తొమ్మిది రోజులపాటు జరుపుకోవడం విశేషం. అంతేగాక దుర్గాదేవి నవరాత్రులు, బతుకమ్మ వేడుకలు ఒకేసారి జరగడం మరో విశేషం. బతుకమ్మ వేడుకలు గ్రామాలకే పరిమితం కాకుండా పట్టణాల్లోనూ ఎంతో వైభవంగా జరుపుకుంటున్నారు. వర్షాకాలం తరువాత వచ్చే ఈ పండుగ సమయంలో చెరువులు, కాలువలు నీటితో కళకళలాడు తుంటాయి. బంతి, చామంతి పూవులే కాకుండా బతుకమ్మను పేర్చేందుకు ముఖ్యంగా తంగేడు, గునుగు, ముత్యాలపూవు, సీతజడ, గుమ్మడి పూలు వంటి ఎన్నో రకాల పూలను వరుసతో పేరుస్తారు. చూసేందుకు ఇంద్ర ధనసులా ఉండే ఈ బతుకమ్మలు విరిసిన పూలతో ముచ్చట గొలుపుతుంటాయి.

సద్దుల బతుకమ్మరోజు ఐదు రకాల సద్దులను నైవేద్యంగా పెడతారు. అందుకే దీని 'సద్దుల బతుకమ్మ' దద్దోజనం, చింతపండుపులిహోర, నిమ్మకాయ పులిహోర, కొబ్బరన్నం నువ్వులన్నం, పల్లీలు, నువ్వులు, కొబ్బరి పుట్నాలను పొడిచేసి అన్నంతో కలుపుతారు. బియ్యంపిండితోగాని సజ్జపిండితోగాని రొట్టెలుకాలుస్తారు. వేడివేడి రొట్టెలకుపంచదార లేదా బెల్లం కలిపి దంచుతారు. ఈ పొడిని ముద్దలు చేసానతరు. వీటిని మలిజముద్దలు అంటారు. మలిజముద్దలు, పొడుల సద్ది, పెరుగుసద్ది పులిహోరతో కలిపి మొత్తం ఐదు నుంచి తొమ్మిది రకాల సద్దులను నైవేద్యంగా ఇస్తారు.



అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ స్త్రీలు చక్కగా ముస్తాబై ఆడుతూ పాడుతూ ఉంటే ఎంతో మనోహరంగా ఉంటుంది. ఆటపాటల అనంతరం బతుకమ్మలను చెరువుల్లో, కాలువల్లో నిమజ్జనం చేస్తారు. నీటిలో బతుకమ్మలు తేలియాడుతూ ఉంటే ఆ దృశ్యం కనులకింపుగా ఉంటుంది. రకరకాల పూవులు, ఆకులు బతుకమ్మ రూపంలో నీటిలో కలవడం వల్ల వాటిలో ఔషధగుణాలు నీటిని శుద్ధిచేస్తాయి. ఆ నీటిని వాడడం వల్ల అనారోగ్యాలు దూరమవుతాయి. సాంప్రదాయం ప్రకారం జరుపుకునే ఈ పండుగ ఆరోగ్యానికి ప్రయోజనం కలిగించడం చెప్పుకోదగ్గ విషయం. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మగా మొదలై, రెండవరోజు అటుకుల బతుకమ్మ, మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగవరోజు నానబియ్యం బతుకమ్మ, అయిదవ రోజు అట్లబతుకమ్మ, ఆరవరోజు అలిగిన బతుకమ్మ, ఏడవరోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదవరోజు వెన్నముద్దల బతుకమ్మ, ఇక తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మగా పిలుస్తారు. బతుకమ్మకు ఒక్కోరోజు ఒక్కో రకమైన ప్రసాదం నైవేద్యంగా పెడతారు. వీటిలో వాడే బెల్లం , నువ్వులు, వేరుశెనగలు, బియ్యం శరీరానికి ఎంతో పుష్టికలిగిచేవి. సద్దుల బతుకమ్మరోజు అయిదు రకాల నుండి తొమ్మిదిరకాలవరకు ఎవరి వీలును బట్టి వారు నైవేద్యాలను సమర్పిస్తారు.పండుగ సందర్భంగా పిల్లాపాపలతో పుట్టింటికి చేరే ఆడపడుచులతో ముంగిళ్లు పండుగ శోభను సంతరించుకుంటాయి. బతుకమ్మకు పురాతన కాలానికి సంబంధించిన కథ ఒకటి వాడుకలో ఉంది. పూర్వం ధర్మాంగదుడు అనే సంపన్నుడు ఉండేవాడు. ఆయన భార్య సుమిత్ర. ఆయనకు ఏడుగురు కొడుకులు, ఒక కూతురు ఉండేవారు. అందరి పెళ్లిళ్లు అయిన తరువాత దంపతులు కాశీకి ప్రయాణమవుతూ తమ ఒక్కగానొక్క కూతురును కుమారులకు అప్పగించి వెళతారు. ఊరిలో ముత్తైదువుల గౌరీదేవివ్రతం చేసుకుంటుంటారు. ఆ అమ్మాయికి వ్రతానికి వెళ్లాలని ఉంటుంది. దాంతో పెద్ద వదిన వద్దకు వెళ్లి వదినా! వదినా! గౌరీదేవి వ్రతానికి వెళతాను నాకు పట్టుచీర, పట్టురవిక, కాళ్ల కడియాలు కావాలంటుంది. పనిలో ఉన్నాను ఇవ్వటం కుదరదంటుంది. దాంతో రెండో వదిన వద్దకు వెళుతుంది. వదినా! వదినా! గౌరీదేవి వ్రతానికి వెళతాను నాకు పట్టుచీర, పట్టురవిక, కాళ్లకడియాలు కావాలని కోరుతుంది. ఆ వదిన కూడా ఏదో సాకు చెప్పి ఇప్పుడు ఇవ్వటం కుదరదంటుంది. అలా మూడో వదిన, నాలుగో వదిన, అయిదో వదిన, ఆరోవదినలు కూడా ఏదో ఒక కారణం చెపుతారు. చివరకు ఏడో వదిన వద్దకు వెళుతుంది. వదినా! వదినా! గౌరీదేవి వ్రతానికి వెళతాను నాకు



పట్టుచీర, పట్టురవిక, కాళ్లకడియాలు కావాలని అడుగుతుంది. ఆ వదిన అలాగే ఇస్తాను కానీ చీరకు పసుపు అంటకూడదు. రవికకు గంధం అంటకూడదు. కాళ్లకడియాలు సొట్టలు పోకూడదు. అలాగాని జరిగితే నీ రక్తాన్ని సింధూరంగా ధరిస్తాను అని షరతు పెడుతుంది. జాగ్రత్తగా చూసుకుంటాను అని చెప్పి సంతోషంగా వాటిని ధరించి గౌరీదేవి వ్రతానికి వెళుతుంది. అక్కడ ముత్తైదువులు ఆమెను చూసి పూజలో ఉన్నప్పుడు కాళ్లకు పసుపు రాసుకోకుండా, మెడకు గంధం లేకుండా ఉంటే సౌభాగ్యం నిలవదు అంటారు. దాంతో ఆ అమ్మాయి పసుపు రాసుకుని, గంధం పూసుకుని అక్కడి వారందరూ గౌరీదేవి చుట్టూ ఆడుతూ పాడుతూ ఉంటే వారితో తాను కలిసిపోతుంది. ఆడిపాడి అలసిపోయి ఇంటికి చేరుతుంది. చీర, రవిక, కడియాలు వదినకు ఇవ్వటానికి వెళుతుంది. పనిలో అక్కడ పెట్టి వెళ్లు అంటుంది వదిన. అలాగే చేస్తుంది ఆ అమ్మాయి. ఆ తరువాత చీర, రవిక, కడియాలను చూసుకున్న వదిన చీరకు పసుపు, రవికకు గంధం, కడియాలు సొట్టలుపోవడం చూసి కోపంతో చీర, రవిక చించేస్తుంది. కడియాలను విసిరేస్తుంది. మంచమెక్కి ఏడుస్తు పడుకుండి పోతుంది. అప్పుడే వచ్చిన భర్త అవన్నీ చూసి ఏం జరిగిందని అడుగుతాడు. జరిగిందంతా వివరిస్తుంది. మీ చెల్లి రక్తాన్ని సింధూరంగా ధరించేవరకు నేను అన్నం, నీళ్లు ముట్టను అని శపథం చేస్తుంది. దాంతో మరునాడు అన్న అడవికి వెళ్లి గద్దను చంపి దాని రక్తాన్ని తెచ్చి భార్యకు సింధూరంగా పెడతాడు. ఎంతో సంతోషిస్తుంది. నీళ్లకోసం వెళ్లిన ఆమెను చూసి అమ్మలక్కలు గద్దరక్తం పెట్టుకొచ్చింది ఏమిటో అని గుసగుసలాడుతారు. ఇంటికి వచ్చి నీళ్ల కడవ విసిరేసి మరలా అలకపాన్పు ఎక్కుతుంది. భర్త ఏమిటని అడుగుతాడు. గద్ద రక్తం తెచ్చి మీ చెల్లె రక్తమని చెప్పావు అంటుంది. దాంతో మరునాడు అడవికి వెళ్లి కుందేలు రక్తం తెస్తాడు. అది చూసిన అమ్మలక్కలు నిన్న గద్దరక్తం, నేడు కుందేలు రక్తం అదేమి చోద్యం అంటూ చెవులు కొరుక్కుంటారు. అది విన్న ఆమె భర్తను నిలదీస్తుంది. ఇక చేసేదే లేక చెల్లెని అత్తవారింటి దింపుతానని అందరికీ చెప్పి వెంటతీసుకువెళతాడు. అడవిలోకి వెళ్లాక అన్నా ఆకలి వేస్తుంది అంటుంది ఆ చెల్లెలు. అన్నం మూట విప్పి చెల్లెలికి అన్నం తినిపిస్తాడు అన్న. ఆ తరువాత నిద్ర వస్తుందంటుంది. చెట్టుకింద పడుకోమంటాడు. ఆమె నిద్రలోకి జారుకోగానే చెట్టు ఎక్కి పైనుండి చెల్లి మీదికి సూది వేస్తాడు. చావదు. దబ్బడం వేస్తాడు. చావదు. కత్తివేస్తాడు దాంతో ఆమె ముక్కలుగా అయి చనిపోతుంది. ఆమె రక్తం తీసుకుని వెళ్లి భార్యకు సింధూరంగా పెడతాడు. ఇది ఆమె రక్తమేనని తెలుసుకున్న వదిన సంతోషిస్తుంది. అడవిలో మూడు ముక్కలుగా అయిన చెల్లెలు తల భాగం చక్కటి పూలవనంగా మారుతుంది. మధ్య భాగం మంచినీటి బావి అవుతుంది. కాళ్లు పావుకోళ్లుగా మారతాయి. కాశీ ప్రయాణం ముగించుకుని ఆ వైపు ఇంటికి వస్తున్న ధర్మాంగదుడు, సుమిత్ర అక్కడ విరబూసిన పూలను చూసి కూతురుకు ఇచ్చేందుకు పూలను కోయబోతుంది. అప్పుడు 'ముట్టకు ఓ అమ్మా! ముడితే నీ చేయి కందేను, పాపకారి వదిన చెప్పేను, దోషకారి అన్న పొడిచేడు' అంటూ ఒక స్వరం వినబడుతుంది. అది చూసి సుమిత్ర హతాశురాలవుతుంది. ధర్మాంగదుడు దాహంగా ఉందని పక్కనున్న బావిలోని నీళ్లు తాగబోతాడు అంతలో ఆ స్వరం మరలా అదేవిధంగా వస్తుంది. ఆశ్చర్యపోయిన వారు ఇంటికెళ్లి అన్నదమ్ములను, వదిలను తీసుకువస్తారు. ఎవరు తాకినా అదే స్వరం తిరిగి వస్తుంది. దాంతో ఏడో అన్న, వదిన తమ తప్పును ఒప్పుకుని తల్లిదండ్రులపై కాళ్లపై పడతారు. కూతురు లేని ఇంటికి ఇక వెళ్లలేమని అక్కడే ఉన్న శివాలయం వద్ద కూతురును తలుచుకుని ఏడుస్తూ ఉంటారు. అలా కొంత సమయం తరువాత పూలవనం కూతురుగా మారి వారి వద్దకు వస్తుంది. ఎంతో సంతోషించిన వారు ఆలయంలోని దేవుడికి మొక్కుతారు. అప్పుడు 'తిరిగి బతికివచ్చిన మీ కూతురు బతుకమ్మగా ప్రసిద్ధి చెందుతుంది' అని ఆకాశవాణి పలుకుతుంది. ఆకాశం నుండి పూలజల్లు కురుస్తుంది. పూలవనం నుండి వచ్చిన ఆమెను బతుకమ్మగా పిలుస్తూ ఆనాటి నుండి గౌరమ్మను పూలతో బతుకమ్మను చేసి ఆడుతూ పాడుతూ ఆడపడుచులు పండుగా చేసుకుంటారు. నేటికీ ఎంతో సంబరంగా బతుకమ్మ పండుగ జరుపుకొంటున్నారు. తొమ్మిదవరోజు సద్దుల బతుకమ్మను ప్రత్యేకంగా చేస్తారు. బతుకమ్మలు భారీఎత్తున పేర్చి చెరువుగట్టున కుటుంబాలతో సహా చేరుకుని గౌరీదేవికి, బతుకమ్మలకు పూజలు చేసి నైవేద్యాలను సమర్పించి ఆడిపాడి నిమజ్జనం చేస్తారు. బతుమ్మకల నిమజ్జనం అనంతరం 'పోయిరావమ్మ బతుకమ్మ, వచ్చే ఏడాది మరల రావమ్మా' అంటూ పాడుతూ ఇళ్లకు చేరతారు.

**- బి. మీనాక్షి**

## నేడు అలంకరణ

# శ్రీ దుర్గాదేవిగా దుర్గమ్మ



" విద్యుద్దామ సమప్రభాం మృగపతి స్కంధస్థితాం భీషణాం
కన్యాభిః కరవాలఖేట విలద్దస్తా భిరాసేవితాం!
హస్తైశ్చక్రగదాసిఖేట విసిఖాంశ్చావం గుణం తర్జనీం
బిభ్రాణా మనలాత్మికాం శశిధరాం దుర్గాం త్రినేత్రాం భజే "

దసరా నవరాత్రులలో అష్టమి తిధిన దుర్గతులను నివారించే మహాశక్తి స్వరూపంగా అమ్మవారు దుర్గాదేవిగా దర్శన మిస్తుంది. ఈ అవతారంలో అమ్మ దుర్గముడనే రాక్షసుడ్ని సంహరించినట్లు పురాణాలు చెబుతున్నాయి. పంచప్రకృతి మహాస్వరూపాల్లో దుర్గా రూపం మొదటిది. భవబంధాలలో చిక్కుకున్న మానవుడిని ఈ మాత అనుగ్రహించి మోక్షాని న్ప్రసాదిస్తుంది. కోటి సూర్యప్రభలతో వెలిగొందే అమ్మను అర్చిస్తే అర్చిస్తే శత్రుబాధలు నశిస్తాయి. విజయం కలుగు తుంది. దుర్గతుల నుండి రక్షించే తల్లిగా దుర్గమ్మను వేదవిధులు కీర్తిస్తారు. సకల గ్రహ బాధలు దుర్గమ్మ నామాన్ని జపిస్తే తొలగిపోతాయి. ఆరాధకులకు దుర్గదేవి అమ్మవారు శీఘ్ర అనుగ్రహకారిణి.

**అలంకారం :** అమ్మవారిని ఎరుపు వర్ణంతో కూడిన పట్టుచీరతో అలంకరిస్తారు.

**మంత్రం :** "ఓం దుం దుర్గాయైనమః" అనే మంత్రాన్ని 108 సార్లు పఠించాలి. దుర్గా, లలిత అష్టోత్తరాలు పఠించాలి.

**నివేదన :** అమ్మవారికి పులగాన్నం నివేదన చేయాలి. ఎర్రనిబట్టలు పెట్టి, ఎర్రని అక్షతలు, ఎర్రని పుష్పాలతో దుర్గాసూక్తం పారాయణం చేస్తూ అమ్మవారిని పూజించాలి.


**- భట్టిప్రోలు నటరాజ కుమార్**

# అందమైన దుర్గమ్మ నగలు


శరన్నరాత్రులు అద్వితీయమైన అందం.. అమ్మది. దసరా ఉత్సవాల్లో మాత్రమే అలంకరించే ఈ నగలతో బెజవాడ దుర్గమ్మ అందం రెట్టింపవుతుంది. సర్వకవచం, అభయముద్రలు, త్రిశూలంతో సర్వకవచాలంకృత దుర్గాదేవి మెరిసిపోతుంటే, బాల త్రిపుర సుందరీదేవి బంగారు కిరీటం, ముత్యాల హారాలతో మురిసిపోతుంది. ఇక సరస్వతీదేవి రూపం, బంగారు వీణ, పగడాల హారం, వడ్డాణంతో చూడ్డానికి రెండు కళ్లూ సరిపోవు. కాసులపేరు పూలజడ ఏ రూపానికైనా ఒదిగిపోతాయి.



















# పసిడి, వెండి బతుకమ్మ



తెలంగాణ ఆడబిడ్డల ఆనందంగా జరుపుకొనే పూల పండగ బతుకమ్మ. పూలన్నీ వరుసలో పేర్చి పైన గౌరమ్మను ప్రతిష్ఠించి ఆరాధిస్తారు. మారిన పరిస్థితుల వల్ల అన్ని సార్లూ, అన్ని రకాల పూలూ అందరికీ అందుబాటులో ఉండకపోవచ్చు. ఉద్యోగాలు, ఉపాధి రీత్యా దూరంగా నగరాల్లో, విదేశాల్లో బతుకమ్మ చేసుకునే వారికి పూలు దొరక్కపోవచ్చు. ఇలాంటివారికోసమే వెండి, బంగారు బతుకమ్మలు, తాజాగా దొరికిన పూలనే అందంగా అమర్చుకునే వీలుతో డిజైన్ చేసిన వెండి బతుకమ్మలు, తాజాగా దొరికన పూలనే అందంగా అమర్చు కునే వీలుతో మరికొన్ని రకాలూ వచ్చేశాయి. కొన్ని ప్రాంతాల్లో అయితే కొత్తకోడళ్లకు ఇచ్చే బతుకమ్మ వాయనంలో కాగితపు బతుకమ్మలకు బదులుగా ఈ వెండి బతుకమ్మల్ని చేరుస్తున్నారు. వీటికే పసిడి, ఎండి లోహాలతో చేసిన పువ్వులూ, రాళ్లూ, నవరతానసలు. వంటి హంగులను చేర్చికళ్లు తిప్పుకొనివ్వకుండా చేస్తున్నారు.

# కళ తెచ్చే కనకాంబరం..



చిన్ననాటి జ్ఞాపకాల్ని గుర్తుచేసే పూల మొక్క కనకాంబరం. వాసన లేకపోయినా కంటికింపైన రంగుల్లో ఆకట్టుకుంట టాయివి. తేలిగ్గా ఉండి, మూడు నాలుగు రోజుల పాటు తాజాగా కనిపిస్తాయి. బతుకమ్మ పండక్కి ఈ పూలు దండల్లే ఆరి..పడచుల మనసుల్ని మురిపిస్తాయి. అయితే, సాధారణంగా కనకాంబరాలు అనగానే నారింజ, పసుపు రంగుల్లో ఉన్నవే ఎక్కువగా కనిపిస్తుంటాయి. కానీ, నేరేడు, ఎరుపు లేత గులాబీ.. వంటి మరెన్నో వర్ణాల్లోనూ ఇవి దొరుకుతాయి. దాంతో ఒక్క బతుకమ్మ వేడుకలోనేకాదు..పెళ్లి, పేరంటం.. ఏదైనా సరే మూరైనా కనకాంబరాల మాల తలలో పెట్టుకోవాల్సిందే అనుకుంటారు ఒకప్పటితరం. ఇలా వీటని కేశాలంకరణకే కాదు, ఇతర అలంకరణలు, దేవుడి పటాలకు దండలుగానూ వాడుతుంటారు. అంతేనా, ఈ కనకాంబరం మొక్కల్లో ఔషధ గుణాలు ఎక్కువట. ఆయుర్వేద వైద్యంలో దగ్గు, అల్సర్ నివారణా మందుల్లో వాడతారట. పుణెలోని మోడరన్ కాలేజీ నిర్వహించిన బయోటెక్నాలజీ పరిశోధనల్లో కనకాంబరాలకు సెల్‌ఫోన్‌పై పేరుకునే బ్యాక్టీరియాను తొలగించే శక్తి ఉందనీ తేలింది.

# విటమిన్ల లోపం కావచ్చు

**వ్యథ**



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న :** నా వయస్సు 52 ఏళ్ళు. అయితే నా పరిస్థితి 70 ఏళ్ళ వృద్దురాలిలా ఉంది. రోజంతా నీరసం, నిస్సత్తువ ఆవహిస్తుంది. ఒక అంతస్తు మెట్ల ఎక్కినా ఆయాసం వస్తోంది. కీళ్ళు, కాళ్ళు నొప్పులు వస్తుంటాయి. నా ఎత్తు 160 సెంటీ మీటర్లు బరువు 55 కిలోలు. సన్నగా ఉంటాను.కానీ చలాకీ తనం తగ్గిపోయింది. అధిక బరువు ఉన్న వారిలాగా నన్ను ఈ సమస్య లు బాధిస్తున్నాయి. నా సమస్యలు ఎవరికైనా చెపితే నమ్మడం లేదు. గత ఐదేళ్ళ నుంచి ఒక మోస్తరు మధుమేహం, రక్తపోటు ఉంది. డాక్టరుకు చూపిస్తే ఫరవాలేదని చెప్పి మందులు రాసిచ్చారు. కొంత మంచి ఆహారం తీసుకుని జీవన శైలి మార్చుకుంటే చాలన్నారు. పోషక విలువలుకల ఆహారం తీసుకుంటాన్నాను. అయితే ఎక్కువగా తినలేకపోతున్నాను. అప్పుడప్పుడు ఒళ్ళంతా చెమటలు పడుతుంటాయి. ఉన్న చోటే పడుకోవాలి అనిపిస్తుంది. నా స్నేహితురాలు ఒకామె నా పరిస్థితి చూసి సైకాలజిస్టు వద్ద కౌన్సెలింగ్ తీసుకోమని సలహా ఇచ్చింది. ఆమె భావించినట్టు నాకు మానసిక సమస్యలు ఏమీ లేవు. పదేళ్ళ క్రితం నా భర్త ప్రమాదంలో చనిపోయారు. ఇద్దరు కొడుకులను కష్టపడి చదివించాను. ఇద్దరు ఉద్యోగాలు చేస్తున్నారు. పెద్దబ్బాయికి ఏడాది క్రితం పెళ్ళయింది. అతనికి ఒక కొడుకు పుట్టాడు. నా భర్త సంపాదించిన ఆస్తులనుంచి వచ్చే ఆదాయం పొదుపుగా ఖర్చుచేసి ఇల్లు గడుపుతూ వచ్చాను. ఇప్పుడు ఇద్దరు కొడుకులు సంపాదిస్తున్నారు. నేను పెద్ద కొడుకు వద్ద ఉన్నాను. చిన్నవారు బెంగళూరులో ఉద్యోగం చేస్తున్నాడు. అప్పుడప్పుడు వచ్చి పోతుంటాడు. ఎలాంటి సమస్యలు లేకపోయినా నాకు ఆరోగ్యం ఎందుకు దెబ్బతిన్నదో అర్థం కావడం లేదు. నేను కష్టాలను తట్టుకుని బ్రతకడం అలవాటు చేసుకున్నాను. సమస్యలతో పోరాడటం అలవర్చుకున్నాను. అయితే నీరసం, నిస్సత్తువను జయించలేక పోతున్నాను. ఈ పరిస్థితులనుంచి బయటపడి చురుగ్గా ఉండేందుకు సలహా ఇవ్వండి.

**- ఒక సోదరి, చిత్తూరు.**



**జవాబు :** అమ్మా, మీరు మానసికంగా దృఢంగా ఉన్నారు అనడంలో సందేహం లేదు. అయితే శరీరానికి తగిన శక్తిని సమకూర్చుడం లేదనిపిస్తుంది. సన్నగా ఉన్నంత మాత్రాన చలాకీగా ఉండాలని లేదు. శరీరంలో తగినంత శక్తి ఉన్నప్పుడే సామర్థ్యం ఉంటుంది. వాహనం ఎంత బాగున్నా ఇంధనం లేకుండా కదలదన్న విషయం అందరికీ తెలిసిందే. శరీరం అవయవాలు చురుగ్గా పని చేయాలి అంటే రక్తంలో తగిన పోషకాలు విటమిన్లు, మినరల్స్, ఇతర మూలకాలు తగినంతగా ఉండాలి. అలాగే హార్మోన్ల సమతుల్యత దెబ్బతినకూడదు. మీ లక్షణాలను బట్టి మీరు అందించిన సమాచారం బట్టి మీలో విటమిన్ల లోపం ఉన్నట్టు భావించ వలసి ఉంది. ఉదాహరణకు విటమిన్ బి12 లోపం ఉంటే నీరసం, నిస్సత్తువ వస్తుంది. నాడీ సంబంధ సమస్యలు, మానసిక సమస్యలు తలెత్తుతాయి. చిరాకు కోపం వస్తుంటుంది. ఏకాగ్రత, జ్ఞాపక శక్తి తగ్గుతుంది. అలాగే కాల్షియం, ఐరన్ లోపం వల్ల కీళ్ళు,కాళ్ళ నొప్పులు వస్తుంటాయి. అలాగే ఇతర విటమిన్ల లోపం వల్ల పలు సమస్యలు వస్తుం టాయి. కాబట్టి డాక్టరు చెప్పినట్టు జీవనశైలిని మార్చుకోవడానికి ప్రయత్నం చేయండి. ఆహారంలో అన్ని రకాల పోషకాలు ఉండేటట్టు జాగ్రత్త పడండి. రోజు కనీసం అర్థగంట సేపు వాకింగ్, యోగ లాంటి వ్యాయామాలు చేయండి. చక్కగా నిద్రపోవడానికి ప్రయత్నం చేయండి. మీ ఊరిలోని ఎం.డి చేసిన డాక్టరునుకలసి పరీక్షలు చేయించుకుని ఆయన సూచనలు పాటించండి.

# అప్పుడే దగ్గరవుతారు!

పొద్దున్న లేచింది మొదలు..ఎవరి హడావిడిలో వాళ్లుంటాం. ఒకే ఇంట్లో ఉంటున్నా ఒకరితో మరొకరం మాట్లాడుకునే టైమే ఉండదు ఒక్కోసారి. ఈ హడావిడిలో పిల్లలతో గడిపే సమయం కూడా ఉండదు. అయితే ఇలాగే ఉంటే పిల్లలకు, పేరెంట్స్‌కు మధ్య దూరం పెరిగిపోతుందంటున్నారునిపుణులు. ఈ క్రమంలో ప్రతి రోజూ ఓ నియమం పెట్టుకున్నట్లుగా పిల్లల కోసం సమయం కేటాయించాలని సూచిస్తున్నారు. ఉదయం లేవగానే హడావిడిలో పడిపోకుండా పిల్లలు, తల్లిదండ్రులు, ఒకరికొకరు గుడ్‌మార్నింగ్ చెప్పుకోవడం, ఈ క్రమంలోన పెద్దలు పిల్లలకు ఓ ముద్దూ ఓ హగ్గూ ఇవ్వడం,రాత్రి పడుకునే ముందు గుడ్‌నైట్ చెప్పుకోవడం..వంటివిరోజువారీ అలవాట్లుగా మార్చుకోవాలంటున్నారు నిపుణులు.



★ ఇంటి పనులు, వంట పనులు, ఇల్లు శుభ్రం చేయడం..వంటి పనుల్లో మీతో పాటు మీ పిల్లల్నీ భాగం చేయడం వల్ల ఇద్దరూ కలిసి మరింత ఎక్కువ సమయం గడపవచ్చు. మీరు వ్యాయామం చేసేటప్పుడు వాకింగ్/జాగింగ్‌కి బయటికి వెళ్లేటప్పుడు మీ పిల్లల్నీ మీతో పాటు కలుపుకోండి. తద్వారా వారి శరీరానికీ వ్యాయామం అందుతుంది. ఒకరికొకరు మరింత దగ్గరవ్వచ్చు.

★ పేరెంట్స్-పిల్లల మధ్య అనుబంధాన్ని పెంచడంలో ఆటలూ కీలక పాత్ర పోషిస్తాయంటున్నారు నిపుణులు. అందుకే పిల్లలతో ఆటలా? అనుకోకుండా వీలు చిక్కినప్పుడల్లా వారితో సరదాగా ఆడుకోవడం/వారిని ఆడించడంలో తప్పులేదు. ★ పిల్లలకెందుకు ఈ పనులు? అనుకోకుండా గార్డెనింగ్.. మొదలైన వాటిలో పిల్లలనూ భాగం చేయడం వల్ల వారికి మంచి అలవాట్లు అలవడడంతోపాటు ఇద్దరూ కలిసి కాసేపు సమయం గడిపినట్లూ ఉంటుంది. ఇలా ఆలోచిస్తే పేరెంట్స్ పిల్లలు కలిసి చేసే పనులు, అనుబంధాన్ని దగ్గర చేసుకునే మార్గాలు బోలెడుంటాయి. మరి పాటిస్తారుకదూ !



# రెండో యూత్ టెస్టులో భారత్ భారీ స్కోరు

## ఆస్ట్రేలియాపై తొలి ఇన్నింగ్స్‌లో 492 పరుగులు

**ఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో యూత్ టెస్టులో భారత్ అండర్-19 జట్టు భారీ స్కోరు చేసింది. యువ భారత్ బ్యాటర్ హర్వంశ్ సింగ్ పంగాలియా 143 బంతుల్లో 117 పరుగులు, 7 ఫోర్లు, 6 సిక్సులతో శతక్కొట్టడంతో ఈ మ్యాచ్ రెండో రోజు భారత్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 133.3 ఓవర్లలో 492 పరుగుల వద్ద ఆలౌట్ అయింది. సౌరాష్ట్ర వికెట్ కీపర్, బ్యాటర్ హర్వంశ్ వీరోచిత సెంచరీతో అదరగొట్టాడు. ఓవర్ నైట్ స్కోరు 316/5తో ఆట కొనసాగించిన భారత్ జట్టు ఆరంభంలోనే క్రితం రోజు బ్యాటర్ కెప్టెన్ సోహమ్ పట్వర్ధన్ 63 పరుగులు, 6 ఫోర్లు చేసి వికెట్‌ను కోల్పోయింది. ఓవర్ నైట్ స్కోరుకు కేవలం2 పరుగులు మాత్రమే జోడించి అతను పెవిలియన్ చేరుకున్నాడు. ఈ దశలో హర్వంశ్ లోయర్ ఆర్డర్ బ్యాటర్లతో కలిసి జట్టును నడిపించాడు. మొహమ్మద్ ఇనాన్ 26 పరుగులు, 4 ఫోర్లు చేసి సహకారం అందించడంతోఓ 7వ వికెట్‌కు వీరిద్దరూ 54 పరుగులు జోడించారు. ఇనాన్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన సమర్ధ్ నాగరాజ్ 20 పరుగులు, 1 ఫోరు, 2 సిక్స్‌లుతో కలిసి జట్టు స్కోరును 400కు పైగా చేర్చాడు. అయితే కాసేపటికే సమర్థ్‌తో పాటు, చేతన్ శర్మ ఒక్క పరుగు కూడా చేయకుండానే లచ్లాన్ రనాల్డ్ ఒకే ఓవర్లో పెవిలియన్ చేర్చడంతో 401 పరుగులకు భారత్ 9 వికెట్లు కోల్పోయింది. ఇక ఆలౌట్ లాంఛనమే అనుకున్న దశలో ఆఖరి వరుస బ్యాటర్ అన్‌మోల్ జిత్ సింగ్ 50 పరుగులతో క్రీజులో మొండిగా నిలువడంతో హర్వంవ్ పరుగుల్ని చక్కబెట్టాడు. ఈ క్రమంలో అతను సెంచరీని పూర్తి చేసుకున్నాడు. 10వ వికెట్‌కు ఏకంగా 90 పరుగులు జోడించాక హర్వంశ్‌ను కింగ్స్‌ల్ పెవిలియన్ చేర్చడంతో భారత్ ఇన్నింగ్స్ ముగిసింది. ఆస్ట్రేలియా అండర్-19 జట్టులో ఏకంగా తొమ్మిది మంది బౌలింగ్‌కు దిగడం గమనార్హం. ?ఇందులో ఓలీ పాటర్సన్, హ్యారీ, క్రిస్టియాన్ హోవ్, రనాల్డ్ తలా 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన ఆస్ట్రేలియా జట్టు ఆట నిలిచే సమయానికి 44 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 142 పరుగులు చేసింది. ఓపెనర్లు రిలే కింగ్స్‌ల్ 4 పరుగులు, సమన్ బడ్జ్ 5 పరుగులు చేసే టప్పటికి భారత్ బౌలర్లు వారిని కట్టడి చేశారు. అయితే వన్‌డౌన్ బ్యాటర్, కెప్టెన్ ఓలీవర్ పెక్ 61 పరుగులు, 8 ఫోర్లు, 1 సిక్స్ చేయగా, అలెక్స్ లీ 45 పరుగులు, 6 ఫోర్లతో అభేద్యమైన 4వ వికెట్‌కు సరిగ్గా 100 పరుగులు జోడించారు. మొహమ్మద్ ఎనాన్‌కు 2 వికెట్లు దక్కగా, అన్‌మోల్ జిత్ 1 వికెట్ తీశాడు.

# ప్లేయర్ ఆఫ్ ది మంత్ నుండి భారత్ ఔట్

### ఆస్ట్రేలియా, శ్రీలంకకు దక్కిన ఛాన్స్

### టీమిండియాకు ఊహించని షాక్ ఇచ్చిన ఐసిసి

**ఢిల్లీ:** టీమిండియాకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఊహించని షాక్ ఇచ్చింది. సెప్టెంబరు నెలలో ప్లేయర్ ఆఫ్ ది మంత్ కావడానికి రేసులో ఉన్న పోటీదారుల పేర్లను క్రికెట్ కౌన్సిల్ ప్రకటించింది. క్రికెట్ మ్యాచ్‌లకు సంబంధించి గత నెలల్లో పలు జట్ల మధ్య పోటీ ఉత్కంఠభరితంగా సాగింది. ఈ మ్యాచ్‌ల్లో ఆడిన ఆటగాళ్ల పెరఫామెన్స్ ఆధారంగా బలమైన ప్లేయర్లను ఎంపిక చేశారు. అయితే స్వదేశంలో బాంగ్లాదేశ్‌ను ఘోరంగా ఓడించిన టీమిండియాకు ఆ నెలలో ప్లేయర్ ఆఫ్ ది మంత్‌కు పోటీలో మాత్రం చోటు దక్కలేదు. ఈ పోటీదారులుగా ఒక్క భారతీయ ఆటగాడు కూడా ఎంపిక కాకపోవడంతో టీమిండియా తీవ్ర నిరాశను కలిగించింది. పురుషుల విభాగంలో ఆస్ట్రేలియాకు చెందిన ట్రావిస్ హెడ్, శ్రీలంకకు చెందిన ప్రభాత్ జయసూర్య, కమిందు మెండిస్‌లు ఎంపికయ్యారు.

ఈ ముగ్గురు ఆటగాళ్లు తమ జట్టు కోసం అద్భుతంగా రాణించారు. ఈ జాబితాలో మొదటి పేరు ఆస్ట్రేలియా ఆటగాడు ట్రావిస్ హెడ్‌ది కావడం గమనార్హం. గత నెలలో స్కాట్లాండ్, ఇంగ్లండ్‌లపై తన ప్రదర్శనతో ట్రావిస్ వార్తల్లో నిలిచాడు. స్కాట్లాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ల, హెడ్ తొలి మ్యాచ్లఓనే 80 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. ఆ తర్వాత సౌతాంప్టన్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో 59 పరుగులు చేశాడు. అతను నాటింగ్‌హామ్ వన్ డే ఇంటర్నేషనల్ క్రికెట్ మ్యాచ్‌లో 154 పరుగులతో అజేయమైన ఇన్నింగ్స్ ఆడాడు. బౌలింగ్‌లో 2 వికెట్లు కూడా తీసుకున్నాడు. దీని తర్వాత బ్రిస్టల్‌లో బ్యాట్‌తో 31 పరుగులు చేసి 4 వికెట్లు పడగొట్టాడు. ఈ విధంగా ఓవరాల్‌గా సెప్టెంబరు నెలలో ట్రావిస్ హెడ్ 9 వైట్ బాల్ మ్యాచ్లఓ 430 పరుగులు చేసి 6 వికెట్లు కూడా తీశాడు. అలాగే ఈసారి ఐసీసీ శ్రీలంక నుండి ప్లేయర్ ఆఫ్ ది మంత్ కోసం ఇద్దరు ఆటగాళ్లను ఎంపిక చేసింది. వారిలో ఒకరు స్పిన్నర్ ప్రభాత్ జయసూర్య, మరొకరు కమిందు మెండిస్. జయసూర్య ఇంగ్లాండ్, న్యూజిలాండ్‌లపై మొత్తం 3 టెస్టులు ఆడి 27.90 సగటుతో 21 వికెట్లు పడగొట్టాడు. 15 ఏళ్ల తర్వాత న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్ విజయంలో జయసూర్య బౌలింగ్ కీలకంగా మారింది. మరోవైపు తన బ్యాటింగ్‌తో వరుస రికార్డులు సృష్టించిన కమిందు నిత్యం వార్తల్లో నిలుస్తున్నాడు.

అతను సెప్టెంబరు నెలలో నాలుగు టెస్టుల్లో 90.20 సగటుతో 451 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతను తన రంగేట్రం తర్వాత మొదటి ఎనిమిది టెస్టుల్లో వరుసగా 50 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసి రికార్డును కూడా సృష్టించాడు. ఇక మహిళా విభాగంలో ప్లేయర్ ఆఫ్ ద మంత్ కోసం ఐసీసీ ముగ్గురు ఆటగాళ్లను ఎంపిక చేసింది. వారి ప్రదర్శన ప్రశంసనీయమైనది. ఈ జాబితాలో ఇంగ్లండ్‌కు చెందిన టామీ బ్యూమాంట్, ఐర్లాండ్‌కు చెందిన అమీ మాగ్వైర్, యూఏఈకి చెందిన ఇషా ఓజాలకు చోటు దక్కింది. ఈ ఆటగాళ్లు సెప్టెంబరు నెలలో తమ జట్ల తరపున అద్భుతాలు సృష్టించారు. వారిలో ఎవరు విజేతగా నిలుస్తున్నారనేది ఆసక్తికరమైంది.



# ఐటిఎఫ్ మహిళా టోర్నీలో రష్మిక, స్మృతి విజయం

**ఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) మహిళల టోర్నమెంట్‌లో తెలంగాణ క్రీడాకారిణులు భమిడిపాటి శ్రీవల్లి రష్మిక, స్మృతి భాసిన్ శుభారంభం చేశారు. ఈ మహిళల టోర్నమెంట్ సింగిల్స్‌లో తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో రష్మిక 7-5, 6-1తో భారత్‌కే చెందిన సోనల్ పాటిల్‌పై నెగ్గింది. అలాగే స్మృతి 4-6, 6-0, 6-2తో ఫ్రాన్స్‌కు చెందిన ఐదో సీడ్ కరోలాన్ డెలానేపై సంచలన విజయం సాధించింది. తెలంగాణకే చెందిన మరో ప్లేయర్ హుమేరా బహార్మస్ కూడా రెండో రౌండ్‌లోకి ప్రవేశించింది. తొలి రౌండ్‌లో హుమేరా 7-5, 6-4తో భారత్‌కు చెందిన అమోదిని నాయక్‌పై గెలిచింది. ఇక డబుల్స్ విభాగంలో హైదరాబాద్ ప్లేయర్ చిలకలపూడి శ్రావ్య శివాని-ఫ్రాన్స్‌కు చెందిన కరోలాన్ డెలానే జోడీ క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టింది. తొలి రౌండ్‌లో శ్రావ్య శివాని-కరోలాన్ ద్వయం 7-6 (7/3), 6-3తో శ్రీనిధి బాలాజీ-హర్షిని నాగరాజ్ జంటను ఓడించింది.



### మహిళా టి20 వరల్డ్ కప్:

# దూసుకుపోతున్న ఆస్ట్రేలియా

### 60 పరుగుల తేడాతో న్యూజిలాండ్ చిత్తు

**ఢిల్లీ:** ఐసీసీ మహిళల టీ20 వరల్డ్ కప్-2024లో ఆస్ట్రేలియా మహిళా జట్టు వరుస విజయాలతో దూసుకుపోతోంది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 60 పరుగులు తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 88 వికెట్ల నష్టానికి 148 పరుగులు చేసింది. బెత్ మూబీ 40 పరుగులు, ఎల్లిస్ ఫెర్రీ 30 పరుగులు, అలైసా హీలీ 26 పరుగలు చేసి ఓ మోస్తరు స్కోర్లతో రాణించారు. న్యూజిలాండ్ బౌలర్లలో అమేలియా కెర్ 4 వికెట్లతో సత్తా చాటింది. అలాగే బ్రూక్ హ్యాలీడే 2 వికెట్లు, రోస్‌మేరీ మెయిర్ 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం 149 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన న్యూజిలాండ్ జట్టు ఆస్ట్రేలియా బౌలర్ల ధాటికి 19.2 ఓవర్లలో 88 పరుగులకే కుప్పకూలింది. మెగాన్ షట్ 3 వికెట్లు, సదర్ ల్యాండ్ 3 వికెట్లు తీసి న్యూజిలాండ్‌ను కోలుకోలేని దెబ్బకొట్టారు. సోఫీ మాలినెక్స్ 2 వికెట్లు, జార్జియా వేర్హమ్ 1 వికెట్లు, తహిళ మెక్‌గ్రాత్ 1 వికెట్‌ను దక్కించుకున్నారు. న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో జార్జియా ప్లిమ్మర్ 29 పరుగులు, సుజీ బెట్స్ 20 పరుగులు, లియా తహుహు 11 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు. ఈ గెలుపుతో ఆస్ట్రేలియా గ్రూప్-ఎలో పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరింది. పాక్, న్యూజిలాండ్ రెండు మూడు స్థానాలను దక్కించుకోగా, భారత్ 4వ స్థానంలోనూ, శ్రీలంక 5వ స్థానంలో కొనసాగుతున్నాయి.

### షాంఘై ఓపెన్ మాస్టర్స్ టెన్నిస్‌లో..

# ఓడిన బోపన్న జోడీ

**ఢిల్లీ:** షాంఘై ఓపెన్ మాస్టర్స్ సిరీస్ ఇంటర్నేషనల్ టెన్నిస్ ప్రొఫెషనల్స్-1000 టోర్నీలో భారత్‌కు నిరాశే ఎదురైంది. భారత్ టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్నకు ఈ టోర్నీలో చుక్కెదురైంది. షాంఘై ఓపెన్ మాస్టర్స్ టోర్నీ నుండి రోహన్ బోపన్న- క్రొయేషియాకు చెందిన ఇవాన్ డోడిగ్ ద్వయం ప్రీక్వార్టర్స్ ఫైనల్లో నిష్క్రమించింది. షాంఘైలో జరిగిన ఈ టెన్నిస్ టోర్నమెంట్‌లో పురుషుల డబుల్స్ ప్రీక్వార్టర్స్ ఫైనల్లో ఐదో సీడ్ బోపన్న-డొడిగ్ జోడీ 6-7 (5/7), 6-2, 12-14తో సూపర్ టైబ్రేక్‌లో నెదర్లాండ్స్‌కు చెందిన వెస్లీ కూలాఫ్-క్రొయేషయాకు చెందని నికోలా మెక్‌టిక్ ద్వయం చేతిలో పోరాడి ఓడిపోటమి పాలైంది. గంటా 45 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో బోపన్న-డొడిగ్ జోడీ నాలుగు ఏఎస్‌లు సంధించి, రెండు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. ఈ నేపథ్యంలో తమ సర్వీస్‌ను రెండు సార్లు కోల్పోవాల్సి వచ్చింది.



ప్రీక్వార్టర్ ఫైనల్లో ఓడిన బోపన్న-దోడిఇగ్‌లకు 34,100 డాలర్లు (భారత్ కరెన్సీలో 28 లక్షల 63 వేల రూపాయలు) ప్రైజ్ మనీతో పాటు, 90 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. కాగా ఇదే టోర్నీ పురుషుల సింగిల్స్ విభాగంలో సెర్బియా దిగ్గజం నోవాక్ జోకోవిచ్ ప్రీక్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టాడు. మూడో రౌండ్‌లో జోకోవిచ్ 6-1, 6-2తో ఇటలీకి చెందిన ప్లావియో బొబోలిపై గెలుపొందాడు. టాప్ సీడ్, ఇటలీకి చెందిన యానిక్ సినెర్, మూడో సీడ్ స్పెయిన్‌కు చెందిన అల్‌కరాజ్, రెండో సీడ్ జర్మనీకి చెందిన అలెగ్జాండర్ జ్వెరెవ్ కూడా ప్రీక్వార్టర్‌సలోక ప్రవేశించారు.

# యుపిఐ లైట్, వ్యాలెట్ పరిమితుల పెంపు..

**ముంబై, అక్టోబరు 9:** డిజిటల్ పేమెంట్స్‌కు సంబంధించి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కీలక నిర్ణయాలను ప్రకటిం చింది. యుపిఐ లైట్ వ్యాలెట్ పరిమితి రూ. 5వేలకు పెంచింది. ఆర్‌బిఐ ద్రవ్య పరిమితి విధాన కమిటీ సమావేశ నిర్ణయాలను ప్రకటిస్తూ గవర్నర్ శక్తికాంత దాస్ ఈ విషయాన్ని వెల్లడిం చారు. యుపిఐ లావాదేవీల్లో నగదు చెల్లింపు పరిమితుల పెంపు వినియోగ దారులకు డిజిటల్




చెల్లింపులను మరింత సులభ తరం చేయడానికి దోహదపడు తుందని చెప్పారు. ప్రతి లావాదేవీకి యుపిఐ లైట్ పరిమితిని ప్రస్తుతమున్న రూ.500 నుంచి రూ.1000కి పెంచు తున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించింది. అలాగే యుపిఐ లైట్ వ్యాలెట్ పరిమితిని ప్రస్తుతమున్న రూ.2వేల నుంచి రూ.5వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రతి లావాదేవీకి యుపిఐ 123పే లిమిట్‌ను కూడా రూ.5వేల నుంచి రూ.10వేల కు పెంచారు. యుపిఐ సేవల ద్వారా డిజి టల్ చెల్లింపులను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా భారత ఆర్థిక రంగం పూర్తిగా మారిపోయింది. ఎలాంటి పిన్ ఎంటర్ చేయకుండా నే యుపిఐ పేమెంట్స్ చేయడానికి యుపిఐ లైట్ సేవలు సహకరిస్తాయి. ప్రస్తుతం ప్రతి లావాదేవికి దీని పరిమితి రూ.500ఉండగా, ఆమొత్తాన్ని రూ.వెయ్యికి పెంచారు. ఇక యుపిఐ లైట్ సేవలు పొందా లంటే, అందు కోసంయుపిఐవ్యాలెట్ లో బ్యాలెన్స్ ఉం డాలి. తాజాగా దాని పరిమితి ని కూడా పెంచారు. యుపిఐ 123పే అనేది స్మార్ట్ ఫోన్ కాకుండా ఫీచర్ ఫోన్లు ఉపయో గించే విని యోగ దారులకు సంబంధించి నది.






# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 9:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిసాయి. ఉదయమంతా లాభాల్లో కొనసాగిన సూచీ, ఆఖర్లో అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకుంది. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, హెచ్‌డిఎఫ్‌సి షేర్లలో అమ్మ కాలు సూచీలను పడేశాయి. వరుసగా ఆరు రోజుల అనంతరం మంగళ వారం లాభాల్లో ముగియగా, బుధ వారం మరోసారి సూచీలకు నష్టాలు తప్పలేదు. దీంతో నిఫ్టీ మరోసారి 25వేల దిగువకు చేరింది. చివరికి సెన్సెక్స్ 167 పాయింట్లు నష్టపోయి 81,467 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 31.20 పాయింట్ల నష్టంతో 24,981 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.96గా ఉంది. ఐటిసి, నెస్లే ఇండియా, రిలయన్స్ ఇండస్ట్రీస్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్ అండ్‌టి వంటి షేర్లు ప్రధానంగా నష్టపోగా, టాటా మోటార్స్, టెక్ మహీంద్రా, మారుతి సుజుకీ, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభపడ్డాయి.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.